తర తరాల పిల్లల కథలు
రూ॥ 70/-
పేజీలు: 64

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in
PRAJAPAKSHAM

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

శుక్రవారం | 10-05-2024 | మహబూబ్‌నగర్ | సంపుటి 07, సంచిక: 159 | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

## మోదీ, రాహుల్ బహిరంగ చర్చకు ఆహ్వానం

### లేఖ పంపిన మాజీ న్యాయమూర్తులు, సీనియర్ జర్నలిస్ట్

ప్రజాపక్షం/ హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో కీలక అంశాలపై బహిరంగ చర్చ కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీలకు ఆహ్వానం అందింది. ఈ మేరకు వారిరువురికి విజ్ఞప్తి చేస్తూ న్యాయరంగ ప్రముఖులు సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ మదన్ బి.లోకూర్, ఢిల్లీ హైకోర్టు తరువాయి 2లో

## మోదీజీ... మీ మిత్రుల నల్లధనంపై దర్యాప్తు చేయించండి!

### అదానీ, అంబానీలపై ఆరోపణలు చేసింది మీరే గనుక నిగ్గుతేల్చండి

### ప్రధానికి సిపిఐ పార్లమెంటరీ పార్టీ నేత బినొయ్ విశ్వం లేఖ



**న్యూఢిల్లీ :** అదానీ, అంబానీల తప్పుడు పనులపై లోతుగా దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ, ఆదాయ పన్ను (ఐటి) విభాగాలను ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోదీకి సిపిఐ పార్లమెంటరీ పార్టీ నాయకులు, జాతీయ కార్యదర్శి బినొయ్ విశ్వం విజ్ఞప్తి చేశారు. వారి వద్ద నిలువ ఉన్న నల్ల ధనాన్ని బైట పెట్టాలని కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి బినొయ్ విశ్వం గురువారం నాడు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో బుధవారం జరిగిన ఎన్నికల సభలో స్వయంగా ప్రధాని మాట్లాడుతూ ఇద్దరు వ్యాపారవేత్తలు టెంపోలలో నల్లధనాన్ని ఒక రాజకీయ పార్టీకి విరాళంగా పంపినట్లు చెప్పారని అన్నారు. ఆ రెండు వ్యాపార సంస్థలు , అదానీ గ్రూప్, అంబానీ నేతృత్వంలోని రిలయెన్స్ గ్రూప్ అని ,ఆ సంస్థలు గతంలో వ్యాపారంలో తప్పుడు పద్ధతులను అనుసరించడంపై వివాదాలు తలెత్తాయని, ఆశ్రిత పెట్టుబడిదారి విధానం అనే ఆరోపణలు తరచుగా వస్తుండేవని తెలిపారు. వారి విమానాలను ప్రధాని వినియోగించడం ద్వారా ప్రధానితో వారికి ఉన్న సామీప్యత వెలుగులోకి వచ్చిందని, వారిరువురికి అనేక కాంట్రాక్టులు, ప్రాజెక్టులు వివాదాస్పద రీతిలో దారాదత్తం అయ్యాయని పేర్కొన్నారు. అదానీ గ్రూప్ వ్యాపారంలో అత్యంత గంభీరమైన తప్పుడు పద్ధతులను అవలంభిస్తున్నదని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అనే సంస్థ ఆరోపించినప్పుడు, అదానీ గ్రూప్‌ను బిజెపి బలంగా సమర్థించిందని బినొయ్ విశ్వం తెలిపారు. అదానీ తప్పుడు పనులపై చర్చించేందుకు నిరాకరించడంతో పాటు, జెపిసి నియమించాలనే అనే డిమాండ్‌ను పాలక పక్షంగా తిరస్కరించడంతో ఒక పార్లమెంటు సమావేశమంతా వృథా అయిపోయిన విషయాన్ని ప్రధానికి రాసిన లేఖలో గుర్తు చేశారు. భారీగా ప్రజాధనం తుడుకుపెట్టుకపోయే అవకాశం ఉన్నందన అంబానీ అంశంపై చర్చించాలని 2023 ఫిబ్రవరి 6వ తేదీన తాను 267 నిబంధన కింద ఇచ్చిన నోటీసు తిరస్కరణకు గురైందన్నారు. ఈ అంశాన్ని తాను సభలో లేవనెత్తేందుకు నిలబడినప్పుడు బిజెపి సభ్యులు అడ్డుకున్నారని, అదానీ, అంబానీ వంటి దేశ సంపద సృష్టికర్తలపై అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారంటూ తనపై విరుచుకుపడ్డారని అన్నారు. అదానీ , అంబానీలు తప్పుడు పద్ధతులకు పాల్పడ్డారని, తరువాయి 2లో

# ప్రపంచంలో ఏ శక్తీ రాజ్యాంగాన్ని రద్దు చేయలేదు





- రాజ్యాంగం రద్దుకు నరేంద్రమోదీ కుట్ర
- ప్రైవేటీకరణ కోసమే రిజర్వేషన్ల తొలగింపునకు యత్నం
- కులగణనతో పేదలకు న్యాయం చేస్తాం
- దేశ రైతులకు పరిపూర్ణ రుణమాఫీ
- మహిళలకు లక్ష డిపాజిట్, నెలకు రూ.8500 అందిస్తాం
- ఇండియా కూటమికి అధికారం ఖాయం
- జనజాతర సభలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ప్రజాపక్షం/హైదరాబాద్/రంగారెడ్డి/మెదక్ ప్రతినిధి :

ప్రపంచంలోని ఏ శక్తీ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయలేదని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. తాము చేపట్టబోయే కులగణన భారత రాజకీయల్లో మార్పులు తీసుకువస్తుందని, పేదల జీవితాలు మారుతాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, సవరిస్తామంటూ భారత దేశ ఆత్మపైన బిజెపి దాడి చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగానికి రక్షణగా కాంగ్రెస్ నిలబడుతుందని స్పష్టం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పేద మహిళలు, నిరుద్యోగ యువతకు అప్రెంటిస్ ఇచ్చి ప్రతినెలా రూ.8500ల చొప్పున, ఒక సంవత్సరం లక్ష రూపాయలను వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తామని హామీనిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని, వారు తెలంగాణ ప్రజల గొంతుకగా పనిచేస్తారని హామీనిచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్ , రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం జరిగిన 'కాంగ్రెస్ జన జాతర' సభలలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సభలో రాహుల్‌గాంధీతో పాటు టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు దామోదర రాజనర్సింహా, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కీగౌడ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు నీలం మధు, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, రంజిత్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ దేశంలో రెండు సమూహాల మధ్య లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో ఒక వర్గం రాజ్యాంగాన్ని రక్షించాలని చెబితే, మరో సమూహం రాజ్యాంగం అవసరం లేదని, రద్దు చేస్తామని చెబుతోందని దుయ్యబట్టారు. భారతదేశ పేదల గొంతుకగా నిలిచిన రాజ్యాంగాన్ని తరువాయి 2లో



## లోక్‌సభ ఎన్నికలు రాహుల్ వర్సెస్ మోదీ

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ప్రజాపక్షం/భువనగిరిరూరల్

దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు రాహుల్ గాంధీ, నరేంద్రమోదీ మధ్య జరుగుతున్న ఎన్నిక అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. గురువారం భువనగిరిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి భువనగిరి జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం జరిగేది మోదీ గ్యారంటీలకు, రాహుల్ గాంధీ పిల్లల చేష్టల గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. తెలంగాణలో తమకు డబుల్ డిజిట్ సీట్లు వస్తే, మోదీ 400 సీట్లు గెలవడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ఇచ్చి బిసిలకు రిజర్వేషన్లు తగ్గిస్తున్నదన్నారు. రాహుల్ బాబా ఇక్కడ రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ చెప్పిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. బిజెపి రిజర్వేషన్లు తొలగిస్తుందని కాంగ్రెస్ అబద్ధం చెబుతుందన్నారు. 70 ఏళ్లపాటు రామమందిరం నిర్మాణం కాంగ్రెస్ తొక్కి పెట్టిందని, మోదీ 5 ఏళ్లలో రామ మందిరం నిర్మించారని చెప్పారు. మోదీ దేశాన్ని సురక్షితం చేశారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటే అన్నారు. ఖురాన్ ఆధారంగా తెలంగాణ పరిపాలన నడిపించాలని చూస్తున్నారని, చేనేత కార్మికులకు కొత్త పాలసీ తెచ్చి 8 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. కోమరవెల్లి అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మాణం చేస్తామని, సూర్యాపేట నుంచి సిద్దిపేట వరకు రహదారి నిర్మాణం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎటిఎంగా మారిందని, బిజెపి పది సీట్లు ఇవ్వండి తెలంగాణను దేశంలో నెంబర్ వన్ చేస్తామని హామి ఇచ్చారు. బిజెపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, దేశం మొత్తం మోదీ వైపు చూస్తుందని, శత్రు దేశాలు ఇండియాను చూడాలంటే తరువాయి 2లో

## ఫాసిస్టు శక్తులపట్ల నిరంతరం అప్రమత్తంగా ఉందాం

### వరల్డ్ వార్– 2 విజయోత్సవ సందేశంలో ఎఐటియుసి పిలుపు

**న్యూఢిల్లీ :** ఫాసిస్టు శక్తులపట్ల దేశ ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జాత్యాహంకారంతో ప్రపంచంపై కయ్యానికి కాలు దువ్విన నాజీ జర్మనీ ఫాసిస్టు సైన్యంపై రష్యా విజయం సాధించి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎఐటియుసి గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. 1945 మే 9 వ తేదీన నాజీ జర్మనీ సైన్యం బేషరతుగా ఓటమిని అంగీకరించి రష్యా రెడ్ ఆర్మీకి లొంగిపోయింది. దాంతో యుద్ధ భయం నుండి ప్రపంచం విముక్తి చెందింది. ఆనాటినుండీ ప్రతి సంవత్సరం మే తొమ్మిదవ తేదీన ఫాసిజంపై విజయం సాధించిన ఉత్సవ దినంగా పాటిస్తున్నారు. ఉన్మాదశక్తులు ఫాసిజాన్ని వ్యాప్తి చేయకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఐటియుసి పేర్కొంది. "అసలు ఫాసిజం అంటే ఏమిటి? మనం ఈ విషయం తెలుసుకోవడానికి చాలా ఎక్కువ దూరం ఆలోచించాల్సిన అవసరం లేదు. ఈ బీజాలు మనదేశంలో మన చుట్టూనే ఉన్నాయి. ఫాసిజం భావ వ్యక్తీకరణను తిరస్కరిస్తుంది. విశ్వాసాలను, మన సొంత ఆలోచనలను తిరస్కరిస్తుంది. అధిపత్య సిద్ధాంతాన్ని అభివృద్ధిచేస్తుంది, దాంతోనే అది వర్థిల్లుతుంది, సామాన్య, సాధారణ ప్రజానీకం తరువాయి 2లో

## మావోయిస్టులు, ఉగ్రవాదుల కీలక డేటా మాయం!


### ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగు చూసిన కొత్త కోణం

### ఆందోళన వ్యక్తం చేసిన సిఎం

ప్రజాపక్షం/హైదరాబాద్ :







మావోయిస్టులు, ఉగ్రవాదులకు సంబంధించిన అంత్యత కీలకమైన డేటా మాయమైంది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) కార్యాలయంలో అత్యంత భద్రత నడుమ భద్రంగా ఉండాల్సిన ఈ డేటా మాయంకావడంపై పోలీసు ఉన్నతాధికారుల్లో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. 40 ఏళ్ల నుంచి భద్రంగా ఉన్న ఇలాంటి కీలకమైన డేటాను ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి కేసుల్లో చిక్కుకున్న నిందితులైన పోలీసు అధికారులే ధ్వంసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఉగ్రవాదులు, మావోయిస్టులకు సంబంధించిన డేటా పూర్తిగా డిలీట్ అయ్యిందని దర్యాప్తు అధికారులకు తెలియగానే రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం చేరవేశారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక టివి న్యూస్ ఛానల్‌కు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఇంటర్వ్యూ ఇచ్చిన సమయంలో మావోయిస్టులు, ఉగ్రవాదుల కీలక డేటా మాయం కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో ఏ మూల ఉగ్రవాద, మావోయిస్టు కార్యకలాపాలు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లోనే బయటపడతాయి. ఇతర రాష్ట్ర పోలీసులు ఇలాంటి కేసులలో తెలంగాణ పోలీసుల సహకారం తీసుకుంటుంటారు. అయితే ఇప్పుడు ఇతర రాష్ట్ర పోలీసులు గనుక ఉగ్రవాదులు, మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కోరితే మాత్రం మన పోలీసులు చేతులెత్తేయక తప్పదు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్ఐబిలో విధులు నిర్వహిస్తున్న డిఎస్‌పి ప్రణీత్‌రావు కేంద్రంగా ఇంటెలిజెన్స్ ఎస్‌పి భుజంగరావు, ఐజి ప్రభాకరరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు, డిఎస్‌పి తిరుపతన్నలు అప్పటి ప్రతిపక్ష నేతలు, ఇతర ప్రముఖుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడుతుందనే భయంతో బేగంపేటలోని (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో)ఎస్ఐబి కార్యాలయంలోని సర్వర్‌లలో భద్రమైన హార్డ్‌డిస్క్‌లను పై నిందితులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐబి కార్యాలయంలోని సర్వర్‌లలో ఉన్న పాత హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లి వాటి స్థానంలో వీరు కొత్త హార్డ్‌డిస్క్‌లను అమర్చారు. ఈ కొత్త హార్డ్‌డెస్క్‌లను పరిశీలిస్తే మావోయిస్టులు, ఉగ్రవాదులకు సంబంధించిన ఎలాంటి సమాచారం కనిపించలేదు. ఈ సమాచారం అంతా పాత హార్డ్‌డిస్క్‌లలోనే నమోదై ఉంది. ఈ హార్డ్‌డిస్క్‌లను ఫోన్‌ట్యాపింగ్ నిందితులు ఎత్తుకెళ్లి ధ్వంసం చేశారు. ఈ పాత హార్డ్‌డిస్క్‌లలోనే ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్‌లు భద్రపరిచారు. ఈ ట్యాపింగ్ రికార్డులు ధ్వంసం చేసే క్రమంలోనే వీటితో పాటే ఉన్న మావోయిస్టులు, ఉగ్రవాదుల సమాచారం మొత్తం ధ్వంసం అయ్యింది. అయితే ఇది యాదృచ్ఛికంగా జరిగింది. నిందితులు కేవలం ఫోన్ ట్యాపింగ్ రికార్డులను ధ్వంసం చేసే క్రమంలోనే అందులోనే ఉన్న ఉగ్రవాదులు, మావోయిస్టుల సమాచారం కూడా ధ్వంసం అయ్యింది. ఈ వ్యవహారంలో ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్‌రావుతో పాటు అరెస్టు అయిన పోలీసు అధికారులు రాధకిషన్ రావు, భుజంగరావు, తరువాయి 2లో



## జగన్.. దేనికి సిద్ధం?

### రాష్ట్రాన్ని ముంచేందుకా.. ప్రజల ప్రాణాలు తీసేందుకా?

### ఆంధ్రప్రదేశ్ ప్రచార సభలో సిపిఐ రాష్ట కార్యదర్శి కూనంనేని

ప్రజాపక్షం/భద్రాచలం

ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనికి సిద్ధమని, రాష్ట్రాన్ని ముంచడానికా, ప్రజల ప్రాణాలు తీయడానికా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఏపిలోని సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావు, అరకు పార్లమెంట్ అభ్యర్థి పి.అప్పలనర్సు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తనకు అధికారం ఇస్తే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ మార్చేస్తానని గంభీరమైన హామీలు గుప్పించి నెరవేర్చకుండా తీరా అధికారం చేపట్టిన తర్వాత లక్షలాది ఎకరాల ఆదివాసీల భూములు ముంపునకు గురిచేసి తీరని అన్యాయంచేశారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా తిరిగి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు ఎన్నికలకు సిద్ధం అయ్యావు జగన్ అని ప్రశ్నించారు. కుటుంబాన్ని రోడ్డుపాలు చేసి ఐదేళ్లపాటు ప్రజల ముఖం చూడకుండా గాలికొదిలేసి ఇప్పుడు రోడ్లెక్కి మరో సారి మోసం చేసేందుకు సిద్ధమయ్యావని ప్రజలు తెలుసుకున్నారని ఎద్దేవా చేశారు. తనది కడప పౌరుషం అని ప్రగల్భాలు పలికే నీవు ఢిల్లీ పోయి మోదీ కాళ్లు వత్తడానికి, వంగి వంగి నమస్కారాలు పెట్టడానికి సిగ్గులేదా అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్ మోహన్ రెడ్డి ఈ ముగ్గురిలో ఎవరికి ఓటు వేసినా మోదీ జేబులోకి పోతాయని, అతనే ప్రధాని కావడానికి విడివిడిగా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతాన్ని, సంస్కృతిని ధ్వంసంచేసేవారిని గెలిపిస్తే తరాల భవిష్యత్ కానరాకుండా పోతుందన్నారు. రాజకీయ జిమ్మిక్కులను నిషితంగా గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన ఇండియా కూటమి సిపిఎం తరువాయి 2లో

## నేడు ఇసిని కలవనున్న 'ఇండియా' నేతలు

### ఓటేసిన ఓటర్ల సంఖ్యపై కచ్చితమైన వివరాలు ఇవ్వాలి

### మత చిహ్నాల వాడకంపై ఫిర్యాదు చేయనున్న కూటమి నేతలు

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రతి దశ పోలింగ్‌కు సంబంధించి ఓట్లేసిన ఓటర్ల కచ్చితమైన వివరాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నాయకులు శుక్రవారం నాడు ఎన్నికల కమిషన్‌ను కలవనుంది. తొలుత గురువారమే ఇసిని కలవాలని భావించినప్పటికీ, మరుసటి రోజుకు మారినట్లు ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. బిజెపి ప్రచారంలో 'మత చిహ్నాలను వినియోగించడం'పై కూడా ఎన్నికల కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ(ఎం) తదితర పార్టీలు ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు మొదటి రెండు దశల పోలింగ్‌కు సంబంధించి ఓటర్ల వివరాల విడుదలలో జరుగుతున్న జాప్యంపై ఎన్నికల కమిషన్‌కు విడివిడిగా లేఖలు రాశాయి. ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వాస్తవ సంఖ్య ఓటింగ్ ముగిసిన వెంటనే త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులో ఉంటాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. ప్రతి దశ పోలింగ్ ముగిసిన వెంటనే పోలైన ఓట్లను సమయానికి విడుదల చేయడంలో తప్పక ప్రాధాన్యత ఉంటుందని, కేవలం నియోజకవర్గాల వారీగానే కాకుండా బూత్‌ల వారీగా వాస్తవ సంఖ్య అభ్యర్థులకు అందుబాటులో ఉంటాయని గత వారం విడుదల చేసిన ప్రకటనలో ఇసి వెల్లడించింది. ఇది చట్టపరమైన తరువాయి 8లో





## గోదావరి జలాలు తరలించేందుకు ప్రధాని మోదీ కుట్ర

### 'మీట్ ది ప్రెస్'లో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్

గోదావరి జలాలను చెన్నైకి తరలించేందుకు ప్రధాని మోదీ కుట్ర పన్నుతున్నారని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి విమర్శించారు. కృష్ణా,గోదావరి జలాల పరిరక్షణ కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమని, బిజెపి, తరువాయి 8లో

## శ్రీకాంతాచారి కుటుంబానికి బిఆర్‌ఎస్‌లో అన్యాయం జరిగింది

### కాంగ్రెస్‌లో చేరిన శంకరమ్మ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ కోసం తన తనయుడు ప్రాణత్యాగం చేసినప్పటికీ ఉద్యమ పార్టీగా చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీలో తమకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి శంకరమ్మ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో శంకరమ్మకు రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువకుడు శ్రీకాంతాచారి తెలంగాణ కోసం తన ప్రాణాలను త్యాగం చేశాడని, తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వారిని, వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గుర్తించి గౌరవిస్తుందన్నారు. శంకరమ్మ బిఆర్‌ఎస్‌లో పార్టీలో చాలా కాలం పనిచేశారని, ఎఐసిసి ఆదేశాల మేరకు వేరే పార్టీల వారిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా శంకరమ్మను కూడా ఆహ్వానించామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ తరువాయి 2లో



## మున్నేటిలో పడి ముగ్గురు విద్యార్థులు మృతి

ప్రజాపక్షం/ఖమ్మం

మున్నేటిలో సరదాగా ఈత కొడుతూ ముగ్గురు విద్యార్థులు విషాదమరణం చెందారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన నిర్మాణం కోసం తీసిన గుంటను గమనించక ఆ వైపుకు వెళ్లి ముగ్గురు నీటిలో మునిగిపోయి మృతిచెందారు. వివరాల్లోకి వెళితే... ఆటో డ్రైవర్‌గా జీవించే ఆముదాల చిరంజీవి, లక్ష్మి దంపతులకు లోకేష్, హరీష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన చిరంజీవి ఖమ్మంకు వలస వచ్చి ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. ఖమ్మంలోని మమత ఆసుపత్రి సమీపంలో ఎన్నెస్పి కాలువ పై గుడిసె తరువాయి 8లో

## అమెరికాలో మరో భారత విద్యార్థి అదృశ్యం



**చికాగో :** అమెరికాలో చదువుకుంటున్న మరో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. చింతకింది రూపేశ్ చంద్ర (26) మే 2వ తేదీ నుండి జాడ తెలియకుడా పోయాడు. దీంతో చికాగో పోలీసులు ఆతడి జాడకోసం తీవ్రంగా అన్వేషిస్తున్నారు. ఎన్.షేరిడన్ రోడ్ 4300 బ్లాక్ నుండి రూపేశ్ చంద్ర అదృశ్యమయ్యాడని భారత కాన్సులేట్ జనరల్ గురువారం ప్రకటించారు. తాము పోలీసులతోను, ఇండియన్ దయాస్పోరాతోనూ ఈ విషయంపై ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని ఆయన చెప్పారు. రూపేశ్ చంద్రతో సంబంధాలు పునరుద్ధరించేదుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనతో అమెరికాలో భారత విద్యార్థుల భద్రత, మనుగడ మళ్ళీ సమస్యల్లో పడి చర్చనీయాంశమైంది. క్రిందటినెల హైదరాబాద్ నాచారం ప్రాంతానికి చెందిన విద్యార్థి మహ్మద్ అబ్దుల్ అర్ఫత్ (25) గత ఏడాది మే నెలలో క్లీవ్‌లాండ్‌లో ఐటి మాస్టర్స్ డిగ్రీ చదివేందుకు వెళ్ళాడు. మార్చి నెల నుండీ అమెరికాలో చదువుతూ అదృశ్యమయ్యాడు. నెల తర్వాత ఏప్రిల్‌లో క్లీవ్‌లాండ్ సిటీలో శవమై తేలాడు. మిస్సోరీలోని సెయింట్ లూయిస్‌లో ప్రముఖ నృత్యకళాకారుడు అమర్‌నాథ్ ఘోష్ (34) మార్చి నెలలో కాల్పులకు గురై మరణించాడు. పర్డ్యూ యూనివర్సిటీలో చదువుతున్న భారత సంతతికి చెందిన అమెరికా విద్యార్థి సమీర్ కామత్ (23) ఇండియాలోని నేచర్ ప్రిజర్వ్‌లో ఫిబ్రవరి 5వ తేదీన శవమై తేలాడు. భారత్‌లో జన్మించిన ఐటీ ఎగ్జిక్యూటివ్ వివేక్ తనేజా (41) వాషింగ్టన్‌లోని ఒక రెస్టారెంట్ వెలుపల ఫిబ్రవరి 2న జరిగిన దాడిలో తీవ్రగాయాలకు గురయ్యాడు. మరణం అంచులు చూసివచ్చాడు. ఇల్లినోయిస్ విద్యార్థి అకుల్ థావన్ గడచిన జనవరినెలలో యూనివర్సిటీ బిల్డింగ్ వెలుపల మృతదేహమై కనిపించాడు. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ భారత్‌కు చెందిన అనేకమంది విద్యార్థులు ఈ విధంగా మరణాలకు గురికావడంతో అమెరికాలో భారత విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

## ఉత్తర మాసిడోనియా అధ్యక్ష పదవికి తొలిమహిళ



**స్కోప్‌జె :** ఆగ్నేయ యూరప్ దేశం ఉత్తర మాసిడోనియా అధ్యక్ష పదవికి మొట్టమొదటిసారి ఒక మహిళ ఎన్నికయ్యారు. ఆ దేశ పార్లమెంట్‌కు, అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోర ఓటమి పొందింది. దాంతో కన్జర్వేటివ్‌ల మద్దతుగల మహిళా నాయకురాలు గోర్డానా సిల్జనోవస్కా దావ్‌కోవా దేశ అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. ఆమె వయసు 70 సంవత్సరాలు. న్యాయవ్యవస్థలో ప్రొఫెసర్‌గా ఆమెకు అపార అనుభవం ఉంది. మూడొంతులు పైగా ఆమెకు ఎన్నికల్లో మెజార్టీ లభించింది. 65 శాతం ప్రతినిధులు ఆమెకు మద్దతు ఇచ్చారు. 1990లో యుగోస్లావియా నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత ఒక మహిళ దేశాధ్యక్షురాలు కావడం ఇదే మొదటిసారి. నెలరోజులు జరిగిన ఎన్నికల ప్రచారంలో అవినీతి, పేదరికం, ఆర్థిక వృద్ధి అంశాలే ప్రధానంగా పార్టీలు ప్రచారం చేశాయి. యూరోపియన్ యూనియన్‌లో సభ్యత్వం పొందే విషయంలో ఉత్తర మాసిడోనియా వెనకబడిపోవటంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగింది. ఆర్థిక వ్యవస్థ కూడా ఒడుదుడుకుల్లో ఉంది. తొలుత ఎవరికీ మెజార్టీ రాకపోవడంతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉన్నవారి మధ్య రన్‌ఆఫ్ పోటీ నిర్వహించడంతో దావ్‌కోవాకు 65 శాతం మంది మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా దావ్‌కోవా మాట్లాడుతూ దేశంలో మహిళలకే తను ప్రాధాన్యత ఇస్తానని, ఆ దిశగా సంస్కరణలు తెస్తానని మహిళాభ్యుదయానికి తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. పార్లమెంటులో ఇతర చిన్న పార్టీలను కలుపుకుని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు విఎంఆర్ఒడిపి ఎంఎన్ఇ కన్జర్వేటివ్ పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. పార్లమెంటులో 120 స్థానాలున్నాయి.

# రఫా నుండి తరలివెళ్లిన 80 వేల మంది పాలస్తీనియన్లు









**రఫా :** తూర్పు రఫాలో ఇజ్రాయిల్ భూతల దాడులకు సమాయత్తమయ్యా అక్కడి నుండి గడచిన వారం రోజుల్లో 80,000 మంది ప్రజలు భయంతో సముద్ర తీర ప్రాంతాలకు పారిపోయారు. ఐక్యరాజ్యసమితి సహాయ–కార్యక్రమాల సంస్థ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) గురువారం ప్రకటించింది. ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) దాడులు చేస్తామని బెదిరస్తూ అడపాదడపా బాంబులువేస్తూ ఉండటంతో ప్రజలు భయాదోళనలతో తాత్కాలిక గుడారాలు ఖాళీచేసి వెళ్ళిపోతున్నారు. మాకు ఎక్కడికీ వెళ్లే దారిలేదని ప్రజలుఆవేదన చెందుతుంటే మువాసి ప్రాంతానికి వెళ్లిపోవాలని అదే సురక్షిత ప్రాంతమని ఇజ్రాయిల్ సైన్యం ఐడిఎఫ్ సలహాలిస్తున్నది. అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఆసుపత్రులు కూడా ఉన్నాయని ఐడిఎఫ్ ప్రకటించింది. లక్షమంది ప్రజలను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ ఆదేశించాక రష్యా క్రాసింగ్‌ను స్వాధీనం చేసుకుని గాజాలో సహాయానికి వెళ్లకుండా అడ్డుకున్న తర్వాత నాలుగు రోజులుగా అడపాదడపా దాడులు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అసోసియేటెడ్ ప్రెస్ జర్నలిస్టుల కథనం ప్రకారం ఆ ప్రాంతంలో రాత్రిళ్లు తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయి. బుధవారం నాడు భారీ పేలుడు శబ్దాలు వినబడ్డాయి. యుద్ధం మొదలైన తరువాత ఏడు నెలలుగా గాజాలోకి ఆహార సరఫరా చేయటానికి రఫావైపు సరిహద్దు ప్రవేశ మార్గమే ట్రక్కులకు ప్రధానంగా ఉపయోగపడుతోంది. కానీ ఇది ఇప్పుడు మూతబడటంతో గాజాలో కరువు కాటకాల పరిస్థితి వచ్చింది. ఆసుపత్రుల్ల వైద్యం చేసేవారు లేకపోవడంగా మంచానపడ్డవారు, గాయపడ్డవారు క్రమంగా తీసుకుని తీసుకుని మరణిస్తున్నారు. అయితే ఇజ్రాయిల్ సైనికులు మాత్రం బుధవారం ఒక ప్రకటన చేస్తూ రఫా క్రాసింగ్‌ను మూసివేసినాగానీ కెరెం షా లోమ్ క్రాసింగులో దారివదిలి గాజాలోకి వాహనాలు పంపుతున్నామని పేర్కొన్నారు. గడచిన మంగళవారం నుంచే ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు రఫాలో దాడులు ప్రారంభించాయి. గాజాలో యుద్ధం మొదలైనాక 3.80లక్షల ఇళ్లు ధ్వంసమైనాయి. దాంతో 80శాతం ప్రజలు (20.30లక్షలమంది) ఇల్లు వదిలి వెళ్లిపోయారు. ఇప్పటివరకు సుమారు 35 వేల మంది పాలస్తీనా ప్రజలు మరణించారు.

**ఆయుధ సరఫరా ఆపేస్తాం : బైడెన్**

**వాషింగ్టన్ :** రఫాపై పూర్తిస్థాయి దాడి చేస్తే ఆయుధ సరఫరా ఆపేస్తామని ఇజ్రాయిల్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. సిఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొదటిసారి ఈ హెచ్చరిక చేశారు. అమెరికా ఇచ్చిన బాంబులను పాలస్తీనా భూభాగంపై ప్రయోగించి ప్రజలను చంపారని ఆయన మొసలి కన్నీరు కార్చారు. గతవారం ఇజ్రాయిల్‌కు వెళ్లాల్సిన బాంబులను తరలించకుండా ఆపేసిన తర్వాత బైడెన్ ఈ తాజా హెచ్చరిక చేశారు. ఏటా ఇజ్రాయిల్‌కు మూడు బిలియన్ డాలర్ల ఆయుధాలను ఇజ్రాయిల్‌కు అమెరికా పంపుతోంది. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం మొదలెట్టాక ఈ సరఫరాలు ఇంకా పెరిగాయి. ఐతే అమెరికా అధికారులు విడిగా మాట్లాడుతూ దాడి చేయవద్దని బైడెన్ కోరిన తరువాత కూడా ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహు మొండిగా ప్రవర్తించడంవల్లే ఆయన ఈ ప్రకటన చేశారని చెప్పారు. ఐతే అదే సమయంలో బైడెన్ సిఎన్ఎన్ ఇంటర్వ్యూలో ఇజ్రాయిల్ భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని కూడా చెప్పారు. తాము కేవలం ప్రస్తుత యుద్ధానికి మాత్రమే దూరంగా ఉండదలిచామన్నారు.

# ప్రపంచమంతటా యుద్ధానికి ఆజ్యం పోస్తున్న వెస్ట్







### రెండవ ప్రపంచ యుద్ధ విజయోత్సవంలో పుతిన్

**మాస్కో :** హిట్లర్‌ను ఓడించిన రెండవ ప్రపంచ యుద్ధ విజయోత్సవ వేడుకలు గురువారం రష్యా రాజధాని మాస్కోలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు రష్యా అంతటా అనేక ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ మాట్లాడుతూ పాశ్చాత్య ప్రపంచం ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు సృష్టిస్తున్నదని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేపుతున్న సంఘర్షణల నివారణకు రష్యా చేయగలిగినదంతా చేస్తుందని ఆయన అన్నారు.ఉక్రేన్‌లో వీరోచితంగా యుద్ధం చేస్తున్న రష్యా సేనలకు ఆయన అభినందనలు తెలియజేశారు. 79 సంవతరాలక్రితం సరిగ్గా ఇదేరోజు మే తొమ్మిదవ తేదీన జాత్యాంహకార హిట్లర్ నాజీ జర్మనీ సైన్యం రష్యాకు లొంగిపోయింది. ఓటమిని అంగీకరించింది. హిట్లర్ తన ప్రియురాలుతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. రష్యా శక్తిసామర్థ్యాలకు, జాతి గుర్తింపునకు హిట్లర్ ఓటమి అత్యంత కీలకమైనదని పుతిన్ అన్నారు. రెండు రోజుల క్రితమే పుతిన్ ఐదవ సారి దేశాధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టాక దేశంలో జరిగిన తొలి స్మారక ఉత్సవం ఇదే. రష్యా పురాతన విలువలు, సంప్రదాయాలపైనే రష్యా ఆధారపడి ఉందనీ, స్వేచ్ఛాయుతమైన స్వతంత్ర రష్యా అభ్యున్నతికి బాటలు వేస్తామని పుతిన్ అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా 27 మిలియన్ ప్రజలను కోల్పోయింది. ప్రతి ఇంట్లోనూ ఒక యుద్ధ త్యాగమూర్తి యుఎస్ఎస్ఆర్‌లో ఉన్నారని ఆయన అన్నారు. పుతిన్ స్వస్థలం లెనిన్‌గ్రాడ్ (ప్రస్తుతం సెయింట్ పీటర్స్ బర్గ్), స్టాలిన్‌గ్రాడ్ కుర్స్క్ తదితర ప్రాంతాలు నేటికీ ఆనాటి యుద్ధ విజానికి ప్రతిధ్వనులుగా నిలిచాయి. 1941 జూన్ నెలలో నాజీ జర్మనీ సైన్యాలు రష్యాపై దాడి చేశాయి. ఆనాటి నుండీ రష్యన్ ప్రజలు జర్మన్ సేనలతో పోరాడుతూ అపారమైన త్యాగాలు చేసి దేశాన్ని కాపాడుకున్నారని పుతిన్ గుర్తుచేసుకున్నారు.



## అప్పల్లో రాయితీలు అడుగుతున్న శ్రీలంక



**కొలంబో:** అప్పుల్లో నిండా మునిగిన శ్రీలంక దేశం పలు దేశాలనుండి చేసిన అప్పుల్లో రాయితీలు పొందడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఉన్న మొత్తం అప్పులో కొంత మాత్రమే కట్టగలమని, మిగిలిన అప్పు కట్టలేమని అందుకు సహకరించాలని భారత్, చైనా సహా పలు దేశాలను అడిగేందుకు సన్నద్ధం అవుతోంది. శ్రీలంకకు భారీ ఎత్తున రుణాలు పేరుకుపోయి చెల్లించలేకపోవటంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. 46బిలియన్ డాలర్ల మేరకు శ్రీలంక అప్పులు ఉన్నాయి. వీటిలో 17 బిలియన్ డాలర్లమేరకు రాయితీలు ఇవ్వాలని ఆ డబ్బులు తిరిగి చెల్లించలేమని అన్ని దేశాలనూ అడగటానికి శ్రీలంక సిద్ధమైంది. ఆ దేశ విదేశాంగమంత్రి సబ్రి చూచాయిగా ఈ విషయం చెప్పారు. అదేవిధంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతో తదుపరి సంప్రదింపులు కూడా జరపాలని ప్రయత్నిస్తోంది. భారత్, చైనాలే దగ్గరే శ్రీలంక ఎక్కువ అప్పులు చేసింది. శ్రీలంక అప్పుల సమస్య పునర్వ్యవస్థీకరణకు చర్చల్లో జపాన్ ప్రభుత్వం ప్రముఖ పాత్ర వహిస్తోంది. అధికారిక రుణదాతల కమిటీకి సహాధ్యక్ష స్థానంలోనే ఉంది. 1948లో బ్రిటన్ నుండి స్వాతంత్ర్య ంపొందాక మొదటిసారి శ్రీలంక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. శ్రీలంక అధ్యక్షుడు గొటబయ రాజపక్ష 2022లో దేశం నుంచి పారిపోయారు. ఆ తరువాత రణిల్ విక్రమ్ సింఘే అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 2023లో తక్షణం మూడు బిలియన్ డాలర్లు సహాయం ఇచ్చే విధంగా ఐఎంఎఫ్ తో శ్రీలంక ఒప్పందానికి వచ్చింది. శ్రీలంక విదేశాంగ మంత్రి అల్ సబ్రీ ఈ విషయాలు చెప్పారు.

## రాహుల్ X మోదీ (మొదటి పేజీ తరువాయి)

భయపడుతున్నారన్నారు. నరేంద్రమోదీ అంటే దేశం, ధర్మం, అభివృద్ధి అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్రమోడిని దూషించవద్దని, దూషిస్తే పరిణామాలు వేరే విధంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పాశం బాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు సంకినేని వెంకటేశ్వర్లు, పడాల శ్రీనివాస్, పాపరావు, గూడూరు నారాయణరెడ్డి, తాడూరి శ్రీనివాస్, దశవంత రెడ్డి, కొంతం శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్త, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు బల్‌రాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దర్యాప్తు చేయించండి!

(మొదటి పేజీ తరువాయి)

లాబీయింగ్, నల్లధనం నిలువ చేయడం, ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారని ఎట్టకేలకు ప్రభుత్వ అధినేతగా ప్రధాని అంగీకరించడం సంతోషకంగా ఉన్నదన్నారు. స్వయంగా ప్రధాన మంత్రే గంభీరమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో అదానీ , అంబానీల తప్పుడు పనులపై ఇడి, సిబిఐ, ఐటి దర్యాప్తునకు ఆదేశించాలని బినొయ్ విశ్వం కోరారు. ఇలాంటి సంపద సృష్టికర్తలను సమర్థించడం బిజెపి నేతలు దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్పొరేట్ సంస్థల వద్ద టెంపోలలో డబ్బు, నల్లధనం సంచులు ఉన్నాయని ప్రధాని స్వయం చేప్పిన మాటకు విరుద్ధంగా బిజెపి నేతలు తప్పుదారి పట్టించే ప్రకటనలు చేశారని అన్నారు. స్వయంగా ప్రధాని మోపిన గంభీరైన అభియోగాలపై దర్యాప్తు చేయడంలో విఫలమైతే, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అవినీతి, ఆశ్రిత పక్షపాతం పక్షం వహించినట్లుగా భావించాల్సి వస్తుందని మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. అవినీతి, నల్లధనం, ఆశ్రితతత్వంపై ప్రధాని వైపు నుండిచర్యకోసందేశమంతాఎదురుచూస్తోందని బినొయ్ విశ్వం అన్నారు.

## అన్యాయం జరిగింది

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో శంకరమ్మ తనపై పోటీ చేశారని, అయినా తాము ఎప్పుడూ వ్యక్తిగత వైరాలకు వెళ్ళలేదన్నారు. హుజూర్‌నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ దాదాపు ఖాళీ అయ్యిందన్నారు.

**ప్రజలను మోసం చేసి మళ్ళీ గెలవాలని చూస్తున్న బిజెపి, బిఆర్ఎస్**

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేసి మళ్ళీ గెలవాలని చూస్తున్నాయని, వారికి ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. మొత్తం 17 స్థానాల్లో మెజారిటీగా 13 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, 3 స్థానాల్లో బిజెపితో పోటీ ఉందని, ఒక స్థానంలో ఎంఐఎంతో పోటీ ఉందని, బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని ఆయన పునరుద్ఘాటించారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన అనంతరం అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇస్తామని, అర్హులైన వారికి ఇళ్లు కట్టిస్తామని మంత్రి ఉత్తం కుమార్ చెప్పారు. తెలంగాణకు బిజెపి చేసిందేమీ లేదని, అసలు తెలంగాణకు ఏమి చేసారో మోడీ చెప్పాలన్నారు. రిజర్వేషన్ల రద్దుపై బిజెపి నేతలు చాలా సార్లు మాట్లాడారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నదన్నారు.

## బహిరంగ చర్చకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

రిటైర్డ్ ఛీఫ్ జస్టిస్ అజిత్ పి.షా, సీనియర్ జర్నలిస్ట్, ది హిందూ మాజీ ఎడిటర్ ఇన్ ఛీఫ్ ఎన్.రామ్‌లు లేఖలు పంపారు. ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన పద్ధతిలో బహిరంగ చర్చ వేదిక, సమయం, మోడరేటర్‌లు, చర్చ నమూనా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఒకవేళ వారు అందుబాటులో లేనట్లయితే వారి తరుపు ప్రతినిధిని పంపవచ్చని విజ్ఞప్తి చేశారు. ప్రధాని, రాహుల్‌గాంధీ కార్యాలయాలకు పంపిన లేఖల ప్రతులను ఎన్.రామ్ తన 'ఎక్స్' ఖాతాలో గురువారం పోస్టు చేశారు.

## రాజ్యాంగాన్నిరద్దుచేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేసేందుకు ప్రధాని మోదీ, బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు.బడుగు బలహీన వర్గాలు,నిరుపేదలు, రైతులు,ఆదివాసి,గిరిజనులకు భారత రాజ్యాంగం, రిజర్వేషన్లు బలమైన శక్తులని,వాటిని రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ , ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. పేదలకు రిజర్వేషన్ల అమలు, పలు హక్కులు, అధికారాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం అనేది ఒక సామాన్య పుస్తకం కాదని, ఇదొక సామాన్యుల గొంతుక అని, అంబేడ్కర్, గాంధీ, నెహ్రూ లాంటి ఎంతో మంది మహనీయులు సంవత్సరాల తరబడి కష్టపడి రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులంతా రాజ్యాంగాన్ని పరిరక్షించాలని చూస్తున్నామని, రాజ్యాంగాన్ని పరిపూర్ణంగా పరిరక్షిస్తామని తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ పరంచేసి, ప్రైవేటీకరణను ప్రోత్సహించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ కేవలం 20, 25 మందికి మాత్రమే దేశ ప్రయోజనాలు చేకూర్చాలని అనుకుంటున్నారని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారని, దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను తీసుకురావడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోనికి రాగానే 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. త్వరలో దేశంలోని ఆదివాసీలు, గిరిజనులు వెనుకబడిన వారికి అద్భుతమైన ఫలితాలు సాధించే అవకాశం ఉన్నదని, 50 శాతం మంది వెనుకబడిన తరగతులు, 15 శాతం దళితులు 8 శాతం మంది ఆదివాసిలు ఉన్నారని, 15 శాతం మైనారిటీలు ఉన్నారని, మిగతావారు జనరల్ క్యాటగిరిలో ఉన్నారని వివరించారు. దేశంలో పోడు భూముల సమస్యలకు సత్వర న్యాయం చేస్తామన్నారు. ఢిల్లీలో తాను సైనికుల పహార కాస్తున్నానని, రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా ఉంటారన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, పేద ప్రజలకుఅండగాఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

### కుల గుణనతో పేదలకు న్యాయం

దేశంలో కుల గణన చేపట్టి, పేదలకు న్యాయం చేస్తామని రాహుల్‌గాంధీ హామీనిచ్చారు. దేశంలో రెండు శాతం మంది ఉన్న వారి చేతిలోనే దేశ సంపద ఉన్నదని,వారేదేశాన్ని శాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనగణన, కులగన చేస్తే నిజమైన నిష్పత్తి తెలుస్తుందన్నారు. నరేంద్ర మోదీ10 సంవత్సరాల కాలంలో విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు దేశంలో ఉన్న పెద్దపెద్ద సంస్థలన్నీఆదానీ పరం చేస్తున్నారని, ఇటువంటి వారిని మిలీయనిర్లు, ట్రిలియనర్లు చేశారని దుయ్యబట్టారు. దేశంలోని కార్మికులు ,కర్షకులు, రైతులు మైనార్టీలు దళితులు ఆదివాసీలు అందరికి సంబంధించి ఒక పరిపూర్ణమైన నివేదిక జాబితాను రూపొందిస్తామని, వాటి ఆధారంగా ప్రతి మహిళ పేరు మీద బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ. లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తామని , తద్వారా ఒక్క దెబ్బతో దేశం,తెలంగాణలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలిస్తామని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ కోట్ల మంది యువకులను నిరుద్యోగులుగా మార్చారని, తాము 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను నరేంద్ర మోడీ చాలా వేధించారని, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని విమర్శించారు.

### పేదలకు ఏమీ చేయని మోదీ

గడిచిన పదేళ్ల కాలంలో అదానీ, అంబానీలకు చేసిన దానిలో కొంతైనా ప్రధాని మోదీ దేశ ప్రజలకు, రైతులకు, కార్మికలుకు ఏమీ చేయలేదని రాహుల్ గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే పేదల జాబితాను రూపందిస్తామని, ఇందులో తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాలకు చెందిన పేదలు ఉంటారన్నారు. మోదీ పెట్టుబడీదారులకుదేశ సంపదను పంచితే, తాము పేద వర్గాలకు డబ్బులను పంచుతామన్నారు. రైతుల రుణాలను మాఫీ చేస్తామని, రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధరను నిర్ణయిస్తామని హామీనిచ్చారు. అప్రంటీస్ పేరుతో డిప్లొమా, డిగ్రీలు చదివిన నిరుద్యోగులకు ఒక సంవత్సరం పాటు ఏడాదికి ఒక లక్ష రూపాయలను వారివారి బ్యాంక్ ఖాతాలో వేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రూ.500లకే గ్యాస్ సరఫరా, రెండువందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తుందని వివరించారు.

### బిజెపి రిజర్వేషన్ల రద్దు ప్రయత్నాలను తిప్పి కొట్టాలి : రేవంత్ రెడ్డి

రిజర్వేషన్లను రద్దు చేసి, .దేశాన్ని దోచుకోవాలన్న బిజెపి ప్రయత్నాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, రిజర్వేషన్లను రక్షించేందుకు బాహుబలిలా రాహుల్ గాంధీ ముందుకొచ్చారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, రిజర్వేషన్లను రక్షించేందుకు తెలంగాణ గడ్డ పై నుంచే యుద్ధం ప్రకటించారని, ఈ యుద్ధంలో తెలంగాణ సమాజం రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని కోరారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని బిజెపి చూస్తోందన్నారు. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలో మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని సూచించారు. కాంగ్రెస్ కృషి వల్లనే హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకున్నదని, ఈ విశ్వ నగరంపై బిజెపి విషం చిమ్ముతోందని విమర్శించారు. తెలంగాణ సమాజం బిజెపి ఉచ్చులో పడొద్దన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన బిజెపి నేతలపై ఎన్నికల అధికారులు కేసులు పెట్టాలని కోరారు. బిజెపి తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది ఏమీ లేదని, మోదీ తెచ్చింది కూడా ఏమీ లేదని, గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపికి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎల్ ఎ జగ్గారెడ్డి, పార్లమెంటు ఇన్‌చార్జి సురేష్, నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంఎల్‌ఎ లు మదన్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, ఎం ఎల్ ఎ లు మల్‌రెడ్డి రంగారెడ్డి, మైనంపల్లి రోహిత్, మాజీ ఎంఎల్‌సి సత్యనారాయణ, నాయకులు శేష సాయి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హంసిబాయ్, మండల అధ్యక్షులు మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## కీలక డేటా మాయం

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతన్నలను విచారించగా ఈ కీలక విషయాలు వెలుగు చూశాయి. ఉగ్రవాదులు, మావోయిస్టుల కీలక సమాచారాన్ని కూడా వీరు ధ్వంసం చేశారనే సమాచారాన్ని ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం పట్టుబడిన నిందితులపై కేవలం ఫోన్ ట్యాపింగ్ కేసు మాత్రమే నమోదు అయ్యింది. తాజాగా ఉగ్రవాదులు, మావోయిస్టుల డేటా ధ్వంసం విషయం వెలుగు చూడడంతో ఈ నిందితులపై మరో కేసు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును ఇప్పటికే అరెస్ట్ చేయగానల్లగొండ ఎస్‌పిగా ఉన్న సమయంలో తనకు నమ్మకంగా ఉన్న కొందరు అధికారులతో ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకున్నారాయన. ప్రధానంగా స్పై పోలీసు ముఠాలో ..టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతిలను కీలక సభ్యులుగా చేర్చారు. ట్యాపింగ్ ఇతర నిఘా పరికరాలపై అధ్యయనం కోసం ఇజ్రాయెల్, రష్యాలో సైతం పర్యటించినట్లు తెలుస్తుంది. 2020లో ఇంటెలిజెన్స్ ఐజిగా పదవీ విరమణ పొందారు.

**ఎస్ఐబి కార్యాలయంలోపర్యవేక్షణలేని లాగ్‌బుక్, ఇన్‌వాయిస్ డైరీ**

ఎస్ఐబి కార్యాలయంలో రికార్డులు భద్రపరిచేందుకు ఉపయోగించే హార్డ్‌డిస్క్‌లను ఒక క్రమపద్ధతిలో భద్రపరుస్తారు. ఏదైనా హార్డ్‌డిస్క్ నిండినా దాని స్థానంలో కొత్త హార్డ్‌డిస్క్‌ను ఏర్పాటు చేయాలన్న ముందుగా కార్యాలయంలో ఉండే లాగ్‌బుక్‌లో ఎంట్రీ చేస్తారు. ఏ హార్డ్‌డిస్క్‌లో ఏఏ విషయాలు భద్రపరిచామనే వివరాలను కూడా అందులో నమోదు చేస్తారు. అలాగే కొత్త హార్డ్‌డిస్క్ ఖరీదు చేసినా ఇన్‌వాయిస్ బుక్‌లో నమోదు చేయాల్సిందే. అయితే అరెస్టు అయిన డిఎస్పి ప్రణీత్‌రావు మాత్రం ఇలాంటి నింబంధనలు ఏవి పాటించకుండానే పాత హార్డ్‌డిస్క్‌లను తస్కరించి, వాటి స్థానంలో ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వాటి స్థానంలో కొత్త హార్డ్‌డిస్క్‌లను ఏర్పాటు చేశాడని తెలుస్తుంది. దర్యాప్తు అధికారులు ఎస్ఐబి కార్యాలయలోని లాగ్‌బుక్, ఇన్‌వాయిస్ బుక్‌లను కూడా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తుంది.

## జగన్.. దేనికి సిద్ధం?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులను గెలిపించి చట్ట సభలకు పంపితే ఈ ప్రాంత ప్రజలకు మేలు చేకూరుతుందని చెప్పారు.

### రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే మోడిని ఓడించాలి..

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే హిందుత్వ ఏజెండాతో ముందుకు పోతున్న మోడిని ఓడించి తీరాలని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. దేశ సంపద కేవలం 20 మంది వద్దమాత్రమే గుప్తమై ఉందని, దీనిని బట్టి చూస్తే మోడి పాలన ఏ విధంగా ఉందో తెలుస్తోందన్నారు. ప్రశ్నించే వారిని, ప్రతిపక్ష నాయకులను, జర్నలిస్టులను కనీసం చార్జ్ షీటు కూడా వేయకుండా ఏళ్లపాటు జైళ్లలో ఉంచి నిరంకుశత్వ పరిపాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లు తీసేసే కుట్ర బలంగా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.16 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు తనకు అనుకూలమైన వారికి రద్దు చేసి ఆర్థిక అసమానతలకు మోడి కారణమయ్యారని మండిపడ్డారు. దేశ సంపదను కొల్లగొట్టే దోపిడీ దారులను సాగనంపాలని చెప్పారు. ముందుగా కూనవరం రోడ్లపై భారీ ప్రదర్శన నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ కుంట ఎంఎల్‌ఏ కొవ్వాసి లక్మ, సిపిఎం ఏపి రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు రావులపల్లి రవికుమార్, సిపిఎం నాయకులు బండారు రవికుమార్, పోతినేని సుదర్శన్, అన్నవరపు కనకయ్య పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉందాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ విధమైన బానిసత్వ ఆలోచనలను సమ్మతించాలని కోరుకుంటుంది. ఒక నియంతను అనుసరించడాన్ని ఘనకార్యంగా,గర్వంగాభావిస్తుంది ఫాసిజం. ఇతరుల నుండి ఏదో ఒక పెద్ద ముప్పు రానున్నదన్న విశ్వాసాలపైనే అది మనుగడ సాగిస్తుంది. ఆ విధంగా మాతృదేశం, పితృదేశం, రాష్ట్రం అనే పేరుతో సామాన్య ప్రజల, దేశ స్వాతంత్ర్యాన్ని ఫాసిజానికి త్యాగం చేస్తారు. అందువల్ల వాస్తవంగా మే 9వ తేదీన చేసుకునే ఈ విజయోత్సవ దినం ప్రతి సంవత్సరం ఫాసిజంపట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేసే హెచ్చరికే. 79 ఏళ్ళ క్రితం ఫాసిజం ఓడిపోయింది, కానీ కానీ అది మళ్ళీ మళ్ళీ తలెత్తకుండా మనం అప్రమత్తంగా ఉండాలి. భారతదేశంలో ఆర్ఎస్ఎస్ వేలసంఖ్యలో సంఘపరివార్ శక్తులను పెంచి పోషిస్తున్నది. ఈ సంఘపరివార్ వ్యవస్థాపకులు వాస్తవానికి ఇటలీలో ముస్సోలినీతో, జర్మనీలో హిట్లర్‌తో సంబంధాలు కొనసాగించాడు. ఎంతో క్రమశిక్షణగల వారి అనుచరులను చూసి భారతదేశంలో హిందుత్వ, హిందూ రాష్ట్ర ప్రచారం చేసిన డా.ముంజే, హెగ్డెవార్, గోల్వాల్కర్, సావర్కార్‌లు ఎంతో ముచ్చటపడ్డారు.

ఇతర మతవిశ్వాసాలుగల పాలకుల చేతుల్లో హిందువులు అణచివేతకు గురయ్యారని చరిత్రను వక్రీకరించారు. ప్రధానంగా ముస్లిం పాలకులవల్ల హిందువులు అణచివేతకు గురయ్యారని ప్రచారం చేశారు. కానీ వాస్తవాలను వారు అంగీకరించరు. మహిళల పట్ల బాహాటంగా వివక్ష చూపించే మనుస్మృతినే వారు మార్గదర్శకంగా భావిస్తారు. బ్రాహ్మణులను ఉన్నతకులంగా భావిస్తారు. ఈనాడు వారు సమాజంలోని అన్ని జీవనవ్యవస్థల్లోకి చొరబడ్డారు, విద్య, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, పోలీస్, మిలిటరీలలోకి చొరబడ్డారు. క్యాపిటలిస్టుల మద్దతుతో వారు ఇదంతా చేశారు.

ఈనాడు మనదేశ ప్రజలు పార్లమెంటు ఎన్నికలను ఎదుర్కొంటున్నారు, మన ఆ ప్రయాణం మధ్యలో ఉన్నాం, భారత రాజ్యాంగం మనకు ఓటు అనేక ఒక గొప్ప హక్కును ప్రసాదించింది, చాలా క్షుణ్ణంగా చర్చలు జరిపిన తర్వాత ఈ హక్కును 1949 నవంరు 26న మనకు సంక్రమింపజేశారు, బిజెపి అనేది ఆర్ఎస్ఎస్‌కు ఒక రాజకీయ విభాగం. బిజెపి మనదేశ రాజ్యాంగాన్ని తిరస్కరించినప్పటికీ కూడా అది ఈ ఎన్నికల్లో ప్రధానంగా పోటీ చేస్తోంది, మనుస్మృతినే అది రాజ్యాంగంగా భావిస్తుంది.

మాయోపాయంతో పార్టీలను చీల్చి వారు అధికారం సంపాదించారు. భారతదేశంలో వారే ఫాసిజానికి విత్తనం. ఇప్పుడు దేశంలో కొన్ని విడతల ఎన్నికలు పూర్తిచేసుకున్నాం. ఫలితాలకోసం దేశం ఎదురు చూస్తున్నది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించాలని ఫాసిస్టు వ్యతిరేక శక్తులు దేశంలో విస్తృత ప్రచారం చేస్తున్నాయి, ఎన్నికల ఫలితాలు ఏ విధంగానైనా ఉండవచ్చు, కానీ మనం ఎప్పుడూ మే తొమ్మిదో తేదీన ఫాసిజంపై ప్రపంచం యుద్ధ విజయం సాధించిన విషయాన్ని ఆ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూనే ఉండాలి, దేశంలో ఫాసిస్టుశక్తులు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి'' అని ఎఐటియుసి నేషనల్ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపు ఇచ్చింది. రండి అందరూ ముందుకు వచ్చి బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేద్దాం అని ఓటర్లకు విజ్ఞప్తి చేసింది.




# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

# రిజర్వేషన్లకు నెహ్రూ వ్యతిరేకమా?

దేశంలో రిజర్వేషన్లపై బిజెపి, కాంగ్రెస్ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం కొనసాగుతుండగా, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందర్భంలో రిజర్వేషన్లకు తాను వ్యతిరేకమని చెప్పిన విషయం తెరపైకి వచ్చింది. బిజెపి సోషల్ మీడియా బృందాలు ఈ అంశాన్ని తెరపైకి తెచ్చాయన్న అనుమానాలు ఉన్నాయి. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను తొలగిస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. అయితే, బిజెపి మాత్రం తాము కేవలం మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని అంటున్నది.




ఇరు జాతీయ పార్టీలు రిజర్వేషన్ల విషయంలో వాగ్వాదానికి దిగుతున్న క్రమంలోనే నెహ్రూ పేరు హఠాత్తుగా మధ్యలోకి వచ్చింది. 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా'లో వచ్చిన ఓ పాత కథనం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఎస్‌సి, ఎస్‌టిలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడానికి తాను వ్యతిరేకమంటూ నెహ్రూ ఒక సందర్భంలో చెప్పారు. ఈ రిజర్వేషన్లు వారిలో న్యూనతా భావాన్ని కల్పిస్తాయన్నది ఆయన అభిప్రాయం. అయితే, కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి శ్రేణులు, నెహ్రూ కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించారంటూ జోరుగా ప్రచారం మొదలుపెట్టింది. ఓటు బ్యాంక్ కోసమే కాంగ్రెస్ మతపరమైన రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తున్నదని, నిజానికి నెహ్రూ విభేదించిన అంశాన్ని కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో అస్త్రంగా వాడుకుంటున్నదని విమర్శిస్తూ పెట్టిన పోస్టు వైరల్ అవుతున్నది. నెహ్రూ ఏ సందర్భంలో, ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేశారనే విషయంలో స్పష్టత లేదు. ఆ వ్యాఖ్యలకు సంబంధించిన ఇంటర్వ్యూ పూర్తిపాఠం కూడా లేదు. కేవలం రెండుమూడు వాక్యాలను హైలైట్ చేస్తూ, నెహ్రూను రిజర్వేషన్లకు వ్యతిరేకిగా చూపించే ప్రయత్నం ఆక్షేమణీయం.

# వేడెక్కిన నామినేషన్స్!

పశ్చిమ బెంగాల్‌లో లోక్‌సభ ఎలక్షన్స్ నామినేషన్ ప్రక్రియలో రెండు పార్టీల అభ్యర్థులు పరస్పరం ఎదురుపడడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సిపిఎం, తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కార్యకర్తలు వాగ్వాదానికి దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, పోలీసులు జోక్యం చేసుకోవడంతో, ఘర్షణ తప్పింది. వివరాల్లోకి వెళితే, కోల్‌కతా దక్షిణ్ నుంచి సైరా షా హాలీమ్, జాదవ్‌పూర్ నుంచి శ్రీజన్ భట్టాచార్య, డైమండ్ హార్బర్ నుంచి ప్రతికూర్ రహమాన్, మాథుర్‌పూర్ నుంచి శరత్ చంద్ర హాల్దర్ సిపిఎం అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.

అదే విధంగా జైనగర్ నియోజకవర్గం నుంచి లెఫ్ట్ కూటమిలోని ఆర్‌ఎస్‌పి అభ్యర్థి సమరేంద్రనాథ్ మోండల్ పోటీ పడుతున్నారు. వీరంతా గురువారం నామినేషన్లు వేయడానికి ఊరేగింపుగా వెళ్లారు. అదే సమయంలో కోల్‌కతా దక్షిణ్‌లో టిఎంసి పోటీదారు మాలా రాయ్ కూడా అక్కడికి చేరుకున్నారు. పరస్పరం ఎదురుపడడంతో, సిపిఎం, టిఎంసి కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు.



వాగ్వాదానికి దిగారు. ఒకానొక సమయంలో బాహాబాహీకి సిద్ధమయ్యారు. కానీ, పోలీసులు వెంటనే స్పందించి, ఇరు వర్గాలను శాంతింప చేశారు. అనంతరం అభ్యర్థులు నామినేషన్లు వేసి, తిరిగి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్నారు.



# సంతలో ప్రచారాలు..

లోక్‌సభ ఎన్నికల్లో విజయం కోసం అభ్యర్థులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. ముఖ్యంగా గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాల్లో అభ్యర్థులు మారుమూల గిరిజన గూడాలు, తండాలకు వెళ్లలేకపోతున్నారు. కానీ, వెళ్లకుండా.. ఓటు అభ్యర్థించకుండా ఉంటే, గెలవడం కష్టమన్న భయం వారిని వెంటాడుతున్నది. ఈ క్రమంలో ఓ సులభమైన మార్గాన్ని కనిపెట్టారు. గిరిజనులు నిర్వహించే వారాంతపు సంతల్లోకి వెళ్లి, విస్తృతంగా ప్రచారం చేసేస్తున్నారు. అటవుల్లో, కొండల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లి, ఓటు వేయమని అడగడం కంటే, ఇదే సులభమైన మార్గంగా వారికి కనిపిస్తున్నది. హైటెక్ ప్రచారం వల్ల అన్ని ప్రాంతాల్లోనూ ప్రచారం సాధ్యం కాదని, కొన్నిసార్లు సంప్రదాయ పద్ధతులు కూడా పాటించాలని అభ్యర్థులు అంటున్నారు. సంతల్లోనే గిరిజనులను కలిసి, ఓట్లు అడుగుతూ, పనిలోపనిగా షాపింగ్ కూడా చేసేస్తున్నారు.

# మాకు 15 సెకన్లు చాలు..

## పదేళ్ల క్రితం నాటి అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు నవ్‌నీత్ కౌర్ తాజా స్పందన

పోలీసులు 15నిమిషాలు పక్కకు తప్పుకుంటే జనాభా లెక్కలు సరిచేస్తామంటూ 2013లో ఎంఐఎం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బిజెపి నాయకురాలు నవనీత్ కౌర్ తమకు 15 సెకన్ల సమయం చాలని వ్యాఖ్యానించి, పాత వివాదానికి కొత్త రూపాన్నిచ్చారు. సరికొత్త వివాదానికి తెరతీశారు. దేశంలో హిందూ–ముస్లిం నిష్పత్తిని సరిచేయడానికి తమకు 15 నిమిషాలు పడుతుందని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై, మహారాష్ట్రలోని అమరావతి నుంచి బిజెపి అభ్యర్థిగా లోక్‌సభ బరిలో ఉన్న నవనీత్ కౌర్ ఇప్పుడు విరుచుకుపడి, సమసిపోయిన ఓ వివాదాన్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు.



'15 నిమిషాల పాటు పోలీసులను తొలగించండి, మేము ఏమి చేయగలమో చూపిస్తామని తమ్ముడు (అక్బరుద్దీన్) అన్నాడు. నేను ఆ తమ్ముడికి ఓ సంగతి చెబుతాను. మీకు 15 నిమిషాలు పట్టచ్చేమో, కానీ మాకు 15 సెకన్లు చాలు' అని నవనీత్ తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన వీడియో క్లిప్ వివాదాస్పమైంది. హైదరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న బిజెపి అభ్యర్థి మాధవీ లత తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు నవ్‌నీత్ ఈ వ్యాఖ్యలు చేయగా, అసదుద్దీన్ ఒవైసీ వెంటనే స్పందించారు. '15 సెకన్లు కాదు.. 15 గంటలు తీసుకోండి' అంటూ ప్రతి సవాలు విసిరారు. దశాబ్దం క్రితం అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో దురామం రేగింది. కేసులు, కోర్టు విచారణలు కూడా జరిగాయి.

అప్పటి మాటలను నవ్‌నీత్ కౌర్ ఇప్పుడు ప్రస్తావించడాన్ని చూస్తుంటే, ఉద్దేశపూర్వకంగా మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యూహంగా కనిపిస్తున్నది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ హిందూ, ముస్లిం విద్వేషాలను రెచ్చగొడుతూ, ఓట్లు రాబట్టుకోవాలనే బిజెపి వ్యూహం ఎప్పుడూ ఫలిస్తుందని చెప్పడానికి వీల్లేదు. అదే మతం కార్డు బూమరాంగ్‌లా పార్టీ ఓటమికి కారణమైనా ఆశ్చర్యం లేదు.



# అచ్చేదిన్ ఎక్కడ?

'అచ్చేదిన్' (మంచి రోజులు) అంటూ ఊదరగొట్టిన బిజెపి అటు కేంద్రంలోగానీ, ఇటు రాష్ట్రంలోగానీ చేసింది ఏమీ లేదని ఉత్తరప్రదేశ్ రైతులు వాపోతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల కోసం ఆ పార్టీ ఇచ్చే హామీలను నమ్మి మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేమని అంటున్నారు. 'మోదీ మా ఖాతాల్లో డబ్బులు వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, డబ్బు రాలేదు. ఆదాయం రెట్టింపు కాలేదు. చివరికి 15 లక్షల రూపాయల అప్పు మిగిలింది' అని మిర్చి రైత సౌరభ్ ప్రతాప్ సింగ్ వాపోయాడు. 'డబుల్ ఇంజన్' సర్కార్ అంటూ, కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే అద్భుతాలు జరుగుతాయని ఆశచూపిన బిజెపి, తమకు 'డబుల్ సమస్యలు' మిగిల్చిందని వ్యాఖ్యానించాడు. దశాబ్దానికి పైగా తాను క్యాప్సికం, మిరపకాయలు పండిస్తున్నానని, అప్పటికి, ఇప్పటికీ తన జీవితం మెరుగుపడకపోగా, పరిస్థితి మరింత దిగజారిందని సిఎన్ఎన్‌తో చెప్పాడు.

విత్తనాలు, ఎరువుల విక్రయాలలో అవినీతి వేళ్లానుకుందని, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో కష్టాలు రెట్టింపు అవుతున్నాయని వాపోయాడు.

బిజెపికి ఓటు వేస్తారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ 'మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేను' అని వ్యాఖ్యానించాడు.

# కాస్మోపాలిటన్ కంటోన్మెంట్ కరుణించేదెవరినో?



ప్రజాపక్షం/హైదరాబాద్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం భిన్నమతాలు, విభిన్న భాషలు, వివిధ సంస్కృతి, సంప్రదాయాలతో కాస్మోపాలిటన్ ప్రాంతంగా అభివృద్ధి చెందింది. దక్షిణ మధ్య రైల్వే కేంద్రం, వివిధ ప్రాంతాలకు కనెక్టివిటీ కలిగిన రైల్వే జంక్షన్,వివిధ చారిత్రాత్మకమైన కట్టడాలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ బిసిలతో పాటు ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు, రైల్వే ఉద్యోగులు, ఉత్తర భారతీయులు అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేస్తారు. లాస్య నందిత రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కంటోన్మెంట్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు నివేదిత(బిఆర్ఎస్), డాక్టర్ వంశీ తిలక్(బిజెపి), శ్రీగణేశ్(కాంగ్రెస్)లు ఎవరికి వారు గెలుపు ధీమాతో ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు. అయితే కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎక్కువ పర్యాయాలు మాల సామాజిక వర్గానికి చెందిన వారే ఎన్నికకావడం విశేషం. రాష్ట్రంలో ఇది చిన్న అసెంబ్లీ స్థానమైనప్పటికీ, ఇక్కడ ప్రచారం చేసేందుకు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన బడా నాయకులు రంగంలోకి దిగారు.

**పుట్టెడు దుఃఖంతోనే ఓట్లు అభ్యర్థిస్తున్న నివేదిత**

కంటోన్మెంట్ చరిత్రలోనే అత్యధిక పర్యాయాలు ఎంఎల్ఎగా పనిచేసిన జ్ఞాని సాయన్న ఐదుసార్లు విజయం సాధించారు. నేరుగా ప్రజలతో సంబంధాలు కలిగి ఉండటంతోనే ఆయన ఐదు పర్యాయాలు విజయం సాధించేందుకు సాధ్యమైంది. 2004 వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభజనాన్ని సైతం సాయన్న తట్టుకొని, సుమారు 15 వేల మేజారిటీతో విజయం సాధించారు. హఠాత్తుగా అనారోగ్యంతో 2023 ఫిబ్రవరి 19న సాయన్న మరణించారు. తండ్రి వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన సాయన్న చిన్న కుమార్తె లాస్య నందిత తండ్రి బాటలోనే బిఆర్ఎస్ అభ్యర్థి గా 2023లో బరిలో నిలిచి కంటోన్మెంట్ ఎంఎల్ఎగా గద్దర్ కుమార్తె వెన్నెలపై విజయం సాధించారు. ఎంఎల్ఎగా గెలుపొందిన కేవలం రెండున్నర నెలల్లోనే ఆమె రోడ్డు ప్రమాదం ప్రాణాలు కోల్పోయారు. దీనితో కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సాయన్న రెండవ కుమార్తె నివేదితకు బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ టిక్కెట్ ఇచ్చి బరిలో దింపారు. సుదీర్ఘకాలం తన తండ్రి అందించిన సేవలను గుర్తించి, తనను గెలిపించాలని నివేదిత ప్రజలను కోరుతున్నారు.



**కాంగ్రెస్ ఊపులో గెలుస్తాననే ధీమాలో శ్రీగణేశ్..**

గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణేష్ ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు 41,888ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన గద్దర్ కుమార్తె వెన్నెలను కాదని కాంగ్రెస్ పార్టీ శ్రీగణేశ్‌ను పార్టీలో చేర్చుకుని ఎంఎల్ఎ టికెట్ ఇచ్చారు. అరవమాల సామాజిక వర్గానికి చెందిన స్థానికుడైన శ్రీగణే శ్ కాంగ్రెస్ ఊపులో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. తన సామాజిక వర్గం ఓట్లతో పాటు ఇతర వర్గాల ఓట్లకోసం తనదైనశైలిలో ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీగణేశ్ గెలుపునకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తున్నారు. పార్టీకి చెందిన ప్రత్యేక ప్రచార బృందాలు, షోషల్ మీడియా బృందాలు కంటోన్మెంట్‌లో పనిచేస్తున్నాయి.

**గట్టెక్కుతాననే ధీమాలో వంశీ తిలక్..**

కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా పనిచేసిన ఫైర్ బ్రాండ్‌గా పేరు గడించిన టి.ఎన్.సదా లక్ష్మి కుమారుడు డాక్టర్ వంశీతిలక్ బిజెపి నుంచి పోటీలో దిగారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన టి.ఎ న్.సదాలక్ష్మి ఎస్.సి. వర్గీ కరణ ఉద్యమానికి ఆద్యురాలు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్)వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ డాక్టర్ వంశీ తిలక్‌కు బిజెపి నుంచి టిక్కెట్ ఇప్పించారనే ప్రచారం జరుగుతోంది. కృష్ణ మాదిగ బిజెపికి మద్దతుగా ప్రచారం చేస్తున్న విషయం తెల్సిందే.



# అక్రమార్కులకు వణుకు పుట్టిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

ప్రజాపక్షం/హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎక్సైజ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ గత నాలుగు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకదాడులు నిర్వహిస్తూ భారీగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుంటూ మత్తు పదార్థాల అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతోంది. నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తూ సామాగ్రి ధ్వంసం, తయారైన నాటుసారాను స్వాధీనం చేసుకోవడం, ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకొని నిల్వచేసిన నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని పట్టుకోవడం, గంజా యి, మత్తు పదార్థాల వినియోగం, దిగుమతులు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దాడులు నిర్వహిస్తు ఎన్‌ఫోర్స్ మెంట్ శాఖ తన వేగాన్ని పెంచింది. గత నాలుగు నెలల్లో గంజాయి, మత్తు మందులు అమ్మకాలపై దృష్టి సారించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జరిపిన దాడుల్లో రూ.7.20,92, 740 విలువ చేసే మత్తు పదార్థాలను సీజ్ చేశారు. 396 కేసులు నమోదుచేసి, 553 మందిపై కేసులు నమోదు చేశారు. 2283.764 కేజీల డ్రై గంజాయిని పట్టుకున్నారు. 427 గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు, గంజాయి చాక్లెట్లు 68.865 కేజీలను పట్టుకున్నారు. హాషిష్ 1.25కేజీలు, ఎండిఎంఎ 30.33 గ్రాములు, హెరాయిన్ 80 గ్రాములు, చారస్ 117.2 గ్రాములు, 1,56,565 గ్రాముల పప్పిస్ట్రాను, 3.69 ఓపియంలను సీజ్ చేశారు. 133 వాహనాలను సీజ్ చేశారు. నాలుగు నెల్లలో నాటు సారాపై జరిపిన దాడు ల్లో 9145 కేసులు నమోదు చేసి, 4010మందిని నిందితులుగా చేర్చారు.



47,640 లీటర్ల గుడుంబాను, 2,48,094 కేజీల బెల్లాన్ని సీజ్ చేశారు. 29,04,094 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో రూ.39,15, 35,990 విలువ కలిగిన నాటుసారా, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యంపై 302 కేసులు నమోదుచేసి 165 మందిపై కేసులు నమోదు చేశారు. 35 వాహనాలను సీజ్ చేశారు. 3740లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రూ.61, 13,000 విలువ కలిగిన మద్యాన్ని సీజ్ చేశారు.



కల్తీ కల్లు తయారీపై కూడ దాడులు నిర్వహించి 565.6 కేజీల క్లోరల్ హైడ్రేటు సీజ్ చేశారు. 7,41, 281 లీటర్ల కల్తీ కల్లు ను ధ్వంసం చేశారు. 5.463 కేజీల అల్ఫో జోలమ్‌ను సీజ్ చేశారు. 1.52 కేజీల డైజీఫామ్‌ను పట్టుకున్నారు. రూ.47.83కోట్ల విలువ చేసే కల్తీ కల్లు తయారీకి వినియోగించే మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

**నాటుసారా తయారీ, అమ్మకాలపై ఉక్కు పాదం..**

ఎన్నికల నేపధ్యంలో గుట్టు చప్పుడు కాకుండా తయారవుతున్న నాటుసారా స్థావరాలపై అబ్కారీశాఖ ఉక్కుపాదం మోపిం ది. తెలంగాణ వ్యాప్తంగా 350 మందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో వరంగల్, కాగజ్ నగర్, అసిఫాబాద్, మహబూబాబాద్. భూపాలపల్లి, నల్లగొండ, యాదాద్రి, నాగర్ కర్నూల్, ఆదిలాబాద్, సూర్య పేటలతో పాటు అన్ని జిల్లాల్లో నాటుసారా తయారీ, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి దాడు లు నిర్వహిస్తున్నారు. నాటుసార తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని, బట్టీలను ధ్వంసం చేశారు. గత నాలుగు నెలల్లో రూ.8.27 కోట్ల విలువ చేసే నాటుసారా ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# నల్లగొండలో 'త్రిముఖం'

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధిః రాజకీయ ప్రచారాలు వేడెక్కుతున్నాయి. అయితే 2024 ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంల మద్దతుతో సిట్టింగ్ స్థానం కాపాడుకునేందుకు కాంగ్రెస్, పార్లమెంటులో బోనీ కొట్టాలని బిఆర్ఎస్ మోదీ గాలితో గెలుస్తామనే ధీమాతో బిజెపి. నల్లగొండలో విజయం మాదంటున్న ఇలా త్రిముఖ పోటీకి మూడు ప్రధాన రాజకీయ పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. 2024 లో ఎన్నికల్లో నల్లగొండ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, బిఆర్ఎస్ నుంచి కంచర్ల క్రిష్ణారెడ్డి, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీ పడుతున్నా రు.

**కమ్యూనిస్టుల మద్దతు..సిట్టింగ్ స్థానం నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు**

నల్లగొండ ఎంపి స్థానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ తీవ్రంగానే శ్రమిస్తోంది. ఈ స్థానం నుంచి వరసగా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2019 ఎన్నికల్లోనూ ఆ పార్టీ గెలిచింది. 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టింది. గత ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా విజయం సాధించారు. కాగా ఈ సారి పార్టీ రఘువీర్ రెడ్డికి టికెట్ లభించింది. నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆరు కాంగ్రెస్ ఎంఎల్ఏలు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి పలువురు స్థానిక నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ లోకి వలస వెళుతున్నారు.



**బోనీ పెట్టేందుకు బిఆర్ఎస్ ప్రయత్నాలు :**

నల్లగొండ లోక్‌సభ స్థానంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈసారి ఆ పార్టీ నుంచి నల్లగొండ మాజీ ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల క్రిష్ణారెడ్డిని పోటీకి పెట్టింది. నియోజకవర్గం పరిధిలో ఏడు సెగ్మెంట్లలో కేవలం ఒక్క సూర్యాపేటలో మాత్రమే ఎంఎల్ఏ ఉండడం, అంతేకాకుండా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడం ప్రతికూల అంశాలుగా ఉన్నా యి. ఈసారి బోనీ కొట్టాలని ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్‌కు డిపాజిట్ రావడం కష్టంగానే కనిపిస్తుంది.

**మోదీ గాలితో బిజెపిలో ఆశలు :** బిజెపి ఈ ఎన్నికల్లో నల్లగొండ సీటును దక్కించుకుంటామ న్న ఆశలో ఉంది. ఆ పార్టీ ముందు నుంచి తమ పార్టీలో ఉన్న నాయకులకు కాకుండా ఎన్నికల ముందే తమ పార్టీ తీర్థం పుచ్చుకున్న, బిఆర్ఎస్ హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టికెట్ ఇచ్చింది. సైదిరెడ్డికి బిజెపి టికెట్ ఇవ్వడంపై పార్టీ నేతలంతా తీవ్రంగా వ్యతిరేకించారు.

పార్టీ కోసం కష్టపడినవారికి కాకుండా కొత్తగా వచ్చిన వారికి టికెట్ ఇవ్వడం ఏమిటని బహిరంగంగానే విమర్శలు చేశారు. అయితే పై నాయకత్వం నాయకులను బుజ్జగించి సైదిరెడ్డికే టికెట్ కేటాయించారు. కేంద్రంలో ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బిజెపి అని, మోదీ మూడో సారి ప్రధాని అవుతారని ప్రచారం చేస్తూ.. మోదీ చరిష్మాతో గట్టెక్కుతామన్న ధీమాలో ఉంది. కానీ, ఈ సారి పరిస్థితి మారిందని, మోదీ గాలి మరింతగా వీస్తోందని , కచ్చితం గా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది.

# ముమ్మర ప్రచారం...అంతుచిక్కని ఓటరు నాడి

ప్రజాపక్షం/బోథ్ : పార్లమెంటు ఎన్నికలకు కేవలం మూడు రోజులు మాత్రమే సమయం ఉండటంతో రాజకీయ పార్టీలు ప్రచారపర్వాన్ని మరింత ముమ్మరం చేశాయి. బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించిన రాజకీయ పక్షాలు ఇపుడు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి తమ పార్టీకే మద్దతు ప్రకటించాలని ఓటర్లను కోరుతున్నారు. అయితే రాజకీయ పార్టీల నాయకుల విన్నపానికి సరే నంటున్న ఓటర్లు అసలు ఎవరికి మద్దతు పలుకుతారన్న విషయం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతున్నది. గిరిజనులకు రిజర్వుగా ఉన్న ఆదిలాబాద్ పార్లమెంటు(1)స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ ముమ్మర ప్రయత్నాలు చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లా లో 10 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా అందులో ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్(టి) స్థానాలను బిజెపి కైవసం చేసుకోగా ఆసిఫాబాద్, బోథ్ అసెంబ్లీ స్థానాలలో బిఆర్ఎస్ విజయం సాధించింది. అయితే ఖానాపూర్, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అయితే



ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోకి ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్(టి), ఆసిఫాబాద్, బోథ్, ఖానాపూర్ నియోజక వర్గాలు వస్తాయి. అయితే ఈ ఏడు నియోజక వర్గాలలో పట్టుసాధించి విజయం సాధించాలని మూడు రాజకీయ పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున నిర్మల్‌లో ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క తదితరులు ఇప్పటికే ప్రచారం నిర్వహించగా బిజెపి తరుపున ఆ పార్టీ జాతీయ నాయకుడు, హోం మంత్రి అమిత్ షా సిర్పూర్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించగా, ఇచ్చోడలో బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్, పాయల్ శంకర్ తదితరులు ప్రచారం నిర్వహించారు. ఇక బిఆర్ఎస్ తరుపున ఆ పార్టీ నాయకుడు మాజీమంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తదితరులు ప్రచారం నిర్వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆత్రం సుగుణ, బిజెపి నుంచి గోడం నగేష్, బిఆర్ఎస్ నుంచి ఆత్రం సక్కులు ఎన్నికల బరిలో నిలిచారు.

ప్రజాపక్షం

శుక్రవారం, మే 10

## అడకత్తెరలో బిజెపి

హర్యానా ప్రభుత్వానికి మద్దతునిస్తున్న ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడాన్ని బిజెపి ఆక్షేపించడం విడ్డూరం. అన్యాయం జరిగిందని, ప్రజాస్వామ్య విలువలు పడిపోతున్నాయని వీధికెక్కి రాద్ధాంతం చేయడం విచిత్రం. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చే ఘన చరిత్ర బిజెపిదే. హర్యానాలో బిజెపి సభ్యులను కాంగ్రెస్ తనవైపు తిప్పుకోలేదు. మద్దతు కోరలేదు. స్వతంత్ర అభ్యర్థుల స్వతంత్ర నిర్ణయం అది. కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు భూపీందర్‌సింగ్‌హూడా శుక్రవారం గవర్నర్ బండారుదత్తాత్రేయ అపాయింట్‌మెంట్ కోరడం, నాయబ్ సింగ్ సైనీ ప్రభుత్వ పతనానికి సూచిక. బిజెపి ఒకప్పటి మిత్ర పక్షమైన జననాయక జనతాపార్టీ (జెజెపి)అధ్యక్షుడు దుష్యంత్ చౌతాలా కూడా తమ మద్దతు కాంగ్రెస్‌కే ఉంటుందని తేల్చిచెప్పడంతో బిజెపి అధికారాన్ని కోల్పోవడం ఖాయంగా కనిపిస్తున్నది. ప్రస్తుతం 88 మంది సీట్లు ఉన్న సభలో బిజెపికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే, పూర్తి మెజారిటీకి కనీసం మరో ఇద్దరు ఎమ్మెల్యేలు అవసరం. హూడా గవర్నర్‌ను కలిస్తే, బిజెపి ప్రభుత్వం మైనారిటీలో పడిందన్న విషయాన్ని అధికారికంగా ఆయన దృష్టికి తీసుకెళతారు. విశ్వాస పరీక్షను ఎదుర్కొనే సత్తా లేని బిజెపికి ఓటమి తప్పదు. విశ్వాస పరీక్షకు వెళ్లకుంటే, కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతుంది. వీటిలో ఏదో ఒకటి తథ్యం. బిజెపి ఓడడం నిజం. అదిరించి.. బెదిరించి, ఆశ చూపి.. మభ్యపెట్టి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు గాలం వేయడం, ప్రభుత్వాలను కూల్చివేయడం, అధికార పగ్గాలు చేపట్టడం బిజెపి అలవాటు. ఇప్పుడు కాంగ్రెస్‌కు స్వతంత్ర ఎమ్మెల్యేలతోపాటు జెజెపి కూడా మద్దతునివ్వడాన్ని కూడా అదే కోణంలో చూస్తున్నది. ఎమ్మెల్యేలను కొంటున్నదంటూ విమర్శిస్తున్నది. స్వతంత్ర అభ్యర్థులు తమ వైఖరిని మార్చుకోవడాన్ని అమ్ముడుపోవడం అనుకుంటే, ఏకంగా విపక్షాల ఎమ్మెల్యేలు బిజెపిలో చేరడాన్ని ఏమనాలి? బిజెపితో మళ్లీ కలిసేది లేదని, మద్దతునిచ్చే ప్రసక్తే ఉండదని జెజెపి ఇప్పటికే తెగేసి చెప్పింది. ఒక పార్టీ నిర్ణయాన్ని కూడా తప్పుబట్టడం బిజెపి సంకుచిత విధానాలకు, అవకాశవాదానికీ నిదర్శనం. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బిజెపి కొనసాగించిన అరాచకీయాలు అందరికీ తెలిసినవే. ఇప్పుడు హర్యానాలో ఎదురుదెబ్బ తగలడంతో గగ్గోలు పెట్టడం ఎందుకో! బిజెపి ప్రోత్సహించిన ఫిరాయింపులు, అందుకు అనుసరించిన బెదిరింపులకు గురై చాలా సంవత్సరాలైనప్పటికీ, ఆ సంక్షోభాన్ని హర్యానా ఇంకా పూర్తిగా మరచిపోలేదు. ప్రత్యేకించి బిజెపి మాజీ మిత్రపక్షం జెజెపి తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంది. అందుకే, పది మంది శాసన సభ్యుల బలం ఉన్న ఆ పార్టీ కాంగ్రెస్‌కు జై కొట్టింది. 2014లో, 47 సీట్లు గెల్చుకొని బిజెపి తొలిసారి హర్యానాలో అధికారంలోకి వచ్చింది. గత ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించలేకపోయింది. కానీ, దేవీలాల్ మునిమనుమడు దుష్యంత్ నేతృత్వంలోని జెజెపి మద్దతుతో తాత్కాలికంగా గట్టెక్కిది. అధికారాన్ని నిలబెట్టుకుంది. కానీ, మిత్రత్వాన్ని నిలుపుకోలేకపోయింది. తాజాగా రాష్ట్రంలో నాయకత్వ మార్పును తీసుకొచ్చి. అనుభవజ్ఞుడైన మనోహర్ లాల్ ఖట్టర్ స్థానాన్ని సైనీకి అప్పగించింది. పార్టీ శ్రేణుల్లో ఖట్టర్ వ్యతిరేతను తగ్గించడానికి బిజెపి ప్రయోగించిన ఈ వ్యూహం బెడిసికొట్టింది. సైనీ రూపంలో వచ్చిన కొత్త ముఖాన్ని అటు ప్రజలు, ఇటు పార్టీ శ్రేణులు అంగీకరించలేకపోతున్నారు. దీనికితోడు సైనీ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించలేకపోవడం పార్టీకి ఎదురుదెబ్బ. మొత్తంమీద బిజెపికి జెజెపి దూరమైంది. నిన్నటి వరకూ మద్దతునిచ్చిన స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరారు. ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం బిజెపికి కోలుకోలేని ఎదురుదెబ్బ. గవర్నర్ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించింది. బిజెపి ముఖ్యమంత్రి రాజీనామా కోరాలి లేదా అసెంబ్లీలో బలపరీక్షను ఆదేశించాలి. సైనీ దాన్ని పాటించని పక్షంలో మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి కాంగ్రెస్‌కు అవకాశమిచ్చి, బలపరీక్షను ఆదేశించాలి.

# బెంగాల్‌లో పోటీని ద్విముఖం చేసిన ప్రతిపక్షాలు

శిఖా ముఖర్జీ
కోల్‌కతాకు చెందిన సీనియర్ జర్నలిస్టు

పశ్చిమ బెంగాల్ ఎన్నికల యుద్ధం దక్షిణం వైపు మళ్ళుతుంది. మే 7, మంగళవారం మూడవ దశ పోలింగ్ జరిగింది. బిజెపి వ్యతిరేక నిశ్శబ్ద ఏకీకకరణ క్రమంగా సంపూర్ణ బలాన్ని సంతరించుకొని వెలుగులోకి రానుంది. మొత్తం 42 లోక్‌సభ స్థానాలు కలిగిన పశ్చిమ బెంగాల్‌లో 20 నుండి 35 స్థానాలలో గెలుపొందాలనే నరేంద్రమోదీ, అమిత్ షాల అద్భుతమైన లక్ష్యానికి ముప్పు కానుంది. మే 7 మొదలు ఐదు దశల్లో పోటీ జరగనున్న 36 స్థానాలలో పోటాపోటీగా ముక్కోణానికి అవకాశాలు ఉన్నాయి. ఈసారి ఎన్నికలు భిన్నం గా సాగుతున్నాయి. బిజెపిని ఓడించేందుకు తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) , కాంగ్రెస్, సిపిఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష సంఘటన పోటీ పడుతున్నాయి. ఉమ్మడి శత్రువే అయినప్పటికీ అభ్యర్థులకు ఎన్నికలు అంత సులభమేమి కావు. ఓటర్లకు మాత్రం అభ్యర్థి ఎంపిక సులువే. ఎందుకుంటే పోరు ఇద్దరి మధ్య మాత్రమే ఉండగా, అది బిజెపికి వ్యతిరేకంగా లేదా ముగ్గురిలో ఒకరికి వ్యతిరేకంగా ఉంది. 2019 లోక్‌సభ, 2021 శాసనసభ ఎన్నికల్లో బిజెపికి కోల్పోయిన తమ ఓట్లు



కొంతలో కొంతైనా సిపిఐ(ఎం)కు తిరిగి వస్తుండడం ముఖ్యమైన పరిణామం. ఇది బెంగాల్ ఎన్నికల్లో స్వల్పంగానైనా ప్రకంపనలు సృష్టిస్తున్నది. అప్పట్లో బిజెపి ఓట్ల శాతంలో భారీ పెరుగుదల కనిపించింది. ఆ పార్టీ ఓట్లు 2014లో 14 శాతం నుండి 2019లో 40 శాతానికి పెరిగాయి. అదే సమయంలో సిపిఐ(ఎం) ఓట్లు 30 నుండి 7.5 శాతానికి భారీగా పడిపోయింది. ఈ ఓట్లు గంపగుత్తగా మితవాద పక్షానికి పోగా, కొన్ని మాత్రమే తృణమూల్ వైపునకు వెళ్ళాయి. కాంగ్రెస్, సిపిఐ(ఎం)లు 2021 ఎన్నికల్లో ఒక్క సీటునైనా గెలుచుకోవడంలో విఫలమయ్యాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సిపిఐ(ఎం)కు ఒక్క సీటు కూడా రాకపోగా, కాంగ్రెస్ రెండు స్థానాలలో విజయం సాధించగలిగింది. అందులో ఒకటి లోక్ సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్న బెహరంపూర్ నియోజకవర్గం . అక్కడ నుండి ఆయన 1999 నుండి గెలుస్తూ వస్తుండగా, కాంగ్రెస్ గెలుపొందిన మరోస్థానం దిగ్గజ నేత కీ.శే. ఎ.బి.ఎ.ఘనీ ఖాన్ చౌదరీ కుటుంబానికి గట్టిపట్టున్న మాల్దా దక్షిణ నియోజకవర్గం.

పశ్చిమ బెంగాల్‌లో తమ అదృష్టం మారి జాతీయ రాజకీయాలలో కేంద్ర స్థానంలో ఉంటామని ఆశిస్తున్న సిపిఐ(ఎం), ముర్షిదాబాద్ నియోజకవర్గం నుండి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీమ్‌ను గెలుపుపై ఆశతో ఉంది. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా గౌరీ శంకర్ ఘోష్, టిఎంసి తరుపున ప్రస్తుత ఎంపి అబూ తాహేర్ ఖాన్ పోటీ చేస్తున్నారు.

ఎన్నికల్లో బలమైన పోటీదారుగా సిపిఐ(ఎం) పునరాగమనం బిజెపి పాలిట దుర్వార్తగా మారింది. 2021, 2019 ఎన్నికల్లో ఓటర్లు సిపిఐ(ఎం) నుండి బిజెపి వైపు మళ్ళడంతో, 2024 ఎన్నికల్లో బెంగాల్‌లో భారీ విజయాలు సాధిస్తామని ఆ పార్టీ ఆశపడింది. దాంతో పశ్చిమ బెంగాల్ ఎన్నికల రాజకీయాలు త్రిముఖ, చతుర్ముఖ పోటీ నుండి ద్విముఖ పోటీకి రూపాంతరం చెందాయి. సిపిఐ(ఎం) ఓటర్లు, పార్టీ కార్యకర్తలు తిరిగి వెనక్కి వస్తున్నారనే భావన తాజాగా ఏర్పడింది. అంతే కాకుండా సీట్ల సర్దుబాటులో భాగంగా కాంగ్రెస్ ఓట్లు సైతం సిపిఐ(ఎం)కు బదిలీ అవుతాయనే భావన కూడా నెలకొంది. మూడు పార్టీలు కూడా 2024 ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక ఓటు ఏకీకృతం అయ్యేలా రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాయి. ఈ మార్పు ముర్షిదాబాద్‌లో మహమ్మద్ సలీంను విజయం వరించేలా చేస్తుందనే భావన ఏర్పడింది.

మిగిలిన 36 స్థానాల్లో కూడా బిజెపిని ఓడించే ఉత్తమ అభ్యర్థి ఎవరో నిర్ణయం తీసుకోవడంలో ఓటర్లు చతరుతతో వ్యవహరిస్తున్నారు. టిఎంసి, కాంగ్రెస్, సిపిఐ(ఎం) పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా తమ ప్రచార వ్యూహాన్ని మార్చుకొని, ఆ పార్టీ పశ్చిమ బెంగాల్ వ్యతిరేకి అని ప్రచార దాడి చేస్తున్నాయి. మూడు పార్టీల విమర్శల్లో కూడా మోదీ వైఫల్యాలు, దాని మతతత్వ విభజన విధానాలు, నిరుద్యోగం, అసమానతలు, ధరల పెరుగుదల , అవినీతి, మందిర్ రాజకీయాలు, ఎంపిక చేసుకున్న మహిళలపైనే సానుభూతి అనే ఒకే రకమైన అంశాలు ఉండడం విశేషం.

ఓటర్ల ముందు ప్రస్తుతం ఒకే అతిపెద్ద ప్రశ్న నిలిచింది. అది బిజెపి ప్రతినిధిని ఎన్నుకోవడం పశ్చిమ బెంగాల్‌కు లాభమా? నష్టమా? అని. కేంద్ర ప్రభుత్వం నిత్యం పశ్చిమ బెంగాల్ పట్ల వివక్ష ప్రదర్శించిందని, సవతి తల్లిలా వ్యవహరించిందని పదే పదే ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి అశోక్ మిత్ర ప్రముఖంగా చెప్పినట్లు మూడు పార్టీలు బిజెపి పట్ల అపనమ్మకాన్ని వెళ్ళానుకునేలా చేశాయి. మోదీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బెంగాల్ ప్రజలకు రావాల్సిన మహాత్మాగాంధీ నరేగా డబ్బులు నిలిపివేసిందని, గృహ సబ్సిడీని ఆపేసిందని మమతా బెనర్జీ నేతృత్వంలో కాంగ్రెస్, సిపిఐ(ఎం), టిఎంసిలు 17వ లోక్‌సభలో చేసిన సమన్వయ పూర్వక ప్రయత్నాలు ఇప్పుడు ప్రజల స్మృతిలో పాత అన్యాయాలను తిరగదోడుతున్నాయి.




బిజెపిని ఓడించే ఉత్తమ అభ్యర్థి ఎవరో నిర్ణయం తీసుకోవడంలో ఓటర్లు చతరుతతో వ్యవహరిస్తున్నారు. టిఎంసి, కాంగ్రెస్, సిపిఐ(ఎం) పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా తమ ప్రచార వ్యూహాన్ని మార్చుకొని, ఆ పార్టీ పశ్చిమ బెంగాల్ వ్యతిరేకి అని ప్రచార దాడి చేస్తున్నాయి. మూడు పార్టీల విమర్శల్లో కూడా మోదీ వైఫల్యాలు, దాని మతతత్వ విభజన విధానాలు, నిరుద్యోగం, అసమానతలు, ధరల పెరుగుదల , అవినీతి, మందిర్ రాజకీయాలు, ఎంపిక చేసుకున్న మహిళలపైనే సానుభూతి అనే ఒకే రకమైన అంశాలు ఉండడం విశేషం.

సిపిఐ(ఎం) తన రాజకీయ శక్తి, వనరులను అనేక చోట్ల వినియోగించకుండా, పది స్థానాలలో తన ప్రయత్నాలను కేంద్రీకరించింది. అవన్నీ కూడా దక్షిణ బెంగాల్‌లోనే ఉన్నాయి. టిఎంసి నాయకుడు కళ్యాణ్ బెనర్జీ గెలిచిన సీరామ్‌పూర్ , ఆదే పార్టీ యువ నేత సాయోనీ ఘోష్ నెగ్గిన జాదవ్ పూర్ స్థానాలలో కూడా తమ బలాన్ని తిరిగి పొందేందుకు సిపిఐ(ఎం) నిర్ణయం తీసుకుంది.

కొద్ది విజయాలు సాధించి, ఇతర స్థానాలలో ఓటర్లను తిరిగి పొందాలని, ప్రత్యేకించి యువ ఓటర్లను తమ వైపు తిప్పికోవాలనేది సిపిఐ(ఎం) వ్యూహం. తరతరాలుగా తమ పార్టీకి మద్దతుగా నిలిచిన కుటుంబాల ఓటర్లను పెద్ద ఎత్తున కోల్పోయామని సలీం అంగీకరించారు. పార్టీకి బలమైన గ్రామీణ ప్రాంతాలున్న హుగ్లీ, పాత బర్ద్వాన్ జిల్లాల్లో పట్టు కోల్పోయినట్లుగానే , బలమైన పట్టణ నియోజకవర్గం జాదవ్ పూర్‌లో కూడా మద్దతు కోల్పోయింది.

ప్రతిపక్షం ఏకీకృతం ఊతంగా సిపిఐ(ఎం) గ్రామీణ ప్రాంతాల్లో పునాదులను పునరుద్ధరించుకోవడంతో పాటు పట్టణ ప్రాంతాలలో ఓటర్లతో మళ్ళీ సంబంధాలు కలుపుకోవడంపై దృష్టి సారించింది. మోదీ అనుకూల గాలి లేని ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ల బదిలీని ఆసరాగా మలుచుకొని, వివిధ కారణాలతో టిఎంసి బలహీనంగా కనిపిస్తున్న నియోజకవర్గా ల మీద సిపిఐ(ఎం) ఆశలు పెట్టుకుంది.

మారుతున్న రాజకీయ మనోగతం ఆధారంగా సిపిఐ(ఎం) ఆశాభావంతో ఉంది. 2014 తరువాత మితవాదులు, వామపక్షం మధ్య ఊగిసలాడిన తరాజు , మధ్యేమార్గవాదులు తిరిగి కేంద్రస్థానంలోకి వచ్చేలా 2024లో పునరుద్ధరింపబడే అవకాశం ఉంది. అలలు మళ్ళీ తమ వైపు మళ్ళవచ్చనే సమష్టి ప్రతిపక్ష ఆకాంక్షకు వామపక్ష పునరుజ్జీవం కీలకం.

(ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో)

# కాంగ్రెస్‌కు హామీలు కలిసొచ్చేనా!

కాంగ్రెసు పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీ లు, వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా... ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తున్నది. కేంద్రంలో పదేళ్ళుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు "న్యాయ" హామీలు విజయతీరం వైపు నడిపిస్తా యా! హామీలు ఏ మేరకు ఫలితా లు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నా యి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికం గా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇండియా కూటమిలో అనేక రాజకీ య పక్షాలు ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీ పలు హామీలతో పాటు"యువన్యాయం" "నారీన్యాయం" "రైతు న్యా యం" "శ్రామిక న్యా యం" "సామాజి క న్యాయం" వంటి ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. సిపిఐ, సిపిఐ (యం), ఆర్‌జెడి, సమాజ్ వాది పార్టీ, డిఎంకె, నేషనల్ కాన్ఫరెన్సు, పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ, శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, జార్ఖండ్ ముక్తిమోర్చ వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్‌సభ ఎన్నికలు –2024కు పోటీ పడుతున్నాయి. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు వేరు వేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి.

కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తు పెట్టుకోగా, మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలోకి తలపడుతున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా? కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతోపాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. సమన్యాయం, గ్యారంటీలో జనగణన తోపాటు ఆర్థిక, సామాజి క, అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కు, రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు రిజర్వేషన్ 50 శాతం మించకూడదనే పరిమిత తొలగింపు ఎస్‌సి, ఎస్‌టిలకు ఉపప్రణాళిక, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల జనాభా ప్రాతిప్రదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్ జంగల్ జమీన్ కై చట్టపరమైన హక్కులు అమలు, గిరిజన, ఆదివాసి సమస్యలను సత్వరం పరిష్కారం చేస్తామని హామి ఇచ్చింది. రైతు సమన్యాయంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమీషన్ ఏర్పాటుచేసి రుణమాఫీ కోసం కృషి, పంట నష్టం జరిగిన రైతులకు పంటల భీమా పథకం ద్వారా 30రోజుల్లో పరిహారం. రైతుల లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసానిచ్చింది.

కార్మిక న్యాయం, ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు రూ.400/–చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతా ల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవిత భద్రత, ప్రమాద బీమా వర్తింపు, కీలక ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామని స్పష్టమైన హామీలను ఓటర్లు ముందు ఉంచింది. యువన్యాయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకు నెలకు రూ.8,500 చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశ పరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితుల ఏర్పాటు. యువకిరణాల పేరిట 5వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది.

మహిళా న్యాయంపేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగాల లో 50శాతం రిజర్వేషన్‌లు, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళా అధికారిని నియమిస్తాం. ఉద్యోగా లు చేస్తున్న మహిళలకు గృహ వసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్‌పార్టీ ఇచ్చింది. ఐటి, ఐఆర్. ప్రాజెక్టు పునః ప్రారంభం, విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరి, హైదరాబాద్ ఐఐ యం, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, దక్షిణ భారతదేశంలో నీతి అయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు. నూతన ఎయిర్‌పోర్టులు, మణుగూరు–రామగుండం నూతన రైల్వే నిర్మాణం, నాలుగు సైనిక పాఠశాలల ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటి ఏర్పాటు, 73, 74రాజ్యాంగ సవరణ క్రింద కేంద్రప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీలకు బదులీచేయటం, ప్రతి ఇంటికి సౌరశక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్– బెంగుళూరు కారిడార్, హైదరాబాద్–నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీ య ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారలక్క జాతరలకు జాతీయ హోదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. అటు జాతీయ స్థాయిలో గ్యారెంటీలను, ఇటు రాష్ట్రానికి ఇచ్చిన హామీల విషయం లో ఓటర్లు, సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 5 గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు వివరిస్తూ, ఆకట్టుకునే ప్రయత్నం లో నిమగ్నమయింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంతవరకు ఫలితాలను ఇస్తాయన్న విషయం జూన్ 4న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ న్యాయక త్వం మాత్రం, తాము ఓటర్లముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారన్న విశ్వాస ంతో ఉంది.

గురర్రం రాంమోహన్ రెడ్డి
7981018644

లేఖ

## అందరికీ అందుబాటులో సమగ్ర ఆరోగ్య వైద్య బీమా పథకాలు

బీమా నియంత్రణ సంస్థ (IRDAI) ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా వయోధికులను దృష్టిలో పెట్టుకొని, ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించి రక్షణను పెంపొందించడానికి ఆరోగ్య బీమా పాలసీలను తీసుకునే వ్యక్తులకు 65ఏళ్ల వయస్సు పరిమితిని తొలగించినది. ఇది అత్యంత హర్షించదగ్గ విషయం. ప్రజలు సమగ్ర ఆరో గ్య వైద్య సదుపాయాలు పొందుటకు విశేషంగా తోడ్పడుతుంది. ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించాలని భారత భీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రీమియం చెల్లింపుల విషయంలో కూడా ఈ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలి. ప్రజలంద రూ ఆరోగ్యవంతంగా జీవించటం అనేది ఒక హక్కు అని ఐక్యరాజ్యసమితి తెలుపుతున్నది. తక్కువ ప్రీమియంతో అధిక భీమా సౌకర్యం కల్పిస్తే అధిక సంఖ్యలో ప్రజలు ఆకర్షితులవుతారు. తద్వారా మెరుగైన ఆరోగ్యం పొందుతారు. ఆరోగ్య బీమా తీసుకున్న ప్రతి వ్యక్తి కూడా రోగాల బారిన పడరు. అందువలన బీమా కంపెనీలకు ఎటువంటి నష్టాలు రావు. కేవలం అనారోగ్యం గా ఉన్నవారికి బీమా పథకాలు ఉపయోగపడతాయి. ఇంతేకాక కార్పొరేట్ హాస్పిటల్స్ వివిధ రోగాలకు అందిస్తున్న చికిత్సలకు కూడా నియంత్రణ పెట్టాలి. అత్యుత్తమైన చికిత్సలను తగు విధంగా అందించాలి.

ఒక రోగ చికిత్సకు ఒకే విధమైన ఫీజును అన్ని హాస్పిటల్‌లో ఉండేటట్టు చూడాలి. రోగం ఒక్కటే అయినా హాస్పిటల్ డాక్టర్ వేరు అయినంత మాత్రాన వివిధ రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అవసరం ఉన్నా, లేకున్నా రోగ నిర్ధారణ పరీక్షలు కార్పొరేట్ హాస్పిటల్స్ నిర్వహిస్తున్నాయి. దీనివలన ప్రజలు మానప్రాణాలు గాలిలో కలిసిపోతున్నవి.మరొక విషయం ఈ హాస్పిటల్ లో ఒకసారి వైద్యకోసం వెళ్ళినప్పుడు డాక్టరు మందులు ఆయా రోగాలను బట్టి వారం, నెల వరకు ఇతరత్రా రాస్తుంటారు కానీ ఆయా కార్పొరేట్ హాస్పిటల్స్ /వివిధ క్లినిక్‌ల స్థాయిని బట్టి ఒక వారం లేదా పది రోజుల్లో మరొకసారి ఉచితంగా వైద్యసేవలు పొందుటకు వీలు కల్పిస్తున్నారు. ఒక ప్రక్క నెల రెండు నెలల కోసం మందులు రాస్తూ వారం, పది రోజుల్లో వైద్య సహాయం ఉచితంగా పొందాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉంటున్నది.

డాక్టరు నిర్ధారించిన ప్రకారం మందులు వాడితేనే రోగం సంగతి తెలుస్తుంది కానీ వారం, పది రోజులలో మాత్రమే ఉచితంగా వైద్య సలహాలు పొందుటకు వీలు కల్పించడం కంటితుడుపు చర్య మాత్రమే. కార్పొరేట్ వైద్యశాలల్లో వారంలో ఒకసారి అందరికీ ఉచిత వైద్య సేవలు అందించాలి మరియు జనరిక్ మందుల దుకాణాలు కూడా ఏర్పాటుచేసి ఇందులో అన్ని రకముల మందులు, ఇతర వైద్య పరికరాలు కూడా ఉండేటట్లు చూడాలి. గమ్మత్తయిన విషయం.. ఏదైనా ఒక రోగానికి ఇంజక్షన్లు డాక్టర్లు నిర్ణయిస్తారు. ఈ ఇంజక్షన్లు తీసుకొవటానికి ప్రతి ఇంజక్షన్‌కు వంద రూపాయలు వివిధ వైద్యశాలలు వసూలు చేస్తున్నారు. అసలే చాలీచాలని పైసలతో వైద్య ఖర్చులు, డాక్టర్ల ఫీజులు భరించలేక సతమతమవుతున్న తరుణంలో ములిగే నక్కపై తాటి పండుపడ్డట్టు ఉన్నది ఈ వ్యవహారం ప్రజల సంక్షేమ ం, ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్ హాస్పిటల్ తరహాలో ప్రభుత్వ దవాఖానాలలో వైద్య సౌకర్యాలు విస్తృత స్థాయిలో కల్పించాలి. ఇంతేకాక కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అధిక ధరలను నియంత్రించుటకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటుచేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ధరలను నిర్ణయించాలి

డిఆర్‌ఆర్

## మహిళా వివక్షకు నిదర్శనం 'పింక్ ట్యాక్స్'

మనం అనేక రకాల పన్నులు లేదా ట్యాక్సుల గూర్చి వింటున్నాం, కొన్ని రకాల పన్నులను చెల్లిస్తున్నాం. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్, ఇన్‌కమ్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, కార్పొరేట్ ట్యాక్స్, కస్టమ్స్ ట్యాక్స్, ఎక్సైజ్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్ లాంటి అనేక రకాలైన పన్నులు లేదా ట్యాక్సుల గూర్చి విన్నాం. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళా వివక్షకు మరో ఉదాహరణగా 'పింక్ ట్యాక్స్' అనే మాట వింటున్నాం, నిత్య జీవితంలో దాని ప్రభావాన్ని అనుభవిస్తున్నాం. ఇదే కోవలోకి మరో విస్ఫోటన అంశం పింక్ టాక్స్ రూపంలో స్త్రీజాతిని వెంటాడుతున్నది.

**పింక్ ట్యాక్స్ అంటే ఏమిటి?:** ఇది కార్పొరేట్ లేదా వివిధ మహిళ వినియోగ వస్తు ఉత్పత్తిదారులు లేదా కంపెనీలు లేదా వ్యాపార వర్గాలు మహిళాదరణ నుంచి వసూలు చేసే అధిక ఆదాయ మార్గాలు.పురుష ఉత్పత్తులు/సర్వీసులతో పోల్చితే మహిళ ఉత్పత్తులు/సర్వీసులకు అధిక ధరలను విధించడాన్ని 'పింక్ ట్యాక్స్' అని నామకరణం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు పింక్ ట్యాక్స్ మాత్రమే మార్కెట్‌లో వేగంగా దావానలం వలె వ్యాపిస్తున్నది. ఉదాహరణలు: మహిళలు/బాలికల డ్రెస్ మెటీరియల్, పిల్లల బొమ్మలు (టాయిస్), ఆరోగ్య పరిరక్షణ ఉత్పత్తులు, మేకప్ కిట్స్, హెయిర్ సెలూన్ సేవలు లాంటి రంగాల్లో ధరలు పురుషులతో పోల్చితే మహిళలకు పింక్ ట్యాక్స్ రూపంలో 10 నుంచి 40 శాతం వరకు అధిక ధరలు ఉంటున్నాయి. పింక్ ట్యాక్స్ వివక్ష యూకె, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, ఇటలీ, యూఎస్ లాంటి పలు అభివృద్ధి చెందిన దేశాల్లో అధికంగా కనిపిస్తున్నది. లింగ వివక్షకు ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తున్న పింక్ ట్యాక్స్‌ను ప్రపంచ దేశాల ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి కూడా పిలుపు ఇచ్చే స్థాయికి చేరడం సమస్య గంభీరతను సూచిస్తున్నది. నేడు ప్రముఖ సామాజిక కార్యకర్త కిరణ్ మజుందార్ షా లాంటి మహిళలు పింక్ ట్యాక్స్ వసూళ్లకు వ్యతిరేకంగా గళమెత్తిడం ఆహ్వానించదగిన పరిణామంగా ప్రోత్సహిస్తూ, ఇలాంటి ఉద్యమాల్లో మనం కూడా పిడికిలి బిగిద్దాం, లింగ వివక్షను వ్యతిరేకిస్తూ, సమానత్వ సమాజాన్ని నిర్మించడానికి చేయూతను ఇద్దాం.

## లూపస్...వెరీ డేంజరస్

ఇంట్లోకి దొంగలు జొరబడకుండా కుక్కని పెంచుకుంటాం. కానీ అది మనల్నే దొంగగా పొరబడి దాడి చేస్తే? లూపస్ ను తేలికగా అర్థం చేసుకోవడానికి ఈ ఉదాహరణ అతికినట్టు సరిపోతుంది. మన రోగ నిరోధకశక్తి నిరంతరం శరీరాన్ని కనిపెట్టుకొని ఉంటుంది. సూక్ష్మ జీవులు వంటి హానికారకాలు లోపలికి ప్రవేశించినప్పుడు ఉత్తేజితమై యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ హానికారకాల మీద దాడిచేసి వాటిని నిర్వీర్యం చేస్తాయి. లేదా వాటిని నిర్మూలించమంటూ ఇతర కణాలకు సందేశాలు పంపుతాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక వ్యవస్థలో సమతుల్యం లోపించినప్పుడు మనల్ని రక్షించాల్సిన వ్యాధి నిరోధకత మన శరీరంపైన దాడి చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తుంటాయి. ఈ వ్యాధులను ఆటో ఇమ్యునల్ డిసీజెస్ అంటారు. వాటిలో ఒకటి లూపస్. ఈ వ్యాధినే సిస్టమిక్ లూపస్ ఎరిథమేటోసస్ అని కూడా అంటారు. సినీ నటి సమంతకు సోకిన మయొసైటిస్ కూడా లూపస్ మాదిరి ఆటో ఇమ్యునల్ వ్యాధి కావడం గమనార్హం.

ప్రతి వెయ్యిమందిలో ఒకరికి ఈ వ్యాధి వస్తుంది. ఇది ఆఫ్రికన్, అమెరికన్స్‌తో పాటు ఆసియా వాసుల్లో ఎక్కువ. ఈ వ్యాధి మహిళల్లోనే ఎక్కువగా వస్తుంది అంటే వ్యాధిగ్రస్తుల్లో మహిళల పురుషుల నిష్పత్తి 9:1గా ఉంటుంది. ఇది 15 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు వారిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. చిన్న పిల్లలు, వృద్ధులకు కూడా వ్యాధి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కనీసం 50లక్షల మంది లూపస్‌తో బాధపడుతున్నారని అధ్యయనాలు అంచనా వేస్తున్నాయి.

లూపస్ వ్యాధిగ్రస్తుల్లో వ్యాధి నిర్ధారణకు, చికిత్సకు సుమారు మూడు ఏళ్ల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. మనదేశంలో ప్రజలకు వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం, రుమటాలజిస్ట్‌ల కొరతవల్ల వ్యాధి ముదిరాక మాత్రం చాలామంది వైద్యులను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. లూపస్ అంటే గ్రీకు భాషలో తోడేలు అని అర్థం. ఒకప్పుడు వైద్యం అందుబాటులోలేని సమయంలో వ్యాధిగ్రస్తుల ముఖం తోడేలును తలపించేది. కాబట్టి ఈ వ్యాధికి ఆ పేరు వచ్చింది.

వ్యాధిబారిన పడిన వారిలో ప్రాథమికంగా ముఖం మీద సీతాకోకచిలుక ఆకృతితో ముక్కుకు ఇరువైపులా ఎర్రటి మచ్చలు రావడం, నోట్లో పుండ్లు పడటం, కీళ్ల నొప్పులు, వాపులు, విపరీతమైన అలసట, జ్వరం వస్తూ, తగ్గుతూ ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి నిర్ధారణ కాకుండా చికిత్స ఆలస్యం అయితే క్రమేణా ఈ వ్యాధి శరీరంలోని ఇతర అవయవాలకు వ్యాపించే అవకాశం ఉంది. జన్యువులు, పరిసరాలు, హార్మోన్లు వంటి అంశాలు ఈ వ్యాధికి కారణం అవుతుంటాయి. ఒక్కోసారి సూర్యరశ్మి అధికంగా సోకడం వల్ల వైరస్, బాక్టీరియాల వల్ల కూడా లూపస్ వ్యాధి తీవ్రతరం కావచ్చు.

ఆధునిక చికిత్సతో లూపస్ వ్యాధిగ్రస్తులు సరైన సమయంలో మందులు మొదలుపెడితే వారు పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుంది. రుమటాలజిస్ట్ ల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులు వాడిలి.ఇది ఎంత మాత్రం అంటువ్యాధి కాదు. ఒకరి నుంచి మరొకరికి సోకదు. కాబట్టి ఈ జబ్బు ఉన్న వారితో సన్నిహితంగా మెలగడం వల్ల, సహజీవనం చేయడం వల్ల ఈ వ్యాధి సోకదు. లూపస్ వ్యాధిని గుర్తించడం రుమటాలజిస్ట్ లకు ఒక సవాల్ లాంటిది. వీరు రోగిని క్షుణ్ణంగా పరిశీలించి వ్యాధి నిర్ధారణ కోసం ఏఎన్ఏ వంటి కొన్ని రక్త పరీక్షలు చేస్తారు. జబ్బు తీవ్రతను తెలుసుకోవడానికి యాం టి డిఎన్ఏ వంటి మరికొన్ని రక్తపరీక్షలు కూడా చేయాల్సి ఉంటుంది. అలాగే లూపస్ ప్రభావం ఏ అవయవం మీద పడుతుందో తెలుసుకోవడానికి మరికొన్ని పరీక్షలు చేయాల్సిన అవసరం ఉంటుంది.

గత సంవత్సరం, ప్రపంచ లూపస్ డే యొక్క థీమ్ 'మేక్ లూపస్ విజిబుల్' ఇది లూపస్ నిర్ధారణ, దాని మానసిక, సామాజిక, ఆర్థిక పరిణామాల గురించి ప్రజలకు అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది. అదనంగా లూపస్‌ను అంతర్జాతీయ ఆరోగ్య ప్రాధాన్యతలలో ఒకటిగా పరిగణించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థను కోరడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాయి.

(మే 10 ప్రపంచ లూపస్ వ్యాధి దినోత్సవం)

సుధాకర్. ఎవి
9000674747

## సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రావులపెంట, ఉట్లపల్లి మాజీ సర్పంచ్‌లు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డిలు జానారెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం పార్టీ నిర్మాణంలో భాగస్వాములమవుతామన్నారు. డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్‌కె జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్‌ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మిని సిపిఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్‌గా ఏఐటియుసిలో చు రుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచుకుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది.

## కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

**ప్రజాపక్షం/గద్వాల్:** గత నెల రోజులుగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ గూటికి భారీగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో చేరుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం మానవపాడు మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డితో పాటు అనుచరులు రాముడు, మద్దిలేటి, సోమన్న, బుడ్డన్నలో కలసి కార్యకర్తలు అలాగే బూడిదపాడు గ్రామం నుండి జయరాముడు, రిటైర్డ్ విఆర్‌వి రాముడు,తో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఎంపి ఎన్నికల కొద్ది రోజులు ఉం డడంతో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సియం రేవంత్ రెడ్డి సమక్ష్యంలో 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు.

# మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు
గన్నా చంద్రశేఖర్

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** దేశంలో మతతత్వ రా జకీయాలకు బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాలనలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదన్నారు. ప్రజాసంపదను, జాతీ య సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పగించడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీలేదన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేలా బిజెపి ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించిందన్నారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు దేశంలో క్రియాశీలక రంగాలను అప్పగించడంలో ఆంత ర్యం ప్రజలకు అర్థమైందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కూటమికి బుద్ధిచెప్పి ఇండియా కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘు వీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించేలా కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అ ప్పయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ స భ్యులు మండవ వెంకటేశ్వర్లు, గుం డు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నంద్యాలరాంరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు అంబటి వెంకటరెడ్డి, పంగ గో విందు, షేక్ నబీ, దైద యే సుపాదం, మాతంగి ప్రకాశం,కొమ్ము కృష్ణయ్య, ప్రేమానందం, బంధు రామయ్య, రాంబాబు, అంబటి గోవిందరెడ్డి, కర్నె సైదిరెడ్డి, మెండె వెంకన్న, సంజీవరెడ్డి, తాళ్ల తిరుపతయ్య, మచ్చ వీరస్వామి, నందిపాటి కాశయ్య పాల్గొన్నారు.



## కోమారి సుగుణమ్మకు నివాళి

కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన కుమారి సుగుణమ్మ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె షాబీర్ పాషా సిపిఐ మండల నాయకులతో వచ్చి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుగుణమ్మ కుమారులు అప్పారావు, కృష్ణ, నర్సింహులకు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ ,తాళ్ల వెంకటేశ్వర్లు, మండల నాయకులు భాగం కృష్ణ, మండే నాగేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, బాలు లక్ష్మి , నారాయణ, వీర్ల దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, దండు సురేష్, మండే వీర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/చింతపల్లి :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కార్యదర్శి వట్టికోటి శ్రీకాంత్ రోడ్డు ప్రమాదానికి గురయి బుధవారం మృతి చెందాడు. గురువారం మండల కేంద్రంలో శ్రీకాంత్ స్వగ్రామంలో ఎఐఎస్‌ఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా నర్సింహరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్‌లతో పాటు విద్యార్థి సమాఖ్య నాయకులు, సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకాంత్ మృతదేహంపై ఎర్రజెండాను కప్పి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీకాంత్ అమర్ రహేహై అంటూ నినదించారు. అనంతరం శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూబూతిని తెలిపి, ఆర్థిక సాయం అందించారు. నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ చిన్న తనం నుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడయి ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్, హైదరాబాద్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, ఉజ్జిని యుగెందర్‌రావ్, సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ఎండి మైనొద్దీన్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, మురళీకృష్ణ, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్,ఎఐటియుసి నాయకులురామస్వామి, వెంకటేష్,చెల్లం పాండురంగారావ్, సిపిఐ నాయకులు లక్ష్మ య్య, శేఖరాచారి, శంకర్, ప్రే మ్ కుమార్,అర్జున్,వినయ్,శైలజ, శంశుద్దీన్, సాయి, శివ, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కే కార్మిక సంఘాల మద్దతు

**ప్రజాపక్షం/తిమ్మాపూర్:** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు కార్మిక సంఘాల పూర్తి మద్దతు ఉందని తిమ్మాపూర్ మండల సిపిఐ కార్యదర్శి బోయిని తిరుపతి పేర్కొన్నారు .తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్, సంగెపల్లి గ్రామాల్లో సిపిఐ ఆద్వర్యంలో హమాలీ కార్మికులను కలిసి మద్దతు తెలపాలని కోరారు. మండలంలోని కార్మిక సంఘాలు, హమాలీ, తాపీ, మిల్లర్, పెంయిటర్, ఎలక్ట్రీషియన్ సంఘాలను కలుసుకున్నారు. కార్మిక కర్షకులందరూ ఒకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తామని తిరుపతి పేర్కొన్నారు. 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గంగిపెల్లి శంకర్, సిపిఐ నాయకులు కొలిపాక రమేష్, కూన కొమురయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు కూన రమేష్, కూన శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.


**FORMAT C-2**

(For political party to publish in website,newspapers, TV)

**Declaration about criminal antecedents of candidates set up by the party**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party : **Independant**
Name of Election : **GENERAL ELECTION TO LOKSABHA-2024**
*Name of State/UT : **TELANGANA STATE**

| | | | 1 | 2 | 3 | 4 | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No | Name of Constituency | Name of candidate | (A)Pending criminal cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
| | | | Name of Court,case No. & status of the case(s) | Sections of the Acts concerned & brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
| | 12-Nagar kurnool (SC) | Karne Shireesha | 197/2022 | 505(2) | N.A | N.A | N.A |


# ప్రజలందరూ ఇండియా కూటమివైపే

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు
యల్లావుల రాములు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** దేశ ప్రజలందరూ ఇండియా కూటమివైపే ఉన్నారని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. గురువారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో సిపిఐ గ్రామశాఖ సమావేశం చింతకాయల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతతత్వ కుట్ర పూరిత రాజకీయాలకు పూనుకుంటుందన్నారు. ప్రతిపక్ష నాయకులు, పార్టీలపై కేంద్ర ప్రభుత్వ సంస్థల చేత దాడులు చేయిస్తూ ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తుందన్నారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర కౌలుదారుల సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కారింగుల లింగయ్య పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించి
# లౌకికవాద కాంగ్రెస్‌ను గెలిపించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు దేశంలో మతోన్మాద బిజెపిని ఓడించాలని లౌకికవాద కాంగ్రెస్‌ను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపునకు గురువారం పట్టణంలోని 23, 24, 25 వార్డులలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత దేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో లేరని, సంపన్నవర్గాలకే పెద్దపీట వేసి బ్యాంకు ఎగవేతదారులకు బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని విమర్శించారు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేద ప్రజల శ్రమను, దోపిడిని వారికి ధారదత్తం చేస్తున్న బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి దేశంలో ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, సిపిఐ నాయకులు శ్రీనివాస్, షేక్ జానీ, మోషన్, సట్టు పార్వతి, అంజి, కాంగ్రెస్ నాయకులు గురుమూర్తి పాల్గొన్నారు.

# చామల కిరణ్‌కుమార్ విజయానికి కృషి

జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆయన గురువారం మోటకొండూరు మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యంతో కలిసి మండల కేంద్రంతో పాటు సికిందర్ నగర్, కాటేపల్లి, నాంచార్ పేట, కదిరేనిగూడెం,ముత్తిరెడ్డిగూడెం, చాడా,కొండాపురం గ్రామాల్లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు,గ్రామ శాఖల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో చామలకిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ముస్కు పెంటా రెడ్డి, ఆలేటి బాలరాజు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ, మండల కార్యవర్గ సభ్యులు పశువుల నర్సింహ, పైల రాం రెడ్డి ,మచ్చ సూర్యనారాయణ, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బీరకాయల మధు ,మహిళా సంఘం నాయకురాలు మంచాల పద్మ ,బండి అనసూయ ,దుశెట్టి అండాలు ,ఎండిఈ సుబ్బి, గంగాధర్, రాజయ్య ,అంబాల భాష, సోప్పరి సోములు ,మంచాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

## నేడు నకిరేకల్‌కు సిఎం రాక



**ప్రజాపక్షం/చిట్యాల:** ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే జన జాతర సభకు సిఎం రేవంత్‌రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు హాజరుకానున్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేటి సాయంత్రం స్థానిక మినీ స్టేడియంలో సాయంత్రం 4 గంటలకు సభను ఏర్పాటు చేశారు. సభా ఏర్పాట్లను గురువారం రోజున శాసనసభ్యులు వేముల వీరేశం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి, ఖర్గేలతో పాటుగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల పార్టీ ఇన్‌ఛార్జి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిలు హాజరు కానున్నారని తెలియజేశారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు జన జాతర సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని వీరేశం కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మ్యానిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


**Format C-1**

(For Candidate to Publish in Newspapers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WIP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS. Union of India & Anr.)

Name and address of Candidate : **CHAMALA KIRAN KUMAR REDDY S/o.Chamala Vasudeva Reddy, Address: H.No.5-40, Balishettigudem, Parvulagudem, Shaligouraram Village & Mandal, Nagonda District. Telangana.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**
Name of Election : **General Election House of People (Lok Saba)-2024**
Name of the Constituency : **Bhuvanagiri Parliamentary Constituency**

**I, CHAMALA KIRAN KUMAR REDDY**, a candidate for the above-mentioned election, declare for public inform ation the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| S.L No. | FIR No. with Name and address of Police Station Concerned | Case No. with Name of the Court | Sanction(s) of Concerned Acts/ Codes Involoved (give No. of the Section,e.g. Section ---of IPC etc. | Brief description of offence | Whether charges have been framed (mentioned YES or NO) | If Answer against (c) above is YES, then give the date on which charges were framed | Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (mentioned YES or NO) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 48/2022 in Shaligoura ram Police Station | CC 258/ 2022 JFCM, Nakrekal | U/s.143,341,506 R/w 149 IPC & Sec 8(b) National Highway Act-1956 | Being Participated in Dharna on National Highway | No | NOT APPLICABLE | No |
| 2 | 217/2023 Begum Bazar Police Station | CC 229/ 2023 Criminal Court, Nampally | U/s 171 (c) R/w 171 (F), 153,505 (1) (b) (c) IPC 21/ 76 CP Act, Sec 52 r/w 177 M.V. Act | Being Participated in Political Dharna at Gandhi Bhavan | No | NOT APPLICABLE | No |
| 3 | 207/2024 Adibhatla Police Station | Ibrahim patnam Court | U/s.447,427,506 r/w 34 IPC and 156 (3) Cr. PC | A Court referred case, filed by a third party of tress pass in a property dispute of 200 Sq.yds | No | NOT APPLICABLE | No |

(6) Cases of Conviction:
(i) I declare that i have not been convicted for any criminal offence. (Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE against alternative (ii) below

OR

(ii) I have been convicted for the offences mentioned below: NOT APPLICABLE
(If the candidate has been convicted, then tick this alternative and score off alternative (i) above, and give details in the Table below)

| S. No. | Case No. | Name of the Court | Sanction(s) of Acts/Codes Involved (give no. of the Section,e.g. Section... of IPC etc. |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- CHAMALA KIRAN KUMAR REDDY**

# విభజన హామీలు మరచిన బిజెపి

### చిత్తుగా ఓడిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపు



**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ అభివృద్ధి పట్టని బీజేపిని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కాజీపేటలోని మార్కెట్ ఏరియా,ఏఆర్ఆరఇ కాలనీ,వైఎస్సార్ కాలనీలలో ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై సీపీఐ నయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేఖించడంతో పాటు గడిచిన పదేళ్లలో తెలంగాణకు నిధులు ఇవ్వకుండా వివక్షత చూపిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ హాయాంలోని నాటి యూపిఎ ప్రభుత్వం పెట్టిన రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చని బీజేపికి తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. వామ పక్ష పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటితో గెలిపించాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి, నాయకులు వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్, రాసమల్ల దీనా,పూర్ణ చందర్, బి.రాజమణి, కొట్టె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ తేది పొడిగింపు



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10వ తేది వరకు పొడిగించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు. ఈ నెల 8వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదిని మే 10వ తేది వరకు పొడిగిస్తూ ఎన్నికల కమీషన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఆయన కోరారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో జారీ చేసిన 12,710 పోస్టల్ బ్యాలెట్లలో ఇప్పటి వరకు 9,544 బ్యాలెట్‌ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



**ప్రజాపక్షం/బెజ్జంకి :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వఛ్చందంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డి సూచించారు.గురువారం మండల పరిధిలోని లక్ష్మీ పూర్,తోటపల్లి,వీరాపూర్ గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంచి శాంతి భద్రతలకు విగాతం కలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి,పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో అధికారుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, అదనపు రిటర్నింగ్ అధికారిని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజలతో కలిసి సెక్టార్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలకు ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం వద్ద అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి ఐటిడిఏ ఏపిఓ చిత్రామిశ్రా, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, తహసీల్దార్లు విజయ్‌భాస్కర్, రవీందర్, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మహబూబాద్, డోర్నకల్ రిషిప్షన్ సెంటర్ల ఏర్పాట్లు, అలాగే మహబూబాబాద్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, 7 నియోజక వర్గాల ఇవియం స్ట్రాంగ్ రూంల పర్యవేక్షణ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్ లు పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూం, సిసి కెమెరాల పనితీరు, వాహనాల పార్కింగ్ తదితర విషయాలను సంబంధిత నోడల్ అదికారులని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ప్రస్తుతం వాతావరణ మార్పులు ఏవిధంగా ఉన్న అందుకు అనుకూలంగా ఉండాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఆర్డిఓ అలివేలు, జడ్పీ సీఈవో నర్మద, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిపిఓ డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఫిషరీస్ ఏడి సత్య నాగమణి, డిసిఓ, ఇఇ ఐడిసి, ఇఇలు, డిఇలు, ఏఇలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కెయు జెఎసి నాయకులు రాజునాయక్



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుడు, కేయూ విద్యార్థి జేఏసి నాయకులు గుగులోతు రాజు నాయక్ పోటీ చేస్తున్నారు. ఈ మేరకు వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ దాఖలు చేశారు. రాజు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిరక్షణతో పాటు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్రంలో ఉన్న విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన చట్టసభలలోతన గళం వినిపించడానికి తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. పదేళ్లుగా విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి తనవంతు కృషి చేసి నేడు వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ ముందుకు వస్తున్నానని, తనను ఆదరించాలని కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఎన్నికల నిర్వహణ'



**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు అధికారులు, రూట్ మొబైల్ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకమైనదని, అందులో భాగంగానే ఈ నెల 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించకోవడానికి గాను గురువారం రోజు జెడ్పి కార్యాలయం సంగారెడ్డి నందు జిల్లా పోలీసు అధికారులు ,రూట్ మొబైలు ఆధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ ముగియడానికి ముందు 72 ,48 గంటల పాటు పాటించవలసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి క్షుణ్ణంగా వివరించారు. హెచ్‌ఓపి ఎన్నికల ప్రశాతం నిర్వహణకు ఎస్‌ఓపి ( స్టాండెడ్ ఆపరేషన్ ప్లాన్) గురించి యస్. హెచ్, ఓలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, సూచించారు. రూట్ మోబైలు అధికారులు డిఆర్‌సి సెంటర్ నుండి ఈవీఎంలు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్‌కు వెళ్లే వరకు పోలింగ్ అనంతరం తిరిగి డిఆర్‌సీ సెంటర్‌కు చేరేవరకు ఎట్టి పరిస్థితులల్లోను ఈవీఎంలను వదలి వెళ్లరాదన్నారు. పోలింగ్ ముగియడానికి ముందు 48 గంటల పాటు వైన్ షాప్స్ ,లేట్ నైట్ దాబాలు, ముసివేయాలని ఆదేశించారు.

## పిఒ, ఎపిఒలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సెక్టార్ అధికారులు పిఓలు, ఏపిఓలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించు సెక్టార్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సెక్టార్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 12వ తేదీన ఎన్నికల విధులలో ఉన్న పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర సిబ్బంది ఉదయం 6 గంటల వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. నిర్దేశిత సమయానికి సిబ్బంది హాజరు కాకపోతే సెక్టార్ అధికారులదే బాధ్యత అని తెలిపారు.నియోజక వర్గం వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహణకు 1268 మంది ఉద్యోగులలో పాటు అదనంగా 20 శాతం మంది సిబ్బందిని నియమించామని తెలిపారు.ఎన్నికల విధులలో ఉన్న పి.ఓలు, ఏపిఓలు, ఓపిఓలు హెల్ప్ డెస్క్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల వివరాలను తెలుసుకోవచ్చనని తెలిపారు. పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు కేంద్రంలోకి రాగానే అటెండెన్స్ కౌంటర్ దగ్గర అటెండెన్స్ వేసుకుని కేటాయించిన సెక్టార్ దగ్గరికి వెళ్ళాలని సూచించారు. బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో 30 సెక్టార్లకు గాను 30 కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది వారి సెక్టార్ వద్దకు వచ్చి మరోసారి సెక్టార్ అధికారి వద్ద అటెండెన్స్ పొందాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ఆర్డిఓ మంగీలాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతోనే ఉన్నతస్థితి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ఉత్తమ ఫలితాలు విద్యార్థుల జీవితాల్లో ఉన్నత స్థాయిలో నిలుపుతాయని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే, గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ, గిరిజన, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన 20 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించిన సందర్భంగా వారిని కలెక్టర్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాను ఉత్తమంగా నిలిపారన్నారు. ఈ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కష్టపడితేనే ఈ మైలు రాయిని సాధించినట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు డిసెంబరు నెల నుంచి ప్రత్యేక తరగతులను నిర్వహించి ఈ ఫలితాలను సాధించారన్నారు. ఈ ఫలితాలు విద్యార్థుల జీవితాల్లో మైలురాయిగా నిలుస్తాయన్నారు. ఉన్నత చదువులకు, జీవితంలో స్థిరపడేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కాగా హసన్‌పర్తికి చెందిన అశ్వినిత, స్వాతి, స్వాతిక 10 జీపీఏ సాధించగా అభినందించారు. అలాగే ప్రిన్సిపాల్ సుధాకృష్ణను ఆర్‌సీఓ విద్యారాణిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ హై, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపే లక్ష్యంగా కృషి

### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఇప్పగూడెంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగపురం ఇందిరతో కలిసి ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చకపోగా ఇపుడు ఓట్లు అడుగుతున్న బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు. ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఆశీర్వదించి బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టారన్నారు. వర్ధన్నపేటలో చెల్లని రూపాయి వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఎలా చెల్లుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు స్పందించి నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయన్నారు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇళ్లు, పదవులు, ప్రభుత్వ పథకాలు, ఇతర పనుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపీగా డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కడియం కావ్యను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో తగ్గిన విద్యుత్ డిమాండు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** గత మూడు నాలుగు రోజుల కిందట కురిసిన వర్షాలతో వాతావరణం చల్లబడింది. ఎండల కారణంగా 46 డిగ్రీల వరకు ఉన్న ఉష్ణోగ్రత కాస్త తగ్గడం... ఇటు సాయంత్రం అయితే చాలు చిరుజల్లులు కురుస్తుండడంతో చల్లదనం వచ్చేసింది. ఫలితం గా ఏసిలు, కూలర్లకు తాత్కాలికంగా విరామం చెబుతుండడంతో అటు విద్యుత్ డిమాండ్ కూడా తగ్గుతూ వస్తోంది. నిజానికి ఈ ఎండలు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయని భావిస్తున్న క్రమంలో చిరుజల్లులు ఉపశమనం కల్పించినట్లేనని అం టున్నారు. ఎండల కారణంగా మొన్నటి వరకు రాష్ట్రస్థాయిలో 15,623 మెగావాట్లు కాగా, ఇటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ 4 వేల మెగావాట్లు దాటుతూ కొత్త రికార్డులను నమోదు చేసుకుంటూ వచ్చింది. 2023 ఏడాది మార్చి 30న కూడారాష్ట్రంలోగరిష్ట విద్యుత్ డిమాండ్ 13,966 మెగావాట్లు కాగా 274.42 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. వర్షాల కారణంగా రాష్ట్ర డిమాండ్ భారీగా తగ్గింది.

# ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

### మెదక్ ఎంఎల్ఎ మైనంపల్లి రోహిత్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తుందని, వంద రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రమైన పాపన్నపేటలో కార్నర్ షో నిర్వహించారు. ఈ కార్నర్ షోకు మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. పాపన్న పేట నేతాజీ చౌరస్తాలో కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో 5 గ్యారంటీలను నెరవేర్చిందన్నారు. 15 ఆగస్టు నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. మంబోజిపల్లి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం కమిటీ వేసిందని అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయకుడు నీలం మధుకు పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు.ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రబాకర్ రెడ్డి, ముందుల శాఖ అధ్యక్షులు గోవింద్ నాయక్, సుప్రబాత్ రావు, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, మాజీ ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింలు గుప్తా, నిఠలాక్ష్యప్ప, ఎంపీటీసీ శ్రీనివాస్, రమేష్, నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## మూడు రోజులు మద్యం అమ్మకాలు బంద్

### ఆదేశాలు జారీ చేసిన సిపి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రేపట్టి నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 13న పోలింగ్ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. వైన్‌షాప్‌లు, పబ్‌లు, బార్‌లు, హోటల్స్‌కు ఈ ఆదేశాలు వర్తిస్తాయని కమిషనర్ తెలిపారు.

## 'శ్యామ్ పిట్రోడాను దేశ బహిష్కరణ చేయాలి'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత్ పై విషపూరిత వాఖ్యలు చేసిన శ్యామ్ పిట్రోడా ను దేశం నుండి బహిష్కరించాలని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మ ణ్ అన్నారు. శ్యామ్ పిట్రోడా వాఖ్యలు జాత్యహంకారానికి నిదర్శమన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్యామ్ పిట్రోడా వాఖ్యలను కాంగ్రెస్ తరుపున రాహుల్, సోనియా, ప్రియాంకా గాంధీ ఖండించక పోవడం దేశం పట్ల వారికున్న గౌరవం ఏంటో తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు శ్యామ్ పిట్రోడా ప్రజలు ముందు పెట్టాడని, ఆయన రాజీనామా కేవలం ఒక డ్రామా, అది కేవలం నష్ట నివారణ చర్య మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి, దేశాన్ని కులం భాష పేరుతో విభజన చేయాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు.

# ప్రజాక్షేత్రంలో గొంతెత్తని వారిని ఓడిద్దాం



### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధిరెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోరుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22,27 వార్డులలో సిపిఐ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్‌సారధిరెడ్డి మాట్లాడుతూ మానుకోట అభివృద్ధికి ఏనాడు నిధులు కేటాయించని,గతంలో సీతారాంనాయక్ నేడు మాలోత్ కవితలను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కోసం పార్లమెంటులో ప్రజాక్షేత్రంలో ఏనాడు గొంతెత్తని సీతారాంనాయక్, మాలోత్ కవితలకు ఎం దుకు ఓటెయ్యాలన్నారు. మానుకోట మున్సిపాలిటీకి నిధులు కేటాయించని గత ప్రస్తుత ఎంపీలైనా సీతారాం నాయక్ మాలోత్ కవితలను మానుకోట ప్రజలు ఓడించాలనికోరారు. పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, మహమూద్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మేక వెంకటేష్, హర్షవర్ధన్, దుర్గాప్రసాద్, శ్యాంప్రసాద్, వికాస్, యాక్యా నాయక్, రమేష్ హనుమ, వెంకటమ్మపాల్గొన్నారు.


**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

**Name and address of candidate : ANJAIAH VIRIGINENI**
H.No. 3-182, Main Road,
Nidmanoor. Pin: 508278

**Name of politicalparty : BAHUJAN SAMAJ PARTY**

**Name of Election : Lok Sabha General Election 2024**

**Name of Constituency : 13-NALGONDA**

**I, ANJAIAH VIRIGINENI,** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief descriptionof offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Nidmanoor, | CC 783/ 2021 | Pending | Section 143, 149, 353, 427 of IPC & Section 3 of the Prevention of Damage to Public Property Act (Unlawful assembly & wrongfully entered in Tehsildar office) |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా యొక్క క్లయింటు అయిన **మెటికల ఈశ్వరరావు, తండ్రి కృష్ణయ్య,** నివాసం: దుర్గాపురం, జగ్గయ్యపేట గ్రా॥ & మం॥, ఎన్.టి.ఆర్.జిల్లా గారి నుండి సంజాయిషీ పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని విక్రయ రిజిస్ట్రార్ దస్తావేజు నెం. 1264/2023 ద్వారా **కంచర్ల నాగమణి, భర్త శ్రీను** గారి నుండి కొనుగోలు చేసి ఆనాటి నుండి తమ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు కలిగి వున్నాడు. ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెంబరు 1264/2023ను మేళ్ళచెర్వు నుండి చింతలపాలెం వెళ్లే మార్గంలో పోయినది. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్‌ను ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజును నా క్లయింటు అయిన **మెటికల ఈశ్వరరావు** గారు ఏదైనా బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గానీ, లీజు గాని ఏ విధమైన తాకట్టు గాని, కుదువ పెట్టడం గాని చేసియుండలేదు. ఇట్టి ఆస్తిని తనఖాయుంచి నా క్లయింటు చోళ మండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ లేదా ఇతర ఫైనాన్సు కంపెనీల నుంచి లోను తీసుకోదలచినారు. ఇట్టి దస్తావేజుల ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించి యున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆధార పత్రాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి వారం (7) రోజులలో తెలుపుకొనగలరు. దరిమిలా వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏ విధముగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేవలసిన చిరునామా. **షెడ్యూలు ఆస్తి :** నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్ గారి అజ్మాయిషీకి లోనై యుండి శ్రీ హుజూర్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ గారి కార్యాలయాధికార పరిధిలో గల చింతలపాలెం రెవిన్యూ మరియు చింతలపాలెం గ్రామ పంచాయతీ రికార్డు నందు నమోదు అయి వుండి గ్రౌండ్ ఫ్లోర్, ఆర్.సి.సి. రూఫ్‌తో తత్సంబంధ పడియుండి ఖాళీ స్థలంతో కూడియున్న నివేశనపు ఇల్లు, సర్వే నెం. 297/అ3, బ్లాక్ నెం.5, గ్రామపంచాయతీ అసెస్మెంట్ నెం. 1508, ఇంటి నెంబరు 5-146 ఇబి, విస్తీర్ణం 242 మింజుమిలే విక్రయ విస్తీర్ణం 181.1/2 చ॥ గల (అక్షరాల నూట ఎనభై ఒక్కటిన్నర చదరపు గజములు) 152.46 చ॥ మీ॥ లకు హద్దులు: **ఉత్తరం :** కంచర్ల నాగమణి గారి స్థలం, **దక్షిణం :** ఎం.డి.అబ్బాస్ గారి ఇల్లు, **తూర్పు :** అంబటిచిన వెంకులు, కాశయ్య గార్ల స్థలములు, **పడమర :** చింతలపాలెం - జగ్గయ్యపేట వెళ్లు ఆర్ & బి రోడ్డు

నం/- నాగబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
ఇం.నెం. 3-199/1/సి, పబ్లిక్ క్లబ్ ఎదురుగా, నయానగర్, కోదాడ-508206.
సూర్యాపేట జిల్లా, సెల్ నెం. 98482 56389

## కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఐ ప్రచారం



**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆద్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా సిపిఐ నాయకులు ప్రచారం చేశారు. కేశవపట్నం మెయిన్ రోడ్, గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ముద్రించిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాగర్, కన్నం సదానందం, తాడివేని రవి, వెంకటస్వామి, రామస్వామి, తిరుపతి, మేకల రవి, పరమేష్ తదితరులున్నారు.

## ఎన్నికల తనిఖీల్లో రూ. 8.56 లక్షలు స్వాధీనం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల సంధర్భంగా ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్‌లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని రూ.8,56,300 నగదును పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని కాపువాడ చౌరస్తా వద్ద తనిఖీల్లో కరీంనగర్ బహదూర్ ఖాన్ పేటకు చెందిన టి. సంజీవ్ వద్ద నుంచి రూ.3,76,300 స్వాధీన పరుచుకున్నారు. నాఖా చౌరస్తా వద్ద తనిఖీల్లో కరీంనగర్ కిసాన్ నగర్‌కు చెందిన జె.రమేష్ వద్ద రూ.2,05,000లు, కోర్టు చౌరస్తా వద్ద విద్యానగర్‌కు చెందిన పాలోజు నందం వద్ద రూ.1.75,000, వావిలాలపల్లికి చెందిన జె.శ్రీనివాస్ వద్ద రూ.1,00,000ల నగదును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని త్రీ టౌన్ ఇన్స్‌పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## ప్రజాసంక్షేమం విస్మరించిన బిజెపి, బిఆర్ఎస్

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి :** పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా పాలన పేరి గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించగా జూన్ మాసం నుంచి గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు, కొత్తపెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గ్రామ సభల ఎంపిక ద్వారా ఇళ్లను కట్టిస్తామని, ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, పార్టీ పక్షాన ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచిన వెలిచాల రాజేందర్‌రావుకు ఒట్టేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులం మతాల పేరిట యువతను రెచ్చగొట్టడం తప్ప ఎంపి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు. మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ ఛైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు మునిగాల చందు గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల రాజేందర్, నిజానపురం చందు, కొత్తూరు మహేష్, కనుమల్ల శేఖర్, తోడేటి విద్యాసాగర్, గోస్కుల కొమురెల్లి, అఖిల్, వేణు, గొల్ల సంపత్, బండారి ఆంజనేయులు, మణిశంకర్ రెడ్డి, మల్లేశ్వరి, వల్లాల కృష్ణ హరి, చిలమల్ల స్వప్న తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన స్కూళ్లలో మరమ్మతు పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పై జిల్లాలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ ఈఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి గురువారం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన స్కూళ్లలో విద్యుత్ సరఫరాలో లోపాలు సరిచేయాలని, ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకు వద్ద ట్యాబులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కూలర్ ఏర్పాటు చేయాలి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు కూలర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాలు నీటి వసతి, టెంటు, ఎన్నికల సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ మేరకు బడ్జెట్ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. అధికారులు పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి ఖీమ్యా నాయక్, జెడ్పి సీఈ ఓ ఉమారాణి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఈవో రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని రైస్ మిల్లులకు సరఫరా చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,63,069 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, వీటిలో 1,61,539 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల ధాన్యం, రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్సే

### మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/జైనూర్/కాగజ్ నగర్ రూరల్ :** ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క అన్నారు. గురువారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట, భూసిమెట్ట, డబోలి, గారెన్ గూడా, గౌరీ కోలామ్ గూడా, గౌరీగొండ్ గూడా, పొలాసా, సిర్పూర్‌యు మండలంలోని పంగ్డి గ్రామాల్లో జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖీద్ అహేమద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సుగుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత ప్రజలదని, పనిచేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపులో పాలు పంచుకోవాలని సూచించారు. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆరోపించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి నిరుపేద, ఆదివాసి బిడ్డ ఆత్రం సుగుణను ఎంపిగా గెలిపించుకుంటే సుస్థిర పాలనతో పాటు, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజాపాలన కొనసాగడం సులభం అవుతుందని చెప్పారు. ఉజ్వలమైన దేశ భవిష్యత్తు కొరకు, దేశ అభ్యున్నతి కొరకు త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశానికి అందించడమే లక్ష్యంగా హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని, కేంద్రంలో కేంద్రం ప్రభుత్వం ఏర్పడితే కూలీలకు రోజుకు 400 రూపాయలు చెల్లించటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు కుడ్మేత విశ్వనాథ్, పార్టీ మండల అధ్యక్షుడు ముఖీద్ అహేమద్, కోఅప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, బ్లాక్ అధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్, జిల్లా నాయకులు డుక్రే సుభాష్, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మండల ముఖ్య నాయకులు అహేమద్ ఖాన్, సయ్యద్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం**

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. నిరుపేద ఆదివాసీ మహిళకు అవకాశం ఇస్తే అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ కూలీలను కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీని రూ.400కు పెంచుతామని అన్నారు. త్యాగల పార్టీ కాంగ్రెస్‌తో మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరాడుతుందన్నారు. ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఆత్రం సుగుణను హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి చట్ట సభల్లోకి పంపాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే 5 న్యాయాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మాయ మాటలు చెపుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తంతో దోస్తీ కలిపిన గాండ్ల సమ్మయ్య

### పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి

**ప్రజాపక్షం / రామకృష్ణపూర్ :** బిఆర్ఎస్ క్యాతనపల్లి పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య బిఆర్ఎస్‌ను వీడి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్యకు చెన్నూర్ ఎంఎల్ఎ గడ్డం వినోద్ వెంకటస్వామి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాండ్ల సమ్మయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా (టి) బిఆర్ఎస్ లో వివిధ హోదాల్లో పని చేయడం జరిగిందని, ఇటీవల కాలంలో పార్టీలో నెలకొన్న పరిణామాలు, పరిస్థితుల వల్ల పార్టీని వీడడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయం నుండి బిఆర్ఎస్‌లో ఉండి, తెలంగాణ సాధనకు పోరాడిన నాయకుడు, స్థానికంగా ప్రజల్లో మంచి పేరు ఉన్న ఉద్యమకారుడు పార్టీ మారడంతో బిఆర్ఎస్ పూర్తిగా డీలా పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.



## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** సుదీర్ఘ రాజకీయ అనుభవ నేపథ్యం ఉండి, పారిశ్రామిక వేత్తగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించి, విజన్ ఉన్న నాయకులు గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ నుండి ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపిద్దామని, తద్వారా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా విప్ అడ్లూరి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో గురువారం మండలంలోని రాయపట్నం నుండి ధర్మపురి పట్టణం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పటేల్ గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో పెద్దపల్లిలో, ఇటు ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. బిజెపి కేవలం రాముడి పేరుతో ఓటు అడిగే పరిస్థితి ఉందని, ఇక వారిని సాగనంపే సమయం వచ్చిందన్నారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతైనా అవసరం ఉందన్నారు. ధర్మపురిలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేలా మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవిస్తానని కలిసికట్టుగా వంశీని గెలిపించాలని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్యకర్తలను కోరారు. వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ఎస్. దినేష్, శైలేందర్ రెడ్డి, సుభాష్(బుగ్గారం), నా యకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, జక్కు రవీందర్, సింహరాజు ప్రసాద్, రాం దేని మొగిలి, జె. సుముఖ్ పాల్గొన్నారు.

## ఎంపిగా రాజేందర్‌రావును గెలిపించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

**ప్రజాపక్షం/కోరుట్ల :** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటితో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు. గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెన్న సురేష్ మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరుస్తున్న కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు భారత కమ్యునిస్టు పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల సభ్యులు, కార్మికులు, రైతులు, శ్రమజీవులు, జిల్లాలో ఉన్న బీడి కార్మికులు, వలస కార్మికులు, చిన్న, సన్నకారు రైతులు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మోదీ పాలనలో బీడి కార్మికులకు, రైతులకు, గల్ఫ్ వలస కూలీలకు ఎలాంటి ప్రయోజనాలు జరిగాయో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చెప్పగలరా...? అని ప్రశ్నించారు. బిజెపి కరీంనగర్ నియోజకవర్గానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీతా లేని రాముని అయోధ్యలో ప్రతిష్ఠించి భార్యభర్తలు అయిన సీతారాములను విడదీసిన బిజెపికి ఓటు ఎందుకు వేయాలని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. హస్తం గుర్తుకు ఓటువేసి రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నవేని దశరథం, సోమ భూమయ్య, ముత్యాల మురళి, కర్నె భూమయ్య, కుమ్మరి ఇస్తారు, కొమురోజి శేఖర్, రాజేశ్వర్ రెడ్డి, సాకలి రాజం, కొండూరి రాజేష్, బొర్రన్న పాల్గొన్నారు.

## బకాయిలు తీర్చేవరకు నిద్రపోం

### కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల ప్రాంతం చేనేత కార్మికుల మణిహారమని, అలాంటి చేనేత రంగాన్ని గత బిఆర్ఎస్, బిజెపి పాలకులు విస్మరించి ఆ రంగాన్ని కష్టాల ఊబిలోకి నెట్టేసారని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశం కాంగ్రెస్ పార్టీ ప్రకాష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత కార్మికుల నుద్దేశించి రాజేందర్ రావు మాట్లాడుతూ చేనేత కార్మికుకు ఈ దుస్థితికి రావడానికి కారణం గత పాలకులేనని విమర్శించారు. ఒక్క సిరిసిల్ల చేనేత కార్మికులకే కాక యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పులను చేసి ప్రజల నెత్తిన గుదిబండ పెట్టారని విమర్శించారు. ఇంత కష్టకాలంలోనూ రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై తాను, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు కలిసి సిఎం, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, రాహుల్ చౌదరిలతో 15 రోజులుగా అనేకసార్లు మాట్లాడినట్టు తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తవ్వగానే నేత కార్మికుల బకాయిలు పూర్తిస్థాయిలో ఇప్పించే వరకు తాము నిద్రపోమని స్పష్టం చేశారు. పవర్ సబ్సిడీ విషయంలో కర్ణాటక ప్రభుత్వం వ్యవహరిస్తున్న 12 సబ్సిడీని ఇక్కడ కూడా అమలు చేస్తామని, ఇక్కడ చేనేత రంగం ఇబ్బందుల్లో ఉండటం అవసరమైతే పవర్ హాలిడే ప్రకటించి ఈ రంగాన్ని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనని ఎంపీగా గెలిపించాలని కోరారు.

## ఇందిరమ్మరాజ్యం రావాలంటే కాంగ్రెస్‌కు ఓటువేయాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గురువారం రోజున పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్, చీకురాయి, రాంపల్లి, ముత్తారం, గౌరెడ్డిపేట గ్రామాలల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మం త్రులతో పాటు ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నామన్నారని, ఈ పార్లమెంటు ఎన్నికలలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కదర్ల శ్రీనివాస్, బండారు రామ్మూర్తి, సందవెన రాజేందర్, కరెంగుల రమేష్, ఆర్కుతి సంతోష్, కొమ్ము శ్రీనివాస్, ఓదెలు శ్రీనివాస్, ఉనుకొండ శ్రీధర్ పటేల్, గుజ్జులా కుమార్, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది కాంగ్రెస్ సర్కారే

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**ప్రజాపక్షం/మంథని :** రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మంథని మండలం పోతారం, సిద్దపల్లి, అక్కెపల్లి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఆనాడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే ఉందన్నారు. ఈనాడు రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబుతోనే మంథని ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, మాజీ సర్పంచ్‌లు ఎడ్ల సత్యనారాయణ, జాగిరి స్వప్న సదానందం, నాయకులు పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, ఎరుకల ప్రవీణ్, కూర కోటేష్, మబ్బు శంకర్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బిఆర్ఎస్ నాయకులు దాసిపెల్లి రాజి రెడ్డి మాజీ ఆదర్శ రైతు, మేడగాని సతీష్ గౌడ్ మాజీ గౌడ సంఘము అధ్యక్షులు కన్నూరి కిరణ్, కన్నూరి సాగర్, ఇల్లందుల కిరణ్, కన్నూరి కిరణ్, ఇల్లందుల సతీష్, గోడిశెల సుధాకర్ వీరికి మంత్రి శ్రీధర్ బాబుకాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య ముత్తారం మండలం మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఎంపీటీసీ కన్నూరి విజయ నర్సింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

### బెల్లంపల్లి ఎంఎల్ఎ వినోద్



**ప్రజాపక్షం/ కాసిపేట :** కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని, చెప్పిందే చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితో అమలు చేస్తున్నారని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని బెల్లంపల్లి ఎంఎల్ఎ వినోద్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కాసిపేట 2 ఇంక్లైన్‌లో సిపిఐ, సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఎఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సబ్బంగ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రజాభిష్టం మేరకు పాలన సాగుతుందని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక పాలన సాగించిందని, కార్మికులు పోరాడి సాధించికున్న హక్కులను కాలరాసి పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే కుట్రలు పన్నుతుందన్నారు. మతోన్మాద శక్తులను దేశం నుండి తరిమివేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ నెల 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మేజారిటీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు, సిపిఐ, సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**అధికారంలోకి రాగానే కూలీలకు రూ. 400 పెంపు**

**బెల్లంపల్లి :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని బెల్లంపల్లి ఎంఎల్ఎ వినోద్ అన్నారు. గురువారం బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను, గ్రామ ప్రజలను కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 400 కూలీ పెంచుతుందని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం సాయంత్ర కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ,పోలింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 306, ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 309, ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 311, పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లాలో మొత్తం 926 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 149 సమస్యాత్మక, నక్సల్ ప్రభావిత, పల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ అదనపు పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్కో నమూనా పోలింగ్ కేంద్రం మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాలు చేయడం జరుగుతుందన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, త్రాగు నీరు, ఫ్యాన్లు, బెంచీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లతో కూడిన సమాచార పోస్టర్లు ఉంచనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదవుతున్నందున ఓటర్లకు అవగాహన పెంచడం కోసం స్వీప్ ఆధ్వర్యంలో 5కె రన్,కళాజాత వంటి అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,డిపిఆర్ఓ విష్ణువర్ధన్,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేకి మోదీ

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** కార్మిక వ్యతిరేక విధానాలతో దుష్పరిపాలన చేస్తున్న బిజెపి మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు దేశవ్యాప్తంగా కార్మికవర్గం సంసిద్ధమైందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బికెఎంయు) జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. మునిగాల బిక్షపతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కోట్లది మంది కూలీల పొట్ట కొట్టిన దుర్మార్గ పాలకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. సామాజిక న్యాయం కోసం, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం, బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ల రక్షణ కోసం మోడీ పాలనకు చరమగీతం పాడి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు బికెఎంయు కృషి చేస్తుందన్నారు. వరంగల్ లోక్‌సభ స్థానికి ఇండియా కూటమి పక్షాన పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మోజారిటీతో గెలిపించాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మునిగాల బిక్షపతి, అయిలయ్య, బొట్టు బిక్షపతి, కందుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## సంపన్నవర్గాలకే బిజెపి అందలం

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సంపన్న వర్గాలకు అందలం ఎక్కిస్తూ సామాన్య నిరుపేదలను అట్టడుగున తొక్కేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం క్యాతనపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ బలపరుస్తున్నా ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వనం సత్యనారాయణ, రాములు, రాజం, తోకల రాజన్న, జంగపల్లి సత్యనారాయణ, ఈరవేన రవీందర్, మామిడాల సత్యనారాయణ, గోవిందుల రమేష్, దేవయ్య పాల్గొన్నారు.

## మోదీ పాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసం

ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు



**ప్రజాపక్షం /లక్షెట్టిపేట్ :** కేంద్రంలో మోదీ పాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసానికి గురైందని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు విమర్శించారు. గురువారం లక్షెట్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టి దేశంలో నిరుద్యోగం పెంచుతున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు కృషి చేయాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో సిపిఐ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ అభర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ''మోదీ పాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసం'' బుక్లెట్ ను విడుదల చేసారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, పట్టణ కార్యదర్శి రాచర్ల రవికిరణ్, ఎఐటియుసి మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణా రెడ్డి, సిపిఐ నాయకులు అవునూరి వెంకటేష్, భాను చందర్, రాజన్న, సత్తన్న, అన్నం శేఖర్ పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్‌ప్రతినిధి :** బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, మోదీ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కార్మికలోకానికి పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణ చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రంగు లచ్చ గౌడ్, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు దివాకర్, జిల్లా కార్యదర్శి సింగం మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్యం మనుగడ

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/బెజ్జంకి :** ఇండియా కూటమి గెలిస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యు డు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామితో కలిసి గురువారం కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌ను గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రంలో రెండు పర్యాయాలు నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజాసంక్షేమాన్ని మరిచిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ప్రజలు సుఖసంతోషాలతో లేరని, సంపన్నవర్గాలకే పెద్దపీట వేసి బ్యాంకు ఎగవేతదారులకు కొమ్ముకాసిందని విమర్శించారు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు పేద ప్రజల శ్రమను ధారాదత్తం చేసిందన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగసంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటుసంస్థలకు లాభాలు చేకూర్చేలా వ్యవహరించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం మరిచి, ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చుపెట్టే యత్నం చేస్తూ బిజెపి మరోసారి అధికారం చేపట్టడానికి తీవ్రప్రయత్నాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించకుండా నియంత పాలనను కొనసాగించారన్నారు. అందుకు ఫలితం అనుభవిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఇండియా కూటమికి మద్దతు పలుకుతున్నారని అందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సంగెం మధు, బోనగిరి శ్రావణ్, ఎఐవైఎఫ్ మండల అధ్యక్షుడు దొంతరవేని మహేష్, న్యాలపట్ల రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్‌రెడ్డి, పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, శానగొండ శ్రావణ్, అక్కరవేని పోచయ్య, జెల్ల ప్రభాకర్, జలీని శ్రీనివాస్‌రెడ్డి, మానాల రవి, మెట్ల నాగరాజు, రొడ్డ లక్ష్మన్, మిడ్డె రవి, రొడ్డ వరుణ్, బోనగిరి విజయ్, పండుగ పర్శరాములు, కుంబం రాములు, భైరలచ్చయ్య, కనగండ్ల చంద్రయ్య, యాలల సదానందం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశసంపదను కార్పొరేట్లకు తాకట్టుపెట్టిన మోదీ

సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** దేశ సంపదను కార్పొరేట్లకు తాకట్టుపెట్టి, సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకోని మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మూడు నల్ల సాగు చట్టాలను తీసుకువచ్చి దేశంలో ఉన్నా రైతుల సంపదను దోచుకోవడానికి బిజెపి ప్రయత్నం చేస్తే దాన్ని తిప్పి కొట్టి లక్షలాది మంది రైతులు ఢిల్లీ పురవీధులలో ఒక సంవత్సర కాలం పాటు ఉద్యమాలు చేశారని, 750 మంది రైతులు బిజెపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, దేశానికి అన్నం పెట్టే రైతు చేతులనే తెగ నరికిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని కోరారు. రాజ్యాంగ మనుగడ, హక్కుల పరిరక్షణకు బిజెపిని ఓడించి, కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు జంగం అంజయ్య, నాగరాజు, చంద్రమౌళి, జోగుల మంజుల, లెంకల రాజు, లెంకల లక్ష్మణ్, జోగులయ కాంతాయ్య, రవి, జోగుల కార్తీక్, గంగాధరి దేవానందం, గజ్జల ప్రభాకర్, పర్మాల మల్లేశం, ప్రశాంత్, దార్ల తిరుపతి, రాజం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిజెపి, బిఆర్‌ఎస్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి :** మతతత్వ, కార్పొరేట్ విధానాలతో బిజెపి, అహంకార దోపిడీ విధానాలతో బిఆర్‌ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, ఖమ్మం జిల్లాలో ఆ పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితి లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతం గా ప్రచారం చేపట్టాలన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం లో కూనంనేని మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడం ఖాయమని, పార్లమెంటులో జిల్లా ప్రజావాణి వినిపించేందుకు రఘురాంరెడ్డిని గెలిపించాలని, అందుకోసం ప్రజాక్షేత్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ముత్యాల విశ్వనాథం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి పూర్ణచందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### కూనంనేని సమక్షంలో 130 కుటుంబాలు సిపిఐలో చేరిక



లక్ష్మీ దేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీకి చెందిన లగడపాటి రమేష్‌చంద్, తేలిక పుల్లయ్య, గంపల రవీందర్, సుజాతనగర్ మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ భీమ్లా, కొర్ర శ్రీను, బాబూలాల్, కొత్తగూడెం మున్సిపాలిటీ 28, 30వ వార్డులకు చెందిన దాసరి శ్రీను, జె.శ్రీనివాస్, తాడూరి రుక్మిణి, కోరి దేవి, సాగరపు వెంకటలక్ష్మి నేతృత్వంలో మూడు ప్రాంతాలకు చెందిన 130 కుటుంబాలు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా సమక్షంలో గురువారం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో సిపిఐలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుండి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జక్కుల రాములు, గెద్దా నగేష్, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయికుమార్, తాళ్ళ వెంకటేశ్వరరావు, యూసఫ్, బానోతు గోవిందు, బత్తుల నరేష్, నేరెళ్ళ రమేష్, రత్నకుమారి, భూక్యా శ్రీను, మంగియా తదితరులు పాల్గొన్నారు.

# సంగబత్తుల వెంకటరెడ్డి జీవితం యువతకు ఆదర్శం

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్‌రావు




**ప్రజాపక్షం/కూసుమంచి :** ఎన్నికష్టాలు వచ్చినా ఎర్రజెండాని వదలని ధైర్యశాలి సంఘభత్తుల వెంకటరెడ్డి జీవితం యువతకు ఆదర్శమని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత రావు కొనియాడారు. గురువారం కూసుమంచి మండలం గైగోలపల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు సంఘభత్తుల వెంకటరెడ్డి సంస్మరణ సభ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్ అధ్యక్షతన జరిగింది. సంఘ భక్తుల వెంకటరెడ్డి చిత్రపటానికి సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ తన చిరుప్రాయంలో 12 సంవత్సరాల వయసులో కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షతుడు అయిన నాటినుండి 97 సంవత్సరాల కాలంలో మరణించేంతవరకు సిపిఐని వదలకుండా పోరాడిన ధైర్యశాలి ధీరుడు సంఘభత్తుల వెంకటరెడ్డి అన్నారు. తాను విద్యార్థి సంఘంలో పని చేస్తున్న నాటినుండి మరణించే వరకు ఆయనను గమనిస్తూ వస్తున్నానని ఏనాడు ఎవరి మీద ఏ రకమైన విమర్శ కూడా ఆయన చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో పెద్ద పెద్ద నాయకులు వచ్చి వాళ్ళ పార్టీకి సపోర్టు చేయాలని అడిగిన పార్టీ నిర్ణయాన్ని తప్పలేమని సున్నితంగా చెప్పి తిరస్కరించేవారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ సంఘభక్తుల వెంకటరెడ్డి 1959వ సంవత్సరంలోనే ఆయన సర్పంచిగా ఎన్నికైన, సొసైటీ డైరెక్టర్‌గా పోటీ చేసి గెలిచిన విధానాన్ని పరిశీలిస్తే ప్రజలకు ఆయనకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ తనతోపాటు 1962లో సంఘ భత్తుల వెంకటరెడ్డి ఆరున్నర సంవత్సరాలు పాటు జైల్లో ఉన్నాడని, జైల్లో ఖైదీలతో పాటు అధికారులు కూడా ఆయనను మెచ్చుకునే వారన్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా ఆయన గ్రామంలో అడుగుపెట్టకుండా ఉండటానికి అప్పటి పెత్తందారులు ప్రయత్నం చేశారని, ప్రజల మద్దతుతో ఆయన గైగొల్లపల్లి గ్రామానికి వచ్చారన్నారు. దాదాపు 300 ఎకరాల బంజర భూములను పేద ప్రజలకు పంచడానికి ఆయన చేసిన పోరాటం మరవలేనిదన్నారు. 1975వ సంవత్సరంలో మరలా కుట్ర చేసి ఆయన్ని ఒక హత్య కేసులో ఇరికించి జైలుకు పంపించినా, జైల్లో ఉన్న సమయంలో ఇంటిని మొత్తం లూటీ చేసిన ఏమాత్రం భయపడటం కానీ బాధపడలేదన్నారు. జైలు నుండి విడుదలైన వెంకటరెడ్డిని చంపటానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి ఆయన కాపాడటానికి గైగల్లపల్లి గ్రామ ప్రజలు వంతులు వేసుకొని కాపలా ఉండి రక్షించారని ఆయన గుర్తు చేశారు. 1980వ సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెండవసారి 1500 పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారని ఆయన తెలియజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ఓర్పుకు సహనానికి ప్రతిరూపం వెంకటరెడ్డి అని కొనియాడారు. తాను యువజన సంఘ నాయకుడుగా ఉన్న సమయంలో వెంకటరెడ్డి తో పరిచయం ఏర్పడిందని ఆనాటి నుండి నేటి వరకు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నడుస్తున్నానన్నారు. గైగొల్లపల్లి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐని గెలిపిస్తేనే వెంకటరెడ్డికి నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు సింగు నరసింహారావు, అజ్మీర రామ్మూర్తి, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, కర్నాటి భాను ప్రసాద్, మెడకంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, ఉన్నం రంగారావు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లాకార్యదర్శి ఇటికల రామకృష్ణ, తాటి నిర్మల, బానోతు రామకోటి, చెరుకుపల్లి భాస్కర్, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, మారిశెట్టి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్రావు, సిపిఐఎం నాయకులు కోరట్ల పాపులు, సంఘ భత్తుల వెంకటరెడ్డి కుమారులు వినోధర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సిపిఐ కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, తేలు పిచ్చయ్య, భూక్యా శ్రీకాంత్, సుక్య నాయక్, జిల్లా శంకర్, జిల్లా సైదులు, జిల్లా నాగరాజు పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని ప్రోత్సహించే బిజెపి, ఎంఐఎంను ఓడించండి

ప్రజాస్వామ్యవాదులకు ఎఐవైఎఫ్ పిలుపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తున్న బిజెపి, ఎంఐఎంలను చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వలి ఉల్లా సమీర్ గెలుపును కాంక్షిస్తూ గోషామహల్, కోఠి, సుల్తాన్ బజార్, బడి చౌడి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నెర్లకంటి శ్రీకాంత్, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ సాగిస్తున్న ఎన్నికల ప్రచారం బాహాటంగానే మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతోందని, ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నిసిగ్గుగా ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. రాముడి ఆలయ అంశాన్ని ఎన్నికల అంశంగా మార్చి ఓట్లు అడగటం అప్రజాస్వామికమన్నారు. బిజెపి ఎన్నికల ప్రచారంలోనే కీలకమైన అంశంగా రామాలయం మారిపోయిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో కూడా ఎంఐఎం అధినేత మతఛాందస విధానాలను ప్రస్తావిస్తూ ఓట్లు దండుకోవాలనే దుర్మార్గపు పోకడలు అనుసరిస్తున్నారని, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించడమే వీరి ప్రధాన ధ్యేయమని వారు విమర్శించారు. అందుకే మే13న జరగనున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీల అభ్యర్థులను ఓటర్లు ఓడించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, మాజీద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి

( మొదటి పేజీ తరువాయి)

నిబంధన అని కూడా పేర్కొంది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పోలైన ఓట్ల శాతంలో తేడాలపై మంగళవారం నాడు కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ఇతర ప్రతిపక్ష నాయకులకు లేఖ రాశారు. ఇండియా కూటమి నాయకులు సమష్టిగా, ఐక్యంగా, ఒకే గొంతుతో ఈ అంశాన్ని లేవనెత్తాలని పేర్కొన్నారు. మొదటి రెండు దశ లోక్ సభ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని ఎన్నికల కమిషన్ ఏప్రిల్ 30న అధికారికంగా విడుదల చేసింది. మొదటి దశలో 66.14 శాతం, రెండవ దశలో 66.71 శాతం ఓట్లు పోలైనట్లు ఇసి లెక్కలు చెబుతున్నాయి.మంగళవారం జరిగిన మూడవ దశ పోలింగ్‌కు సంబంధించి ఇసి బుధవారం నాటికి ఇచ్చిన లెక్కల ప్రకారం 65.55 శాతం ఓటింగ్ నమోదైంది.

ఎన్నికల కమిషన్ సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రతి స్థానంలో మొత్తం ఓటర్ల సంఖ్యతో పాటు పోలైన ఓట్ల శాతం వివరాలు ఉన్నాయి. అయితే, ప్రతిపక్షం మాత్రం ఓటేసిన ప్రతి ఓటరు సంఖ్యను కూడా వెల్లడించాలని కోరుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర బిజెపి నాయకులు చేసిన ప్రసంగాలలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లు స్పష్టంగా ఉన్నదని ఎన్నికల సంఘానికి ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయి. వాటి ఆధారంగా , అలాగే బిజెపి చేసిన ఫిర్యాదుల ఆధారంగా ఎన్నికల కమిషన్ బిజెపి అధ్యక్షులు జె.పి.నడ్డా, మల్లిఖార్జున ఖర్గే (కాంగ్రెస్)లకు నోటీసు జారీ చేసిందని తెలిపారు.

## ముగ్గురు విద్యార్థులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వేసుకుని జీవిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం సమయంలో మున్నేటిలో చేపలు పడదామని తండ్రితో పాటు ఆయన కుమారులు లోకేష్ (14), హరీష్ (12) బయలుదేరారు. వీరి గుడిసె పక్కనే మరో గుడిసెలో నివసించే బానోత్ కళావతి కుమారుడు గణేష్ (14) కూడా వారితో వెళ్లారు.. మున్నేటికి చేరుకున్న తర్వాత చిరంజీవి చేపల వేటలో ఉండగా విద్యార్థులు ముగ్గురు ఈత కొడుతున్నారు. సమీపంలోనే సూర్యాపేట, దేవరపల్లి హైవే గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మున్నేటి పై వంతెన కోసం ఫిల్లర్లు నిర్మించేందుకు గోతులు తీశారు. లోతు ఉండదని తెలియని ముగ్గురు ఆవైపుకు వెళ్లి నీటిలో ఊపిరి ఆడక మృతిచెందారు. చిరంజీవి కుమారులు లోకేష్ భద్రాచలంలో చదువుతూ ఎనిమిదవ తరగతి పూర్తిచేయగా హరీష్ ఆరవ తరగతి పూర్తి చేశాడు. బానోత్ గణేష్ తనికెళ్ల గురుకులంలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. వీరి మృతి వార్త తెలిసిన వెంటనే మృతుల కుటుంబాల బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. రోదనల నడుమ మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**సిపిఐ నేతల పరామర్శ :** గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతిచెందిన పిల్లల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తిచేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతిచెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్‌కె జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్‌ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మిని సిపిఐ నేతలను చూసి బోరున విలపిం చారు. చిరంజీవి ఆటో డ్రైవర్‌గా ఎఐటియుసిలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబ మని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయకష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచు కుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది.



## ప్రధాని మోదీ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌తో జలాల మీద హక్కులు సాధించడం దుర్లభమన్నారు. రిజర్వేషన్ల తొలగింపును సమర్థించే ప్రసక్తేలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కొత్త కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలోనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఒక డిటెక్టివ్ స్టోరీ లాంటిదన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జగదీశ్ రెడ్డితో మీట్ ది ప్రెస్ నిర్వహించారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల నాయుడు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కెసిఆర్‌కు శక్తినిచ్చేలా రాష్ట్రంలో 16 ఎంపి స్థానాలల్లో బిఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఆరు గ్యారంటీల అమలులో సిఎం రేవంత్‌రెడ్డి మోసం బట్టబయలైందన్నారు. కాంగ్రెస్, బిజెపిలు బిఆర్‌ఎస్‌ను టార్గెట్ చేశారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి లబ్ది చేకూర్చేలా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని, శాసనసభ ఎన్నికలకు ముందే వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఆర్ ట్యాక్స్ రూపంలో ఢిల్లీకి డబ్బుల సంచులు పోతున్నాయని ఆరోపిస్తున్న ప్రధాని మోదీ, ఆ డబ్బులను ఎందుకు పట్టుకోవడం లేదని, సిబిఐ, ఈడి, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎందుకు ప్రయోగించడం లేదని, ఇంతకు మోదీ చెప్పింది అబద్ధమా? లేదా తెలిసే ఊరుకున్నారా? అని ప్రశ్నించారు. బడా బాయ్ , రాహుల్‌గాంధీ మధ్య చోటా భాయ్ మధ్యవర్తిత్వం వహిస్తున్నారా? అని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి బిఆర్‌ఎస్ చారిత్రాత్మక అవసరమని, కెసిఆర్‌ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ప్రజలకే ఉన్నదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు డబుల్ డిజిట్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ చేపట్టిన బస్ యాత్రలతో కాంగ్రెస్, బిజెపికి భయం పట్టుకున్నదన్నారు. కృష్ణా, గోదావరి జలాల తెలంగాణ రాష్ట్ర హక్కును బిఆర్‌ఎస్ మాత్రమే కాపాడుతుందన్నారు. రిజర్వేషన్ల తొలగింపును సమర్థించే ప్రసక్తే లేదని, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన రిజర్వేషన్లపై గత బిఆర్‌ఎస్ పాలనలో చేసిన శాసనసభ తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెత్త మాటలు మాట్లాడుతున్నారని, ఆయనొక పరాన్నజీవి అని మండిపడ్డారు. తన ఆస్తులతో పాటు కోమటిరెడ్డి ఆస్తులపైన కూడా విచారణ చేసుకోవచ్చని, ఎవరు ఏమిటో ఎవరి నేపథ్యంలో ఏమిటో తేలిపోతుందన్నారు.

### పోలీసులే లీకులిస్తున్నారు...

ఫోన్ ట్యాపింగ్ కొత్త కాదని, 20 ఏళ్ల నుండి వింటున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. భార్యభర్తల సంభాషణలు విన్నారనడం తప్పు అని, దీనికి సంబంధించి ఎవరైనా ఫిర్యాదు చేశారా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఒక చెత్త అని, ఈ కేసులో పోలీసులు కావాలనే లీకులను వదులుతున్నారని, ఒక రూములో కూర్చొని డిటెక్టివ్ స్టోరీని అల్లుతున్నారని మండిపడ్డారు. సిఎం స్థాయి వ్యక్తికి ఎవరు ఏం మాట్లాడారనే అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని వివరించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలు ఒప్పందం, ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలను ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. ఎన్నికల కు ముందు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చెయ్యలేకనే ట్యాపింగ్ కథనాలు వండి వారుస్తున్నారన్నారు.

### అధికారం ఎక్కడుంటే వారక్కడే..

కొందరు నాయకులు అధికారం ఎక్కడుంటే వారు అక్కడే ఉంటారని జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యనించారు. రంజిత్ రెడ్డి లాంటి వారినుద్దేశిస్తూ కొందరు నాయకులు అధికారం ఉన్న చోటనే ఉంటారన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రధాని మోదీ, సిఎం రేవంత్ రెడ్డిలను ఎన్నికల కమిషన్ వారిని శాశ్వతంగా బహిష్కరించాల్సి ఉంటుందని, కానీ అన్ని వ్యవస్థలూ మోదీ ఆధీనంలోనే ఉన్నాయని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## ఎంఎల్ఏ వీర్లపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



ప్రజాపక్షం/కేశంపేట : కేశంపేట మండలం సంగెం మాజీ సర్పంచ్ రేణుక జంగయ్య గురువారం ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్, మాజీ ఎంఎల్ఏ ప్రతాపరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం



ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీ బాల్ వేసవి శిక్షణా శిబిరం ఏర్పాటు చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ సాబేర్ అన్నారు. గురువారం విద్యార్థులతో వాలి బాల్ వేసవి శిబిరాన్ని మన ఊరు మన బడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహ్మద్ సాబేర్,సినియర్ నిర్వాహకులు గిరి, నరేశ్, సుధాకర్ మధుకర్ మహేశ్, అరుణ్, పాండు, సుమధుర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో మహిళలకు రక్షణ లేదు

అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ



ప్రజాపక్షం/హైదరాబాద్: దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ మహిళలను వంటింటికే పరిమితం చేయాలని ప్రయత్నాలు చేస్తుందని అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ విమర్శించారు. మోడీ పరివార్‌లో నేరస్తులే ఉన్నారని, ప్రజ్వల్ రేవన్న వేలాది మంది మహిళలను బలాత్కారం చేసి వారి వీడియోలను చిత్రీకరించడం సిగ్గుచేటు కాగా, ప్రజ్వల్ రేవన్న కోసం ఎన్నికల్లో ప్రధాని మోదీ ప్రచారం చేయడం మరింత దుర్మార్గమైన చర్య అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ఆమె అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న అల్కా లంబాను టిపిసిసి కార్యదర్శి కుంట్ల మంజులారెడ్డి గురువారం గాంధీభవన్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్కా లంబా మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పాంచ్ న్యాయ, పచ్చీస్ గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ కుటుంబానికి లోక్‌సభ సీటును బిజెపి ఇచ్చిందని, అటువంటి వారికి సీట్లు కేటాయించిన బిజెపి గురించి మహిళలు ఆలోచించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం ఉండాలంటే మహిళలకు రక్షణ కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్: ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ గురువారం నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఉత్తర్వులు ఈ నెల 13వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అమలులో ఉంటాయి.

## సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డి చేసిన అధివృద్ధి ఏమిటి ?: ముఠా గోపాల్



ప్రజాపక్షం/హైదరాబాద్ : పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధిలో సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో అగ్రగామిగా నిలిపామని ముషీరాబాద్ ఎంఎల్‌ఏ ముఠా గోపాల్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి తమ ఎంపి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌ను అత్యధిక మేజారిటీతో గెలపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన అడిక్‌మెంట్ డివిజన్ రాంనగర్, ముషీరాబాద్ డివిజన్ వైఎస్ఆర్ పార్కు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఐదేళ్లు సికింద్రాబాద్‌ను విస్మరించిన కిషన్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నగరంలో ప్రజలకు తాగునీరు, విద్యుత్, పెన్షన్ పంపిణిలో జాప్యం వంటి సమస్యలు అధికమయ్యాయని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి నిలిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గత నాలుగైదు నెలలుగా రేవంత్ రెడ్డి పాలనను చూస్తున్న ప్రజలు కెసిఆర్ పాలన మళ్లీ వస్తే బాగుండని భావిస్తున్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ ఓటరును అడిగినా ఓటు కారు గుర్తుకే అంటున్నారని, తమ అభ్యర్థి విజయం తథ్యమని గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, బి.శ్రీనివాస్ రెడ్డి, మాధవ్, సురేందర్, రవియాదవ్, సయ్యద్ అస్లాం, నేత శ్రీనివాస్, శ్యామసుందర్, బొట్టు శ్రీనివాస్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు విస్తృత ఉపాధి అవకాశాలు : సజ్జనార్



ప్రజాపక్షం/హైదరాబాద్: నర్సింగ్ విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్‌టిసి) మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనర్ అన్నారు. సుశిక్షుతులైన నర్సులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, నైపుణ్యాలను పెంచుకుని వృత్తిలో ఉన్నతంగా రాణించాలని నర్సింగ్ విద్యార్థులకు ఆయన సూచించారు. హైదరాబాద్ తార్నాకలోని టిఎస్ఆర్‌టిసి నర్సింగ్ కళాశాలలో 202324 బ్యాచ్ 40 మంది బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎస్ఆర్‌టిసి ఎండి వి.సి.సజ్జనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో రాణించడానికి ఒత్తిడిని తట్టుకోవాలన్నారు. శ్రమించే తత్వం, సహనం, వృత్తి నైపుణ్యం ఉన్నవారు తక్కువ వ్యవధిలోనే ఉన్నతస్థాయికి చేరుకుంటారని చెప్పారు. విసుగు, విరామం లేకుండా నర్సులు పనిచేస్తుంటారని, అలాంటి అంకితభావంతోనే అత్యున్నత సేవలు అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. జీవితంలో షార్ట్‌కట్స్ ఉండవని, కష్టపడితేనే ఏ వృత్తిలోనైనా ఉన్నతస్థాయికి చేరుకుంటారన్నారు. ప్రస్తుతం 128 మంది విద్యార్థులు అభ్యసిస్తోన్న ఈ కళాశాల అతి తక్కువ రాష్ట్రంలోనే అత్యుత్తమ కళాశాలగా నిలిచిందని అన్నారు. నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కృష్ణకాంత్, ఓఎస్‌డి సైదిరెడ్డి, తార్నాక ఆస్పత్రి సిఎంఓ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తులసి, వైస్ ప్రిన్సిపాల్ సోని తదితరులు పాల్గొన్నారు.

# ముంపు నివారణకు జిహెచ్‌ఎంసి ప్రత్యేక చర్యలు

కమిషనర్ రోనాల్డ్ రోస్



ప్రజాపక్షం/హైదరాబాద్ : వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మహానగర పాలక సంస్థ(జిహెచ్ ఎంసి) ముందస్తుగా చర్యలకు శ్రీకారం చుట్టింది. రెండు రోజుల కిందట కురిసిన భారీవర్షంతో జిహెచ్‌ఎంసి అధికారులు అప్రమత్తం అయ్యారు. ఒక్కసారిగా 13 సెంటి మీటర్ల వర్షం పడటంతో నగరం పడమర ప్రాంతంలోని గచ్చిబౌలి, మాదాపూర్, మైండ్‌స్పేస్, నానక్‌రామ్ గూడ ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో వర్షాలతో ఇబ్బందులు లేకుండా ఉండేలా ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈసారి వర్షాకాలం లోపు ప్రత్యేకంగా ఓయాప్‌ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షానికి సంబంధించిన ప్రతి సమాచారం అందులో ఉండనుంది. ప్రతి క్షణం ప్రజలకు సమాచారం అందించేందుకు ఈ యాప్ ఉపయోగపడనుంది. గ్రేటర్ పరిధిలో ఉంటున్న వారి సెల్‌ఫోన్‌లకు సమాచారం పంపించేలా ఈయాప్ రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల తరువాత ఈ యాప్‌ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యోచిస్తున్నారు.

### యంత్రాంగానికి దిశానిర్దేశం

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల పనులు చేయాలని అధికారులకు కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలాల పనులు పూర్తి చేయాలని, ప్రమాదకరంగా ఉన్న చెట్లు, చెట్లకొమ్మలను గుర్తించి తొలగించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని, నాలాల పూడికతీత పనులు పూర్తి చేయాలని, పురాతన భవనాలను గుర్తించాలని ఆదేశించారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టి లో పెట్టుకొని పకడ్బందీగా చర్యలు చేపట్టాలని దిశనిర్దేశం చేశారు.

### అత్యవసర సేవలకు మరిన్ని బృందాలు..

ఇప్పటికే జిహెచ్‌ఎంసి పరిధిలో 125 నీరు నిలించే ప్రాంతాలను గుర్తించారు. 22 ప్రాంతాలలో సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినట్లు, 40 ప్రాంతాలలో ఉన్న యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. 30 డిఆర్‌ఎస్ బృందాలు 24 గంటల పాటు అందుబాటులో ఉండనున్నాయి. వర్షాకాలంలో అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించే బృందాలను పెంచాలని కమిషనర్ నిర్ణయించారు. వర్షాలు పడేసమయంలో, కురిసిన అనంతరం వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిల్వ ప్రాంతాల వద్ద తొలగింపుతో పాటు కాలనీల రోడ్లపై ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే నీటిని తొడేసేందుకు ఈబృందాలు సేవలు అందించనున్నాయి. అయితే వర్షాలు కురవని సమయంలో ఈ బృందాలను రోడ్‌ల మరమ్మతులకు వినియోగించనున్నారు.

### పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించిన రోనాల్డ్‌రోస్

సికింద్రాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వంద శాతం వినియోగించుకునేలా గురువారం, శుక్రవారం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

### ఆధారాలున్న రూ.4.76లక్షలు విడుదల

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 166 కేసులలో రూ.50 వేలకు మించి ఆధారాలు లేని రూ.6,09,38,245 నగదుకు సంబందించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సిఫారసు చేయగా, 159 కేసులకు సంబంధించి రూ.4,76,34,245 డిజిసి ద్వారా విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లాలో ఆధారాలు లేకుండా రూ. 50 వేల మించి నగదును తీసుకెళ్తున్న166 మంది వ్యక్తుల నుండి వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సీజ్ చేసి, డిజిసికి సిఫారసు చేసిన రూ.6,09,38,245లలో ఇప్పటివరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరైన ఆధారాలు సమర్పించిన 159 మందికి సంబంధించిన రూ.4,76,34,245 నగదు విడుదల చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన 4 కేసులకు సంబంధించి రూ. 66,55,000 ఆదాయ పన్ను, వాణిజ్య పన్నుల శాఖలకు సిఫార్సు చేశామన్నారు. 3కేసులలో రూ.66,49,000 ఆదాయపన్ను శాఖ సీజ్ చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్‌కు సంబంధించి 11 కేసులలో సీజ్ చేసి డిజిసికి సిఫారసు చేసిన రూ. 52,84,015 విలువగల నగదు, ఇతర వస్తువులలోఇప్పటి వరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరైన ఆధారాలు చూపిన 9 మందికి రూ.26,03,855 విలువైన నగదు, ఇతర వస్తువులు విడుదల చేశామన్నారు. ఏమైన సందేహాలు ఉంటే గ్రీవెన్స్ కమిటీ ఛైర్మన్ సెల్ నెంబర్ 9618888110, కమిటీ కన్వీనర్ సెల్ నెంబర్ 9177872240 లలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చల్లా అశ్లేషరెడ్డి



ప్రజాపక్షం/కేశంపేట: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి భార్య అశ్లేషరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు, జడ్పిటిసి విశాలశ్రావణ్‌రెడ్డి భర్త శ్రావణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్, అశ్లేషరెడ్డి, మాజీ ఎంఎల్ఏ ప్రతాప్‌రెడ్డిలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు ఇబ్రహీం, వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, నాయకులు ఆనంద్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ, సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను తెలంగాణ ప్రాంత ప్రజలు నమ్మరని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని, గత ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతిలో చిప్ప పెట్టి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల విషయంలో భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని, ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ఒబిసి రిజర్వేషన్లను నాలుగు శాతం తగ్గించి ముస్లింలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సమావేశంలో చేవెళ్ల మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం, నరసింహ, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







### మహిళల సాధికారత మోదీతోనే సాధ్యం

మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్

మహిళలు సాధికారతకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ అన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మోడీ కృషి అభినందనీయం అని చెప్పారు. గురువారం గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన నారీ శక్తి సమావేశానికి బిజెపి చేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీత రెడ్డి, ఇతర మహిళా నాయకులతో కలిసి వనతి శ్రీనివాసన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం నరేంద్ర మోదీని మరోసారి ప్రధాని చేసినందుకు పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పేర్కొన్నారు. కొండా సంగీత రెడ్డి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతి కోసం ముద్రా రుణాలు ఇవ్వడంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకులు శిల్పారెడ్డి, తెలంగాణా మహిళా మోర్చా అధ్యక్షురాలు, చేవెళ్ల బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ప్రచారం

ప్రజాపక్షం/వనస్థలిపురం : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని. ప్రజల మద్దతు ఇవ్వాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం డివిజన్‌లోని బిఎన్‌రెడ్డి నగర్ ఫేస్1, ఎస్‌కెడి నగర్‌లో పార్టీ రాష్ట్ర కార్యకర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కొంతం నవకిషోర్‌రెడ్డి, కాలనీ వాసులు పురుషోత్తంరెడ్డి, పోచమ్మటెంపుల్ చైర్మన్ రాజిరెడ్డి, రాములు, రఘురాంనేత, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవిశంకర్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





దేశం అర్థిక వ్యవస్థలో ప్రపంచ దేశాలతో పోటీపడుతుందంటే మోదీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో మరో మారు మోడీ సర్కార్ రాబోతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం హయత్ నగర్ డివిజన్‌లో ఈటల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు నమ్మే పరిస్థితి లేకుండా పొయిందన్నారు. మీ బిడ్డగా, మీ ఆత్మీయుడిగా మీ ముందుకు వస్తున్న అవకాశం ఇచ్చి ఆశ్వీరదించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## పార్టీలో చేరినవారికి సముచితస్థానం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పారీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకు చెందిన సుమారు 50మంది నాయకులు, కార్యకర్తలు ఆయాపార్టీలకు రాజీనామా చేసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పిటిసి బంగారు సత్యనారాయణ, మీర్పేట్ కోఆప్షన్ నెంబర్ జంగయ్య గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గెల్ల సుభాష్ రెడ్డి,దాసరి యాదయ్య, గండి వేముల కృష్ణ,పి. మల్లేష్,బోదాస్ కిరణ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## మధ్యంతర ఉత్తర్వులు ఉండగా పిటిషన్ ఎందుకు?

ప్రజాపక్షం/హైదరాబాద్ : అమిత్ షా ఫేక్ వీడియో కేసులో అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు చేపట్టవద్దని ఢిల్లీ పోలీసులకు ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత ఇదే వ్యవహారంపై పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పిటిషన్‌పై విచారణను ముగించేస్తామని గురువారం జస్టిస్ భాస్కర్‌రెడ్డి చెప్పారు. దీనిపై పిటిషనర్ అడ్వొకేట్ కల్పించుకుని వేసవి సెలవుల తర్వాత కేసు విచారణను వాయిదా వేయాలని కోరడంతో అందుకు అనుమతిచ్చారు. ఢిల్లీ పోలీసులు తమ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శులను అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని గౌడ్ పిటిషన్ వేశారు. ఇప్పటికే ఇదే తరహా కేసులో టీపీసీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె సతీష్ ఇతరులు కఠిన చర్యలు తీసుకోకుండా ఢిల్లీ పోలీసులను ఆదేశించేలా ఉత్తర్వులు పొందారు.

## ఢిల్లీ పోలీసులకు నిరాశ

ప్రజాపక్షం/హైదరాబాద్ : అమిత్‌షా ఫేక్ వీడియో కేసులో మన్నే సతీష్ ఇతరులు పలు వాస్తవాలు దాచి హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందారని, వాటిని సవరించాలని ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి గురువారం హైకోర్టు నిరాకరించింది. తెలంగాణకే పరిమితమైన కేసుకాదని, పలు రాష్ట్రాలతో ముడిపడిన కేసని ఢిల్లీ పోలీసుల వాదన. తెలంగాణలోని కేసును కూడా ఢిల్లీకి బదిలీ చేయాలని కోరింది. ఈలోగా గత మధ్యంతర ఉత్తర్వులను సవరిస్తే కేసు దర్యాప్తునకు మార్గం సులభం అవుతుందని చెప్పింది. యూపీ, రాజస్థాన్, ఎంపీ వంటి స్టేట్స్‌లోని వాళ్లకు నోటీసులు జారీ చేశామని, తెలంగాణకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేస్తే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. వాదనల తర్వాత గత మధ్యంతర ఉత్తర్వుల సవరణకు న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్‌రెడ్డి నిరాకరించారు. విచారణను జూన్ రెండో వారానికి వాయిదా వేశారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే

జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : వాటర్ ట్యాంకర్‌ల డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం కోసం జలమండలి చేస్తున్న సర్వే కొనసాగుతోందని ఎండి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంకుడు గుంతల సర్వేపై ఆయన ప్రధాన కార్యాలయంలో గురువారం సమీక్షించారు. ఈ వేసవిలో నగరంలోని దాదాపు 30 వేలకు పైగా కుటుంబాలు అధికంగా వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకున్నారన్నారని చెప్పారు. దీనికి కారణం వారి ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోవడమే అన్నారు. ఆ ప్రాంతాల్లో మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు మొత్తం 18 స్వచ్ఛంద సంస్థల ద్వారా జలమండలి ఇంకుడు గుంతల సర్వే చేపట్టిందన్నారు.

ఈ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు ఇప్పటికే 2500లకు పైగా కుటుంబాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పై సర్వే చేశారని వివరించారు. వీరంతా ఆయా కుటుంబాలకు ఇంకుడు గుంతల నిర్మాణం ఆవశ్యతక, అవగాహన కల్పించారన్నారు. ఈవివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారన్నారు. సమీక్షలో రెవెన్యూ డెరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



### నీటి ఫిల్లింగ్ స్టేషన్‌ల తనిఖీ

నీటి ట్యాంకర్‌ల డెలివరీలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి ఎం.డి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు ఫిల్లింగ్ స్టేషన్‌లను గురువారం ఎం.డి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించాలన్నారు. లాగ్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అందులో ట్యాంకర్‌ల రాకపోకలను తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. జాప్యం లేకుండా ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా డెలివరీ సమయాలను పెంచుకోవాలని సూచించారు.

## లోకాయుక్తకు అధికారం లేదు

నిర్మాణం కూల్చివేత ఉత్తర్వుల్ని రద్దు చేసిన హైకోర్టు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రైవేట్ నిర్మాణాల తొలగించాలంటూ లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. సివిల్ వివాదాలపై విచారణ చేసి ఉత్తర్వులు జారీ చేసే అధికారం లోకాయుక్తలకు లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ అనిల్ కుమార్లతో కూడిన ధర్మాసనం ఇటీవల ఆదేశాలను జారీ చేసింది. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టలో చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని 2015లో లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను సీహెచ్ హనుమంతరావు హైకోర్టులో సవాలు చేశారు. పిటిషనర్‌కు చెందిన 194 చదరపు గజాల స్థలంలోని 33.33 గజాలను రోడ్డు విస్తరణ పేరుతో జీహెచ్‌ఎంసీ తీసుకుని పరిహారం కూడా చెల్లిందని న్యాయవాది చెప్పారు. మిగిలిన స్థలంలో పిటిషనర్ ఇంటి నిర్మాణం చేస్తుంటే అంజమ్మ అనే మహిళ ఫిర్యాదు చేస్తే.. తన పరిధిలోకి రాని అంశంపై లోకాయుక్త విచారించి నిర్మాణాన్ని తొలగించాలని జీహెచ్‌ఎంసీకి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, సివిల్ వివాదాలపై లోకాయక్త విచారణ చేసే పరిధి లేదని చెప్పింది. లోకాయుక్త ఉత్తర్వులను రద్దు చేసింది.



## దేశంలో కాంగ్రెస్ వస్తే ప్రతి పేదకు న్యాయం

**ప్రజాపక్షం/మల్దకల్ :** దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఉపసర్పంచ నరసింహులు అన్నారు. మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలుగు నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మల్లు రవి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## మల్లురవి గెలుపే లక్ష్యంగా ప్రచారం



**ప్రజాపక్షం/మల్దకల్ :** మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు బిజ్వారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప తిరిగి నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.నర్సిరెడ్డి, రాగి మన్ కృష్ణా రెడ్డి, సిడి ఆర్గనైజర్ కృష్ణ, తెలుగు కృష్ణమూర్తి, కొంకల గోక రన్న, ఆటో తిమ్మప్ప, వడ్డే గోపాల్, శ్రీనివాస్ గౌడ్, పెద్దింటి రాజు కుమార్, కమ్మరి బ్రహ్మయ్య, ఉప్పరి శ్రీను, మల్లి, దబ్బారాజు, లబ్బరి దేవ దాస్, డైనమిక్ లీడర్ నారాయణ, తిమ్మెత, వెంకటేష్, బజ్జి , దేవుడు, శాంతన్న, తదితరులు పాల్గొన్నారు.



## బీడీ యాజమాన్యంతో కార్మిక సంఘాల చర్చలు విఫలం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలని పిఎఫ్ అమలు చేయాలని చట్ట ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని టిఎప్టియుతో పాటు ఐఎప్టియు, సిఐటియు, ఏఐటియుసి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం, ఐఎన్‌టియుసి, తదితర సంఘాలు బీడీ కార్మికుల వేతన ఒప్పందంకై గతంలో డిమాండు నోటీస్ ఇచ్చి ఉన్నారు. ఈ డిమాండ్ నోటీస్పై రెండు సార్లు హైదరాబాదులో కార్మిక సంఘాల నాయకులు బీడీ ఫ్యాక్టరీ యజమానులకు మధ్య చర్చలు జరిగి విఫలమైనాయి. మూడవ సారి మహబూబ్‌నగర్ పట్టణంలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో కూడా పీఎఫ్ గ్రాట్యుటీ వేతనాలకు సంబంధించిన అంశము పరిష్కారం కానందున ఈ నెల 16 కు చర్చలు వాయిదా వేయడం జరిగింది. ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి నూతన ఒప్పందం అమలులోకి రావలసి ఉంది. నెల రోజులకు పైగా గడిచినప్పటికీ సమస్యలు తక్షణం పరిష్కరించకుండా వాయిదాలు వేయడం పట్ల కార్మిక సంఘాల నాయకులు అసంతృప్తిని తెలిపారు. బీడీ యాజమాన్యం తరఫున సోషల్ సేట్, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వజీసేట్ తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులుగా టిఎప్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఖలీల్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.సూర్యం, అరుణ్ కుమార్, సిఐటియు నుండి ఎండి, మహమూద్, బి.వేణుగోపాల్, ఏఐటియుసి నాయకులు వెంకటేష్, శ్యాంసుందర్, బిఆర్‌ఎస్ కెవి నాయకులు అబ్రహం, ఐఎన్‌టియుసి నాయకులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకూ బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం / జడ్చర్ల :** జడ్చర్ల మున్సిపాల్టీ హౌసింగ్ బోర్డ్, విద్యానగర్ కాలనీల్లో 8,9 వార్డు పరిధిలోని బూత్ నెంబర్ 145,148 లో పాలమూరు బిజెపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకి మద్దతుగా గడపగడప కు తిరిగి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందజేసి బిజెపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్రమ సంఖ్య నెంబర్ 1 పై కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ బి.రాజశేఖర్ రెడ్డి, ఉల్లకోటి బాల్ రెడ్డి, శీలం రాఘవేందర్, శేఖర్ రెడ్డి, భీమ్‌రాజ్, యేసయ్య, విశాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రాము ,రంజిత్ రెడ్డి ,హబీబ్ , తిరుపతయ్య , చందర్ నాయక్ , గణేష్, నర్సా ప్రతాప్ రెడ్డి లతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో బిఆర్‌ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/బాలానగర్ :** పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని బాలా నగర్ మండల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామాల్లో బిఆర్‌ఎస్ పార్టీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. పదేళ్లపాటు ప్రజా సంక్షేమ కోసం పాటుపడిన బిఆర్‌ఎస్ కారు గుర్తుకే ఓట్లు వేయాలని ప్రచారం చేపడం జరిగిందాని. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బిక్యా నాయక్ చారి, బాలానగర్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, మండల నాయకుడు జగన్ నాయక్, మార్కెట్ ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, తిరుమలగిరి గ్రామ పార్టీ నాయకులు. సింగపోగు నర్సింలు, నేనావత్ తిరుపతి నాయక్, తిరుమలగిరి గ్రామ యూత్ వింగ్ అధ్యక్షుడు సింగ పోగు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సింగపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లురవిని గెలిపించుకుందాం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ప్రజా నాయకుడు డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మాలమహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో అన్నికులాలకు, మతాలవారికి స్వేచ్ఛ ఉంటుందని, కాంగ్రెస్‌చేసిన అభివృద్ధిని బిజెపి ప్రభుత్వం గుజరాత్ వ్యాపారులకు అమ్మేసిందని అన్నారు. బిజెపి అధికారంలోకివస్తే ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీల రిజర్వేషన్లు తీసేస్తారని, భారత రాజ్యాంగాన్ని, మారుస్తామని బహిరంగంగానే ప్రకటించారని, పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిపార్టీని ఓడించి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవితోపాటు రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# భవిష్యత్తు కోసం కాంగ్రెకు ఓటు వేయండి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి





**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మన పాలమూరు భవిష్యత్తు కోసమే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఓటు వేయండని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. విష్ణు కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జాంగ్ర ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఎన్నికలు పాలమూరు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయని, మన మిచ్చే తీర్పు కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు ఎంతో క్లిష్టమైన ఎన్నికలే కాదు. మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని ఆయన చెప్పారు. కాబట్టి మనకోసం మనలను మనం గెలిపించుకునే ఎన్నికలు మనం గెలిస్తేనే ఆ గెలుపు వల్ల కలిగే అనుభూతి వర్ణనాతీతం, అందుకే మనం మన కోసం పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

**ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం**

ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో వచ్చేసిందని అలాగే దేశంలో కూడా వస్తే ప్రతి ఇంటా సౌభాగ్యం ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో ఇంటింటి ప్రచారంలో ఆయన ఓటర్లకు కలిసి వంశీచంద్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు ఎన్నికలు మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి గౌరవాన్ని పెంచే ఎన్నికలని ఆయనకు అండగా నిలవాలని ఆయన ప్రజలను కోరారు. మన ఒక్క ఓటుతో పాలమూరుకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి తెచ్చుకుందామని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రలోభాలకు ఆశపడి ఓటు వేస్తే అభివృద్ధి పక్కదారి పడుతుందని ఆయన ప్రజలను హెచ్చరించారు.

మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వంశీచంద్ రెడ్డి ని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శాంతన్న, బుద్దారం సుధాకర్ రెడ్డి, పి.చిన్న, రఘు, గుండా అరుణ్ కుమార్, శ్రవణ్ కుమార్, నక్క శ్రీను,మహేందర్, కృష్ణ, జగదీశ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దె దించడమే లక్ష్యం

### రాహుల్‌గాంధీ ప్రధాని అవడం ఖాయం
### యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మేఘారెడ్డి



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** తనను ఎమ్మెల్యేగా గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించిన యాదవులందరిని తన గుండెల్లో పెట్టి చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాదవులు అనుకుంటే రాజకీయ భవితవ్యాలే మారిపోతాయని మాయమాటలు నమ్మి బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ఓటేస్తే ఐదేళ్లు మనం వెనక్కి వెళ్లిపోవాల్సి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డా. మల్లు రవికి తమ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదిస్తే రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని ఆయన పేర్కొన్నారు. వేలకు వేలు డీడీలు చెల్లించి గొర్రెలు వస్తాయని ఇంతకాలం నుంచో ఎదురు చూస్తున్న యాదవుల సోదరులకు డిఆర్‌ఎస్ పార్టీ మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే యాదవ సోదరులకు అండదండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యేగా నేను కొనసాగినంత కాలం యాదవులకు ప్రభుత్వం పరంగా సహకారాలు అందజేస్తానని ఆయన యాదవులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, అడ్వకేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ యాదవ్ , మాజీ జడ్పీటీసీ సభ్యులు జి. వెంకటయ్య యాదవ్ , జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్ , కౌన్సిలర్లు ఎల్ఐసీ కృష్ణ, నక్క రాములు లక్ష్మీ రవియాదవ్ , జంపన్న యాదవ్ , శరవంద, పట్టణ ప్రముఖ వైద్యులు డా. పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, యాదవ సంఘం సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత స్థానం

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. వనపర్తి పట్టణానికి చెందిన సానియా ఇంటర్ ఒకేషనల్ సెకండ్ ఇయర్‌లో 960 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సానియా అనే విద్యార్థిని గురువారం తన నివాస గృహంలో శాలువా, బొకేతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రద్ధతో చదువుకొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సయ్యద్ అక్తర్ , ఎండి . బాబా, కిరణ్ కుమార్ , బి. కృష్ణ, నందిమల్ల గణేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**ప్రజాపక్షం / శ్రీరంగాపురం :** శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామం నుంచి ప్రజాప్రతినిధులు , బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , థానిక నాయకుల ఆకాంక్ష మేరకుకాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని , ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు గొల్లవాళ తిరుపతయ్య నాయుడు, మండగిరి గోవిందుయాదవ్ , దేవేంద్రం నాయుడు, శేఖర్ , లోకేష్ , మహేష్, పరుశురాం , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 24/7 నిఘా ఉంచాలి

### జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి ఇప్పటి నుండి 24/7 నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఎన్ఫోర్స్మెంట్ అధికారులను ఆదేశించారు. గురువాఅరం ఉదయం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజుకు ముందు 72 గంటల వ్యవధిలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలు, పూర్తి స్థాయి నిఘాపై అదికారులకు దిశా నిర్దేశం చేశారు. ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం, ఓటర్లకు డబ్బులు, బహుమతులు, విందులు, మందు పంచే ప్రయత్నాలు జరగవచ్చని దీనిని అరికట్టేందుకు, బాధ్యులను పట్టుకునేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎక్కడ చిన్న అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ లేదా తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 48 గంటల ముందు నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు ఇవ్వడానికి వీలు లేదని, ఈ విషయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని డిపిఆర్వోను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, చలువ నీడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్ , డిఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేద్దాం

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** మోడీ హాయంలో ఆకాశాన్నింటిన ధరలు, ధరలను అదుపు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫమైందని, ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం ఏడాదికి రెండుకోట్ల్ ఉద్యోగాలు ఏమయ్యాయని సిపిఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ, జె. రమేష్‌లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలు విపరీతంగా 400 శాతం పెరిగాయని ధరలను అదుపు చేయడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. మతతత్వ విద్వేష రాజకీయాలను అంతం చేసి ఇహలౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినటువంటి బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన హామీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు దారాదత్తంగా అపజెప్తున్నారని ఎల్ఐసి లాంటి ఆదాయపరమైనటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను కూడా ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ధరలు తగ్గాలంటే బీజేపీ ఓడిపోవాలని , బీజేపీ ఓడిపోవాలంటే ఇండియా కూటమిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న కురుమయ్య, కృష్ణయ్య, సాగర్ ,రాజు, రాములు,విష్ణు, చంద్రశేఖర్ , కాంగ్రెస్ నాయకులు శ్రీను, నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం / శ్రీరంగాపురం : మండల పరిధిలోని నాగసానిపల్లి, జానంపేట , వెంకటాపూర్ , శేరుపల్లి, తాటిపాముల గ్రామాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా. మల్లురవి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల ప్రచారంలో ఇంటింటి వెళ్లడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాలు మేరకు ఇందిరమ్మ మనవడు రాహుల్‌గాంధీ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి డా. మల్లురవి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి కూడా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షణలో , గ్రామ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు అండగా ఉండండి

ప్రజాపక్షం / వీపనగండ్ల : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి ప్రజలకు మరింత సంక్షేమ పథకాలు అందదుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కాల్వరాల నర్సింహ అన్నారు. గురువారం మండల పరిధిలోని కల్వరాల గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద గ్రామంలో ఇంటింటా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మంత్రి జూపల్లి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకుపోవటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 3.50 లక్షలతో గ్రామంలో తాగునీటి కోసం చర్యలు చేపట్టడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ మల్లు రవికి ఓటు వేసి అసెంబ్లీ ఎన్నికల మాదిరి మంచి మెజార్టీ ఇవ్వాలని, గ్రామానికి అధికంగా నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేలా గ్రామ ప్రజలందరి సహకారం రావాలని కోరారు.

## ప్రాణం ఖరీదు రూ. 3 లక్షలు

### సెటిల్మెంట్ చేసిన మధ్యవర్తులు

**ప్రజాపక్షం / పెబ్బేరు :** ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాకంతో 17 సంవత్సరాల ముక్కుపచ్చలారని రాజునాయక్ ప్రాణాలు కోల్పోయిన ఘటన పెబ్బేర్‌లో చోటు చేసుకుంది. మూడు రోజుల క్రితం సాధారణ కడుపు నొప్పితో పెబ్బేర్ లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం అడ్మిట్ అయ్యాడు. మూడు రోజుల నుండి వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజునాయక్ నాటిల్లి పెద్దతండాకు చెందిన ముడావత్ జుమ్మా మూడవత్ మోతియాకు పరిస్థితి విషమించిన తర్వాత వేరే ఆసుపత్రికి తీసుకెళ్లండి అని పెబ్బేరు నర్సింగ్ హోం వాళ్లు చెప్పడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించడంతో మార్గమధ్యంలో చనిపోయాడని బాధితులు మృతదేహంతో ఆసుపత్రి ముందు ధర్నా చేశారు. పోలీసులు, రాజకీయ నాయకులు, మధ్యవర్తులు రంగ ప్రవేశం చేసి బాధితులకు ఆసుపత్రి యాజమాన్యం నుండి రూ. 3 లక్షలు చెల్లించాలని ఒప్పందం కుదిరినట్లు తెల్సింది. ఎలాంటి ఫిర్యాదు చేయకుండా బాధితులు మృతదేహాన్ని తీసుకొని వారి సొంత గ్రామం నాటిల్లి తండాకు వెళ్లిపోయారు.

## వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** రాజ్యాంగంమనకు కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని వందశాతం ఓటింగ్ జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటర్లందరూ నిష్పక్షపాతంగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, 18 సంవత్సరాలునిండి కొత్తగా ఓటుహక్కుపొందిన ఓటర్లందరూ పోలింగ్ రోజు ఎక్కడికివెళ్లకుండా బాధ్యతగా తమ ఓటుహక్కును వినియోగించుకొని సత్తా చాటాలన్నారు. నూతన యువ ఓటర్లు ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లోపాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని దేశాలకంటే యువత ఎక్కువగా ఉన్నారని , రాజకీయ నిర్ణయాధికారం యువతదేనని, చైతన్యవంతులై వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటర్లను మభ్యపెడుతూ డబ్బు, మద్యం, ఏదైన వస్తువుల పంపిణీ జరిగితే సివిజిల్‌యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వివరాలో గోప్యంగా ఉంచుతామన్నారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫొటోతో ఉన్న ఓటరుకార్డు, ఎన్నికలసంఘం నిర్ధేశించిన గుర్తింపుకార్డులో ఏదైన ఒకదానిని పోలింగ్‌కేంద్రానికి తీసుకెళ్లాలని అన్నారు. ఓటరు ఎపిక్‌కార్డు, ఆధార్‌కార్డు, మహత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంకార్డు, బ్యాంక్, పోస్టాఫీస్, ఫోటోతోఉన్నవి, పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వశాఖజారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాన్‌కార్డు, జాతీయ జనాభారిజిస్టరు జారీచేసిన స్మార్ట్‌కార్డు, భారతపాస్‌పోర్టు, ఫోటోతో ఉన్న పింఛన్‌పత్రం, ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్‌లిమిటెడ్ కంపెనీలు జారీచేసిన ఫొటోగుర్తింపుకార్డు, చట్టసభలలో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపుకార్డులలో ఏదో ఒక గుర్తింపుకార్డును తీసుకొని పోలింగ్‌స్టేషన్‌కివచ్చి ఓటువేయాలన్నారు.


## ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలోభాగంగా వివిధ రాజకీయపార్టీలు తాముచేస్తున్న బహిరంగసభలు, ఎస్ఎంఎస్ ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో ఎలాంటి అభ్యంతరకరమైన రాజకీయపరమైన అంశాలతోకూడిన సంక్షిప్తసందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్‌కు ముందు 48గంటల సైలెన్స్ పిరియడ్‌లో ఎవరుకూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్‌లను కచ్చితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పిరియడ్‌లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైన అభ్యంతరమైన ఎస్ఎంఎస్‌లు, రాజకీయపరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపినట్లయితే విచారణ జరిపి ప్రజాప్రాతినిధ్యచట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం జారీచేయబడిన ఆదేశాలమేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** దేశంలో పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధిచెందాలంటే కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించుకుందామని రచయిత గాయకుడు కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు గాదరి చంద్రశేఖర్ అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ ఆధ్వర్యంలో ముష్టిపల్లి , మరికల్ , పెద్దకార్పాముల, కల్వకోల్, మారెడుమాన్‌దిన్నె, వెన్నచర్లలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా గాదరిచంద్రశేఖర్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలోకాని ప్రతిపేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యధికమెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఖాజ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బత్తులకుర్మయ్య, వెంకటయ్య, బాలయ్య, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్‌ఎస్ ప్రచారం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** బిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని టిఆర్‌ఎస్ యువ నాయకులు, వ్యవసాయ మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ గుజ్జులపరమేష్ అన్నారు. మండలపరిధిలోని సాతాపూర్ గ్రామంలో కొల్లాపూర్ మాజీ ఎంఎల్‌ఎ బీరంహర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాలమేరకు గుజ్జులపరమేష్, కట్టవంశీగౌడ్ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల్లోభాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గుజ్జుల పరమేష్ , కట్టవంశీ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధిచెందాలంటే ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే సాధ్యమవుతుందని కావున పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు తుర్కారాజు, నర్సింహ్మా, పరమేష్, లింగస్వామి, పుల్లయ్య,రాములు, ఈశ్వర్, నర్సింహ్మా,గోపాల్, రామ్, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కారు ఖాయం

**ప్రజాపక్షం /మహ్మదాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలలో గులాబీ దండ సత్తా చాటాలని బిఆర్‌ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి అన్నారు. గురువారం మండల పరిధిలో నంచర్ల గేట్ పల్లవి ఫంక్షన్ హాల్లో ఉమ్మడి గండీడ్ మహ్మదాబాద్ మండలాల టిఆర్‌ఎస్ నాయకులు , కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు ప్రజాఆశీర్వాద సభకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలో తీసుకెళ్లిన ఘనత టిఆర్‌ఎస్ దే అన్నారు . చేవెళ్లలో ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, జిల్లా ఇంచార్జి గట్టు రామచంద్రారావు, ఎంపీపీ మాధవి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్‌ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి లక్ష్మమ్మ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
మహబూబ్‌నగర్ | శుక్రవారం | 10 మే 2024 | 11

## బిజెపిని నమ్ముకుంటే బిసిలకు బూడిదే



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : బిజెపిని న మ్ముకుంటే బిసిలకు బూడిదే మిగులుతుందని చే వెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. బిజెపి మేనిఫెస్టోలో కనీసం బిసిల ప్రస్తావన లేదని ఆయా న గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. బిసి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ , స్పీకర్ ప్రసాద్ కుమార్ తదితర నాయకులు హాజ రై మాట్లాడు తూ.. కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. బి సిల పాలిత బిజెపిది భస్మాసుర హస్తమైతే కాంగ్రెస్ ది అభయ హస్తమన్నారు. బిసిలకు 50శాతం రిజర్వేషన్లు అ మలు చేయాలన్నా డిమాండ్‌ను కాంగ్రెస్ నేరవేర స్తుందని తెలిపారు. బిసి నయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ: ఒకరు మృతి

ప్రజాపక్షం/శామీర్‌పేట : గుర్తుతెలియని వాహ నం ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన తుర్కపల్లి జీనో మ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం తెల్ల వారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన రవి, గణేష్, సగాయ్‌లు హైదరాబాద్‌కు బతుకుదెరువు నిమిత్తం వచ్చి ఫాల్ సీలింగ్ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. రోజు మాదిరిగానే నగ రం నుంచి తుర్కపల్లి వైపు రాజీవ్ రహదారిపై వ స్తుండగా లాలాగడిమలక్‌పేట జంక్షన్ సమీపంలో ని విమలాఫిడ్ వద్ద వెనకాల నుంచి వస్తున్న బైక్‌ను గుర్తు తెలియనివాహనం ఢీకొని రవి(26) అక్కడిక్క డే మృతి చెందగా, మరో ఇద్దరు వ్యక్తులు గణేష్, స గాయ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. మృ తదేహం, గాయాలైనవారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నామని జీనోమ్‌వ్యాలీ పోలీసులు తెలిపారు.

## ఆరు గ్యారంటీలతో ప్రజలకు భరోసా

మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్



ప్రజాపక్షం/శామీర్‌పేట : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు భ రోసా కల్పిస్తుందని, బిఆర్‌ఎస్ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారని మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పొన్న పెద్ద నర్సింలు, పొన్న పెద్ద సత్తయ్య, పొన్న కృష్ణ, పోచయ్య, కుమార్, వీరితో పాటు సుమారు 50 మంది బిఆర్‌ఎస్ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంద ర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కో రారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్య క్షుడు బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ బండి జగన్నా థం, సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి మజిరెడ్డి, వేణుగోపాల్‌రావు, గ్రామాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాజేంద్రప్రసాద్‌గౌడ్, జెర్రిపోతుల నర్సింలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే అభివృద్ధి

కేతావత్ సుభాష్ నాయక్



ప్రజాపక్షం/ బోడుప్పల్ : ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 2వ డివిజ న్‌లో స్థానిక కార్పొరేటర్ కేతావత్ సుభాష్‌నాయక్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గి రి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా డివిజన్ పరి ధిలోని సౌత్ పంచవటి కాలనీ, సూర్యోదయ కాలనీ, ధరణి కాలనీ, కాక తీయ నగర్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ సీనియర్ నాయ కులు వెంకన్నగౌడ్, యాదగిరి, రాములు, తదితర నాయకులు సుభాష్ నా యక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్ సుభాష్‌నాయక్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న అభయహస్తం ఆరుగ్యారెంటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిం చిందన్నారు. ధరణి కాలనీ అధ్యక్షుడు ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌నాయక్, శివుడు, సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షుడు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు బాపిరెడ్డి, కో శాధికారి నటరాజ్, నరహరిరెడ్డి, హుస్సేన్, రమేష్, మహేందర్, భూషన్, కరుణాకర్‌రెడ్డి, మహిళా నాయకురాలు పరమేశ్వరి, కళావతి, అనిత, లక్ష్మి , సౌజన్య, లక్ష్మి , మహాతి, సునీత, రాజేశ్వరి, ఉష, డివిజన్ నాయ కులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## అబద్ధపు వాగ్దానాలు నమ్మొద్దు



ప్రజాపక్షం/నవాబుపేట్: బడు గు బలహీనలకు అండగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చించల్ పేట్ గ్రామ మాజీ స ర్పంచ్ కాలే శ్రీనివాస్ అన్నారు. నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో ఇంటింటి ప్రచా రం చేస్తూ అదేవిధంగా ఉపాధి కూలీలకు కరపత్రాలను పంపిణి చేస్తూ ఆరు గ్యారంటీ పథకాలను వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్ని కల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. బీజేపీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో పాండు రంగారెడ్డి, వెంకటయ్య, రాజు రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి శ్రీశైలం, అక్షయ్ యాదవ్, కే.శేఖర్, బి.వెంక టయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ బిజెపిని ఓడించండి

సిపిఐ రాష్ట్ర నాయకుడు కె.ఏసురత్నం



ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: వామపక్షాలు బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంట్ అ భ్యర్థి సునీత మహేందర్ రె డ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం జగద్గిరిగుట్ట డి విజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్‌లో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఇంటిం టికీ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు కె.యేసు రత్నం హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. మత తత్వ బిజెపిని తరిమేద్దాం కాంగ్రెస్‌ను గెలిపిద్దామని కాంగ్రెస్ నాయకు లతో కలిసి నినాదాలు చేస్తూ ప్రచారం కొనసాగించారు. ఇంటింటికీ తిరు గుతూ కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ రావు, సయ్యద్ రహియల్, నవాజ్, షేక్ అవాజ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా ర్యాలీ



ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్: పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా గురువా రం మల్కాజిగిరి కాంగ్రెస్ ఎం. పి అభ్యర్థి పట్నం సునీతామ హేందర్‌రెడ్డికి మద్దతుగా దూలపల్లి, కొంపల్లివరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్న మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పట్నం సునీ తా మహేందర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, సీని యర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ ఎన్ఎస్‌యూఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్సి, ఎస్టి సెల్ నాయకులు, ఐఎన్‌టియూసి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

జనరల్ అబ్జర్వర్ డా.ప్రియాంక శుక్లా



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పరస్పర సహకారంతో ప్ర శాంతంగా పోలింగ్ పూర్తయ్యేలా చూడాలని జన రల్ అబ్జర్వర్ దా. ఎం ఎస్ ప్రియాకం అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో పోలీస్ అబ్జ ర్వర్ డా.రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా, జిల్లా ఎన్ని కల అధికారి గౌతం, పోలీసు అధికారులు, ఎఆ ర్వోలు, నోడల్ అధికారులతో గురువారం సమా వేశం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 72 గంటల కంటే ముం దు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చే యటం, ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతా వరణంలో పోలింగ్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వివిఎస్‌జి, అకౌంటింగ్ బృం దాలు, ఎంఎంసి, ఎక్సైజ్ సభ్యులు సమర్థవంతం గా తమకు కేటాయించిన విధులను బాధ్యతాయు తంగా నిర్వహించాలని అబ్జర్వర్ ప్రియాంక శుక్లా అన్నారు. పోలింగ్ బూత్ రూట్‌లలో ఎన్నికల ని ర్వహణ సామగ్రిని సంబంధిత సెక్టోరియల్ అధి కారులు, ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిబం ధనలకు అనుగుణంగా సామగ్రి పంపిణీ చేయాల న్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సిసిటివిలు ఏర్పా టు చేయాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు స్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలా చూడాలన్నారు. వే సవికాలం దృష్ట్యా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవ సరమైన మెడికల్‌కిట్స్ అందుబాటులో ఉంచాల న్నారు. చల్లటి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచటమే కాక 108 అంబులెన్స్‌లు సమీపంలో ఉండేలా చూడాలన్నా రు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, కుర్చీ లు, టాయిలెట్లులాంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు అనుమతించరాదన్నారు. పోలింగ్ రోజున ఉదయం ఐదు గంటలకు ఏజంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. పోలీస్ అబ్జ ర్వర్ రామేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ పోలీసు అధి కారులు, సిబ్బంది, ఎన్నికల నిర్వహణా సిబ్బం దితో సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేసుకోవా లని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ని ఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరి శీలించాలన్నారు. వ్యయపరిశీలకులు మనోజ్ అ లోయిస్ లక్రా మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన నిఘాతో అక్రమంగా తరలించే మద్యం, నగదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. .జోనల్ కమిష నర్ అభిలాష్ అభినవ్, డిసిపిలు నిఖిత పంత్ , పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజయేం దర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ తదితరులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి సిపిఐ, సిపిఎం మద్దతు



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు గౌరిసతీష్, ధారాసింగ్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, సిపిఎం నాయకలు మహిపాల్, సిపిఐఎంఎల్ గీత వికారాబాద్ జి ల్లా కేంద్రంలో మీడియ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడు తూ ఇండియా కటమిలో కలిసి ఉన్నందున సిపిఐ వికారాబాద్ జిల్లా తరపున పూర్తి మద్దతు ఇస్తున్నట్లు విజయలక్ష్మి పండిత్ తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగంను మరుస్తాం అంటున్న బిజెపికి ఓటుతోనే సమాదనం ఇవ్వలన్నారు. బిజెపి అధికారలోకి వచ్చిన వెంటనే ప్రతి అకౌం టులో రూ.15లక్షలు వేస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. న ల్ల చట్టలను తీసుకొచ్చి కార్మికలను నిండా ముచ్చింది అని అన్నారు. వ్యవసా యంను కార్పొరేట్‌కు అప్పజేప్పినారన్నారు. చేవెళ్ల ఎంపి అభ్యర్థి గెలుపు కో సం కృషి చేస్తామన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గంలోని ఓటర్లు కాం గ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. దేశంలో ఇండియా కుటమి అధికారంలోకి వస్తుంది అని ధీమ వ్యక్తం చేశారు.

## జైజై కాంగ్రెస్... బైబై బిఆర్‌ఎస్



ప్రజాపక్షం / కొడంగల్ : కొడంగల్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ అధికార కాంగ్రెస్ పా ర్టీ తీర్థం పుచ్చుకుంటూ రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తు న్నారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు. గురువా రం నియోజకవర్గంలోని బోంరాస్‌పేట, దౌల్తాబాద్, కో స్గి, కొడంగల్ మండల కేంద్రాలలోని ఆయా గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకు లు, కార్యకర్తలు దాదాపు 700మంది బిఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసి న సమావేశంలో వారు మాట్లాడుతూ మన నియోజకవ ర్గంలో రేవంత్‌రెడ్డికి ఎలాగైతే భారీ మెజార్టీ ఇచ్చి గెలిపిం చుకున్నామో అదే తరహాలో ఎంపి అభ్యర్థిని గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కా కుండా దేశస్థాయిలో మన కొడంగల్ పరువు నిలబడా లంటే అత్యధిక మెజార్టీ వస్తేనే మంచి గుర్తింపు వస్తుం దన్నారు. రాబోయో రోజులలో కొడంగల్‌ను అన్ని రంగా లలో అభివృద్ధి సాధించుకునేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అందుకు నాయకుడి నుంచి ప్ర తి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై, మన అభివృద్ధిపై ప్రజలకు వివరించి చేతి గుర్తుకు ఓ టు వేసే విధంగా కార్యచరణ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ము ఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షుడు నం దారం ప్రశాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైనింగ్ గోడ కూలిన ఘటనలో రైజ్ కన్‌స్ట్రక్షన్స్ బిల్డర్ సహా ఐదుగురు అరెస్ట్

ప్రజాపక్షం/ నిజాంపేట్ : బిల్డర్ చేసిన పాపానికి ఏడు గురు కార్మికుల దుర్మరణం చెందిన ఘటనలో రైజ్ కన్ స్ట్రక్షన్స్ బిల్డర్‌తోపాటు ఐదుగురిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరి ధిలోని బాచుపల్లి, రేణుక ఎల్లమ్మ కాలనీలో రైజ్ డెవల పర్స్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ సర్వేనంబరు 345 పార్ట్, 406 పార్ట్‌లో సుమారు రెండు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో సెల్లార్, స్టిల్ట్ ప్లస్ ఐదు అంతస్థులతో అప్పర్ ఫ్లోర్స్‌ని హెచ్ఎండిఎ అనుమతితో భవనాలను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా చత్తీస్ గడ్, ఒడిషా, మహా రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఈ రైజ్ డెవలపర్స్‌లో పని చేస్తున్నారు. నిర్మాణానికి ఆనుకుని రిటైల్ వాల్ గోడకు ఆనుకుని తాత్కాలిక గుడిసెల్లో కార్మికులు ఉంటున్నా రు. చత్తీస్‌గడ్ రాష్ట్రం, నవాపరకు చెందిన రామ్‌యాదవ్ (44), హట్స్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. రామ్ భార్య గీత బాల్ (40) కూలీగా పనిచేస్తుంది. వీరి బాబు హిమాన్సు (04), కచార, మార్వాడి మహారాష్ట్రకు చెందిన సంకాడె బ్ గౌడ్ (18)కూలీ పనులు చేస్తుంటాడు. పునే, మహారా ష్ట్రకు చెందిన బింద్రేశ్ భవాని చౌహాన్ (30)కూలీగా పని చేస్తున్నాడు. బింద్రేశ్ భార్య కుషి(20) కూలీగా పనిచే స్తుంది. ఒడిషా రాష్ట్రానికి చెందిన శ్రీప మజహి (23) కూలి పనులు చేస్తుంటాడు.

అయితే మంగళవారం సా యంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి అర్థరాత్రి ఒక్కసారిగా రైజ్ డెవ లపర్స్ నిర్మించిన రిటైనింగ్ వాల్ గోడ కుంగిపోయి కార్మికులు ఉంటున్న గుడిసెల పైకుప్పకూలింది. దీంతో గుడిసెల్లో ఉన్న ఏడుగురు ఒక్కసారిగా శిథిలాల కింద పడి దుర్మరణం చెందారు. మరికొంత మంది కార్మికు లకు తీవ్ర గాయాలయ్యాయి. కార్మికుల మరణానికి కారణమైన రైజ్ డెవలపర్స్ కన్‌స్ట్రక్షన్స్ బిల్డర్ వెంకన అరవింద్ రెడ్డి, సైట్ ఇంజనీర్ సతీశ్, ప్రాజెక్టు మేనేజర్ ఫ్రాన్సిస్, కాంట్రాక్టర్‌లు రాజేశ్, సింహాచలం, రాంరెడ్డిల పై కేసునమోదు చేసుకున్న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## మతతత్వ బిజెపిని ఓడించి కాంగ్రెస్‌ని గెలిపించండి

రాష్ట్ర సిపిఐ నాయకులు ఏసురత్నం



ప్రజాపక్షం/ నిజాంపేట్: మతతత్వ బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలి పించాలని రాష్ట్ర సిపిఐ నాయకులు కె.ఏసురత్నం అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితామహెందర్‌రెడ్డి ఎన్నికల ప్ర చారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. పెద్దఎత్తున బైక్ ర్యాలీతో నిజాం పేట్ నుంచి రాజీవ్ గాంధీనగర్, బాచుపల్లి, బౌరంపేట్, గాగిల్లాపూర్, దుంది గల్ తదితర ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంతరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో పాటు పెద్దసంఖ్యలో కార్పొరేటర్‌లు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. ఈ ప్రచారంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థికి మద్దతుగా ర్యాలీలో పా ల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర సిపిఐ నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ గతంలో ఎర్రజెం డా నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యునిస్టులదే అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పేదల భూములను లా క్కొందని, అటు బిఆర్‌ఎస్, ఇటు బిజెపి పార్టీలు రైతులకు, రైతు కూలీలకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. పేదల భూములను సైతం కబ్జా చేసిన ఘనత బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలకు దక్కుతుందని అన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో పట్నం సునితామహెందర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.శ్రీనివాస్,ఆశియాదయ్య, పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ విజయానికి కృషి



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ మున్సిపాల్, వికారాబాద్ మండల ముఖ్య కార్యకర్త లతో కొండబాల్కృష్ణరెడ్డి గా ర్డెన్‌లో ప్రత్యేక సామ వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, చే వేళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ మండలి చైర్మన్ స్వామిగౌ డ్‌తో కలిసి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పాల్గొని, ఈ సందర్భం గా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న స మయంలో పుట్టిన బిడ్డనుండి చానిపోయేదగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన 5నేలలో త్రాగునీరు, విద్యుత్ , ఎటుపో యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి చంద్రకళ , క మాల్ రెడ్డి ప ట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కమాల్‌రెడ్డి , కౌన్సి లర్లు రామస్వామి, అనంత్‌రెడ్డి , గోపాల్ , కృష్ణరెడ్డి , కృష్ణ , రామ్‌రెడ్డి , మాధ వరెడ్డి ,పాండు , పురుషోత్తంరెడ్డి ,దేవదాసు ,కమల్‌రెడ్డి , సుభాన్‌రెడ్డి , సురేష్ , వేణు , మలేషం ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ప్రజాపక్షం/శామీర్‌పేట : అక్రమంగా ఏలాంటి అనుమ తులు లేకుండా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న సంఘ టన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. తూంకుంట మున్సిపాలిటీలోని మందాయిపల్లి ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలను ఆపి తనికీ చేస్తుండగా (టిఎస్07ఈఈ2213) కారులో నాక్‌అవుట్ 12 సీసాలు, గుడ్ డే 32, ఆఫీసర్స్‌చాయిస్ 20, మొత్తం 15.36 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. మ ద్యాన్ని తరలిస్తున్న అల్లంకి సుమన్‌గౌడ్, పుదారి రమేష్ ను విచారించగా తూంకుంటలోని మారూతి వైన్‌మార్ట్ నుంచి మద్యం కొనుగోలు చేసి తరలిస్తున్నాట్లు తెలిపా రు. ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించకుండా ఏ లాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మద్యాన్ని, కారును, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని శామీ ర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నామని పోలీ సులు తెలిపారు.

### నిబంధనలకు తిలోదకాలు

కాగా తూంకుంటలోని మారూతి వైన్‌మార్ట్ షెట్టర్ వెన కాల వైన్స్‌షాపు సమయం కంటే ముందుగా మద్యం అ మ్మకాలు చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు శామీర్‌పేట పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మద్యం అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు విచారించగా తాను వై న్స్‌షాపులో పనిచేస్తానని మా సూపర్‌వైజర్ ఆదేశాల మేరకే మద్యం అమ్ముతున్నానని తెలిపాడు. ఎన్నికల కో డ్ అమల్లో ఉన్నందున నిబంధనలు పాటించకుండా మ ద్యం విక్రయిస్తున్న వ్యక్తితో పాటు సూపర్‌వైజర్‌ను పో లీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చే స్తున్నామని శామీర్‌పేట పోలీసులు తెలిపారు.

## అక్రమ స్పిరిట్ గోదాంపై దాడి

ఇద్దరు నిందితుల అరెస్టు



ప్రజాపక్షం/ నిజాంపేట్ : అక్రమంగా స్పిరిట్ గోదాం పై రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు దాడులు చేశారు. సుమారు రూ. 2.31 కోట్ల విలువ చేసే రెక్టిఫైట్ స్పిరిట్‌ని స్వాధీనం చే సుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు త రలించారు. ఈ మేరకు ఎక్సైజ్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దూలపల్లిలో సర్వేనంబరు 135, ప్లాట్ నంబరు 125లో పనుమాన్ రామ్‌సేన్, శ్రావన్ కుమార్‌లు ఇద్ద రు కలిసి అక్రమంగా రెక్టిఫైట్ స్పిరిట్‌ని నిల్వఉంచారు. విశ్వసనీయ సమాచారం మేరకు అట్టి స్పిరిట్ గోదాంపై దాడి చేశారు. మొత్తం 105 బారెల్స్ స్పిరిట్‌ని నిల్వఉం చి నట్లు అధికారులు గుర్తించారు. ఒక్కో బ్యారెల్‌లో 200 లీటర్లవరకు స్పిరిట్ ఉంటుందని, మొత్తం 21, 000 లీటర్ల స్పిరిట్‌ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు లు తెలిపారు. ఇట్టి స్పిరిట్ విలువ సుమారు రూ. 2.31 కోట్ల వరకు ఉంటుందని కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్పిరిట్‌ని స్వాధీనం చేసుకుని నిందితులు హను మాన్ రామ్‌సేన్, శ్రావన్ కుమార్‌లని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.


## సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: నిజమైన అభివృద్ధి కోసం కాం గ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డిని మ ల్కాజిగిరి ఎంపిగా భారీ మెజారి టీతో గెలిపించటం ద్వారా వం చన, ధగా, దోపిడీలే లక్ష్యంగా కొనసాగుతున్న బిఆర్‌ఎస్, బిజెపిలను తరి మికొట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి కోరారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సిపిఐ నియోజకవర్గ నేతలు కృపాకర్, శోభ, రాజేశ్వరి, కిష్టమ్మ, శివాని, లలిత, నీలంబరి, యాకమ్మ, రాంబాబు, నాగలక్ష్మి , విజయ తదితరులతో కల్సి హెచ్ఎంటి నగర్, బాపూజినగర్, వెంకటేశ్వరనగర్, తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు తొత్తుగా బిజెపి ప్రభుత్వం అండదండలందిస్తూ పేదప్రజానీకానికి తీరని అన్యాయం చేసిందన్నారు. ఎంపి ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి దేశ ప్రగతి కోసం ఆలో చించుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తాండూరులో బిఆర్‌ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ



ప్రజాపక్షం/తాండూరు: పార్లమెంట్ ఎన్నికలు ద గ్గరడుతున్న వేళ తాండూరులో కారుకు దెబ్బ మీది దెబ్బ పడుతుంది. తాజాగా మాజీ ఎంఎల్‌ఎ పై లెట్ రోహిత్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ వచ్చిన తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ భారీ షాక్ ఇచ్చారు. రోజు రోజుకు కారు దిగుతున్న వారి సంఖ్య పెరిగి పోతుంది, కారు దిగి కాంగ్రెస్ బాట పట్టారు. తాండూరు బిఆర్‌ఎస్ పార్టీలో జరుగుతున్న లుకలుకలను కాపాడు కోవ డంలో పార్టీ అదిష్టానం విఫలమైంది. ఇంత జరు గుతున్న బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎంఎల్ ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి తన క్యాడర్‌ను కాపాడుకోలే క పోతున్నారన్న విమర్శలు వ్యక్తవుతున్నాయి. గత రెండు మూడు రోజుల క్రితం కౌన్సిలర్ సైతం కారు దిగి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నాటికి ఎందరు బిఆర్‌ఎస్ పార్టీలో ఉంటారో.. పైలెట్ వెంటా నడిచేది ఎంత మంది అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారు దిగుతున్న తన క్యాడర్ విషయమైన మాజీ ఎంఎల్‌ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి దృష్టికి మీడియా తీ సుక పోయినప్పటికి ఆయన మాత్రం ఉండే వారు ఉంటారు. పోయ్యే వారు పోతారని, నియోజకవర్గ ప్రజలలో మాత్రం తనకు మంచి గుర్తింపు ఉం ద ని చెప్పుకొచ్చారు. నిజమైన కార్యకర్తలు పార్టీ మరే ప్రసక్తి లేదని, పార్టీకి మోసం చేసినవారు పోళ్ళి పోతే నష్టం ఏమి లేదని పైలెట్ రోహిత్‌రెడ్డి లైట్‌గా కొట్టి పారేస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీ య కుట్రలుచేసి బిఆర్‌ఎస్‌ని దెబ్బతీసెందుకు రా జకీయ కుట్రలు చేస్తున్నారని కొట్టి పారేస్తున్నారు.

## 'ఈటల రాజేందర్ గెలుపు ఖాయం'

ప్రజాపక్షం/నాగారం: మోదీ చేస్తున్న అభి వృద్ధే మళ్లీ మూడవసారి ప్రధాన మంత్రిని చేస్తాయని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధి లోని అన్ని బూత్ కమిటీ సభ్యులతో మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు మద్దతుగా సమావేశం నిర్వహించారు.ఈ కా ర్యక్రమానికి ఈటెల కోడలు షమిత ముఖ్య అ తిథిగా విచ్చేశారు.మల్కాజ్‌గిరి పార్లమెంటులో బిజెపి అభ్యర్థికి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని బూత్ కమిటీ సభ్యులను వారు కో రారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి ,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బుద్ధవరపు వేణు గోపాల్, అక్కాల సురేష్, నరేష్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ

# ఒంటిచేత్తో సిక్సర్ బాదిన కోహ్లి




ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (92; 47 బంతుల్లో, 7x4, 6x6) విశ్వరూపం చూపించాడు. సొగసైన బౌండరీలు, ముచ్చటైన సిక్సర్లతో అలరించాడు. కానీ విరాట్ తృటిలో సెంచరీ కోల్పోయాడు. అర్షదీప్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి బౌండరీ లైన్‌లో రొసో చేతికి చిక్కాడు. ఐపీఎల్‌లో 90+ స్కోరు సాధించి కోహ్లి సెంచరీ చేజార్చుకోవడం ఇది రెండో సారి. 2013లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. 11 ఏళ్ల తర్వాత లీగ్‌లో కోహ్లి మరోసారి 90+ పరుగుల వద్ద ఔటయ్యాడు. అయితే ఈ మ్యాచ్‌లో కోహ్లి ఆరు సిక్సర్లు బాదాడు. కవెరప్ప బౌలింగ్‌లో ఒంటి చేత్తో, సామ్ కరన్ వేసిన స్లో బంతిని మోకాలిపై కూర్చొని బాదిన సిక్సర్లు హైలైట్‌గా నిలిచాయి. కవెరప్ప వేసిన ఏడో ఓవర్ తొలి బంతిని కోహ్లి ఒంటి చేత్తో స్టాండ్స్‌కు తరలించడం విశేషం. అయితే అంతకుముందు అరంగేట్ర బౌలర్ కవరప్ప బౌలింగ్‌లో కోహ్లి ఔటయ్యే ప్రమాదం నుంచి రెండు సార్లు బయటపడ్డాడు. ఖాతా తెరవకుముందు, 10 పరుగుల స్కోర్ వద్ద కోహ్లికి రెండు సార్లు లైఫ్ లభించింది. మొదటి ఓవర్‌లో కోహ్లి షాట్‌కు యత్నించి గాల్లోకి బంతిని లేపాడు. వెనక్కి పరిగెత్తుతూ అశుతోష్ దాన్ని అందుకోలేకపోయాడు. మూడో ఓవర్ ఆఖరి బంతికి కవరప్ప కోహ్లిని ఔట్ చేయడానికి అవకాశం కల్పించాడు. కానీ ఈ సారి రొసో క్యాచ్‌ను నేలపాలు చేశాడు. షార్ట్ కవర్‌లో ఉన్న రొసో గాల్లోకి డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత కోహ్లి వెనుదిరిగి చూడలేదు. కోహ్లితో పాటు రజత్ పటిదార్ (55; 23 బంతుల్లో, 3x4, 6x6), కామెరూన్ గ్రీన్ (46; 27 బంతుల్లో, 5x4, 1x6) కూడా రాణించడంతో ఆర్సీబీ 241 పరుగుల చేసింది..

# ఆర్సీబీ నిలిచింది.. పంజాబ్‌కు బైబై!



ఐపీఎల్2024 సీజన్లో పంజాబ్ కింగ్స్ కథ ముగిసింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 60 పరుగుల తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్లో ఎలిమినేట్ అయిన రెండో జట్టుగా ముంబై ఇండియన్స్తో జతకట్టింది. మరో వైపు విజయం సాధించిన ఆర్సీబీ ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన ఈ డూ ఆర్ డై మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 241 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (92; 47 బంతుల్లో, 7x4, 6x6) సెంచరీ చేజార్చుకున్నాడు. రజత్ పటిదార్ (55; 23 బంతుల్లో, 3x4, 6x6), కామెరూన్ గ్రీన్ (46; 27 బంతుల్లో, 5x4, 1x6) రాణించారు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు (3/38), అరంగేట్ర ప్లేయర్ విద్వాత్ కవెరప్ప (2/36) రెండు వికెట్లతో ఆకట్టుకున్నారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 17 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. రొసో (61; 27 బంతుల్లో, 9x4, 3x6) టాప్ స్కోరర్. ఆర్సీబీ బౌలర్లలో సిరాజ్ (3/43) మూడు వికెట్లు, స్వప్నిల్ సింగ్ (2/28), ఫెర్గూసన్ (2/29), కర్ణ్ శర్మ (2/36) తలో రెండు వికెట్లు తీశారు. అయితే భారీ ఛేదనకు దిగిన పంజాబ్కు ఆదిలోనే షాక్ తగిలింది. ప్రభ్సిమ్రాన్ సింగ్ (6; 4 బంతుల్లో, 1x6)ను స్వప్నిల్ తొలి ఓవర్లోనే పెవిలియన్కు చేర్చాడు. కానీ వన్డౌన్లో బ్యాటింగ్కు వచ్చిన రొసో ఇన్నింగ్స్ స్వరూపం మార్చాడు. బెయిర్స్టో (27; 16 బంతుల్లో, 4x4, 1x6)తో కలిసి స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. 4.1 ఓవర్లలో 50 స్కోరు మార్కు అందుకున్న పంజాబ్ పవర్ప్లేలో 75 పరుగులు సాధించింది. ఆరో ఓవర్లో బెయిర్స్టో ఔటైనప్పటికీ రొసో బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 21 బంతుల్లో అర్ధశతకం బాదాడు. అయితే ప్రమాదకరంగా మారుతున్న రొసోను కర్ణ్ శర్మ ఔట్ చేశాడు. 10 ఓవర్లకు పంజాబ్ 114/3తో ఛేదనలో గట్టి పోటీనిచ్చింది. కానీ ఆ తర్వాత ఆర్సీబీ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ పంజాబ్ ఒత్తిడి పెంచారు. 125/3తో ఉన్న పంజాబ్ 56 పరుగుల వ్యవధిలోనే చివరి ఏడు వికెట్లు కోల్పోయింది. శశాంక్ సింగ్ (37; 19 బంతుల్లో, 4x4, 2x6), సామ్ కరన్ (22; 16 బంతుల్లో, 2x4) పరుగులు చేశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీకి కూడా శుభారంభం లభించలేదు.డుప్లెసిస్ (9; 7 బంతుల్లో, 2x4), విల్ జాక్స్ (12; 7 బంతుల్లో, 1x4, 1x6) నిరాశపరిచారు. కానీ ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రజత్ పటిదార్తో కలిసి కోహ్లి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆది నుంచే దూకుడుగా ఆడిన పటిదార్ 21 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అయితే 10 ఓవర్లకు బెంగళూరు 119/3తో ఉన్నప్పుడు వరుణుడి రాకతో మ్యాచ్కు అంతరాయం కలిగింది. కాసేపటికే వర్షం తగ్గుముఖం పట్టడంతో మ్యాచ్ను తిరిగి ప్రారంభించారు. రజత్ పటిదార్ ఔటైన అనంతరం కామెరూన్ గ్రీన్తో కలిసి కోహ్లి బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో 32 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఆ తర్వాత కోహ్లి మరింత చెలరేగాడు. సొగసైన బౌండరీలు, కళ్లు చెదిరే సిక్సర్లతో అలరించాడు. అయితే శతకం దిశగా సాగుతున్న కోహ్లి అర్షదీప్ బౌలింగ్లో ఔటయ్యాడు. భారీ షాట్కు యత్నించి 92 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రొసో చేతికి చిక్కాడు. ఆఖర్లో దినేశ్ కార్తీక్ (18; 7 బంతుల్లో, 1x4, 1x6) బ్యాటు ఝుళిపించాడు. ఆర్సీబీ ఆఖరి అయిదు ఓవర్లలో 77 పరుగులు చేసింది. అయితే చివరి ఓవర్ వేసిన హర్షల్ పటేల్ కేవలం మూడు పరుగులే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు.



## రీల్

# బాస్ లుక్స్‌తో అదరగొట్టేసిన చరణ్

ప్రస్తుతం గ్లోబల్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్‌తో ఓ మాసివ్ పాన్ ఇండియా సినిమా గేమ్ చేంజర్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ ఒక్క సినిమా కోసమే రామ్ చరణ్ పలు రకాల మేకోవర్‌లను సిద్ధం చేశాడు. ఫ్లాష్ బ్యాక్ లో అప్పన్న పాత్రకి అలాగే ప్రస్తుతకాలంలో ఓ యంగ్ స్టూడెంట్‌లా మరో పక్క బాధ్యత గల ఐ ఏ ఎస్ అధికారిలా మూడు డిఫరెంట్ లుక్ లని సిద్ధం చేశాడు. అయితే రామ్ చరణ్‌లో తన తండ్రి టాలీవుడ్ బాస్ మెగాస్టార్ షేడ్స్ కొన్ని కొన్ని యాంగిల్స్ లో చూసినప్పుడు ఫ్యాన్స్‌కి ఓ రేంజ్ కిక్‌ని ఇస్తాయి. అలా గతంలో కూడా కొన్ని సినిమా స్టిల్స్‌ని ఫ్యాన్స్ పోల్చుకున్నారు. అయితే తాజాగా మెగాస్టార్ చిరంజీవికి భారతదేశ రెండో అత్యున్నత పురస్కారం అయినటువంటి పద్మవిభూషణ్ అవార్డు వేడుకకి హాజరు అయ్యేందుకు తన కుటుంబంతో ఢిల్లీకి బయలు దేరి ల్యాండ్ అయ్యాడు. అయితే ఈ క్రమంలో వచ్చిన పిక్స్ వైరల్‌గా మారాయి. కొన్ని ఫోటోలు సడెన్‌గా చూస్తే చిరంజీవినే చూస్తున్నామా అన్నట్టు చరణ్ కనిపిస్తున్నాడు.

# మరోసారి వాయిదా పడిన ‘గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి’

టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ కృష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రం గతేడాది థియేటర్లలోకి రావాల్సి ఉండగా, వాయిదా పడింది. మే 17 న రిలీజ్ చేస్తున్నట్లు ఇది వరకు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి వాయిదా వేస్తూ మేకర్స్ సరికొత్త ప్రకటన చేయడం జరిగింది. ఈ చిత్రంను మే 31, 2024 న వరల్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. పోస్టర్ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. నేహ శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నిర్మిస్తున్నారు. అంజలి కీలక పాత్రలో నటిస్తుండగా, యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నారు.




# ‘తండేల్’ నుండి ఆకట్టుకుంటున్న సాయి పల్లవి వీడియో!

టాలీవుడ్ యంగ్ హీరో నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా, గీతా ఆరట్స్ బ్యానర్ పై ఈ చిత్రం ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. నేడు సాయి పల్లవి పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఒక స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. తండేల్ మూవీ చిత్రీకరణ లో సాయి పల్లవి డిఫెరెంట్ ఎమోషన్స్ తో కూడుకున్న వీడియో అది. నటిగా తన పెర్ఫార్మెన్స్ ఈ చిత్రం లో ఎలా ఉండబోతుంది అనే విషయం వీడియోను చూస్తే తెలుస్తుంది. సాయి పల్లవి ఫ్యాన్స్ కి ఇది కచ్చితంగా ఒక ట్రీట్ అని చెప్పాలి. నాగ చైతన్య.మరియు సాయి పల్లవి కాంబినేషన్ లో వచ్చిన లవ్ స్టోరీ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ గా నిలవడం తో ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20, 2024న థియేటర్ల లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.





## సరూర్‌నగర్ జన జాతర సభ అనంతరం సిటీబస్‌లో సీఎం, రాహుల్ గాంధీ సందడి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సరూర్‌నగర్ జన జాతర సభ అనంతరం తిరుగు ప్రయాణంలో దిల్ సుఖ్ నగర్ వద్ద రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలు ఆర్టీసీ బస్ ఎక్కారు. బస్‌లోని ప్రయాణికులకు కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ కరపత్రాలు రాహుల్ గాంధీ అందించారు. తెలంగాణలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్ గురించి ప్రయాణికులకు రాహుల్ గాంధీ వివరించారు.

## దివ్యాంగులను హేళన చేశారు

### టిడిపి, బిజెపిలపై ఇసికి ఎన్‌పిఆర్‌డి ఫిర్యాదు

**న్యూఢిల్లీ :** కొన్ని రాజకీయపార్టీలకు చెందిన నాయకులు ఈ ఎన్నికల ప్రచారసభల సందర్భంగా దివ్యాంగుల ప్రస్తావన తీసుకువచ్చి హేళనచేసేవిధంగా అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఎన్‌పిఆర్‌డి (జాతీయ దివ్యాంగ హక్కుల వేదిక) ప్రధాన కార్యదర్శి మురళీధరన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు, రాజస్థాన్ బిజెపి నాయకుడు సి.పి.జోషిలు ఎన్నికల ప్రచారం సందర్భంగా దివ్యాంగుల ప్రస్తావన తీసుకువచ్చి హేళన చేశారని గురువారం ఫిర్యాదు చేశారు. ఇందుకు సాక్ష్యాలుగా అనేక ఉదాహరణలు ఉన్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెంటనే ఈ ఉల్లంఘనలపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు ఈనెల 8న ఎన్నికల సంఘానికి ఒక లేఖ రాశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, ఎన్నికల ప్రకవర్తనా నియమావళి, ఇతర సంబంధిత చట్టాల కింద ఉన్న చెల్లుబాటైన నిబంధనల ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని మురళీధరన్ ఆ లేఖలో కోరారు. చంద్రబాబునాయుడు తన ప్రత్యర్థుల మానసిక ఆరోగ్యాన్ని ప్రశ్నించి విమర్శించడంకోసం దివ్యాంగుల ప్రస్తావన చేసి హేళన చేశారని పేర్కొన్నారు.

## ధనిక కుటుంబాలకు పేదల ధన ప్రవాహం ఆపేస్తాం: కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** సామాన్య, పేదల ప్రజల సొమ్మును దేశంలో ధనిక కుటుంబాలకు ప్రవాహంలాగా వెళ్ళిపోయేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం సహాయం చేస్తోందనీ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఈ ధన ప్రవాహాన్ని ఆపేస్తామనీ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా గురువారంనాడు ఒక పోస్టింగ్ పెట్టింది. అదానీ, అంబానీలపై విమర్శలు చేయడం రాహుల్‌గాంధీ ఆపేశారని, అంటే వారి దగ్గర నుండి కాంగ్రెస్‌పార్టీకి ముడుపులు ముట్టాయా? అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశ్నించినంలో మరునాడే కాంగ్రెస్‌పార్టీ పైవిధంగా స్పందించింది. ‘‘జూన్ 4వ తేదీన కాంగ్రెస్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడుతుంది, అప్పుడు ఆర్థిక ప్రగతిని మేం వేగవంతం చేసస్తాం, సాధారణ, పేద భారత కుటుంబాలే అతిపెద్ద లబ్దిదారులుగా మారిపోతారు, మేం పేదల ధనాన్ని దేశంలో ధనిక కుటుంబాలకు ప్రవహించకుండా ఆపేస్తాం, బడా పెట్టుబడిదారీ ప్రభుత్వ మిత్రులకు ఆ ధనం వెళ్ళకుండా ఆపేస్తాం’’ అని కాంగ్రెస్‌పారీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు.

# ‘ఇండియా’ కూటమి అధికారం పేదల కోసమే

### ప్రధానమంత్రి హోదా మరచిన మోదీ
### రాయబరేలీ సభలో ప్రియాంకా గాంధీ విమర్శ



**రాయ్‌బరేలీ :** నరేంద్రమోదీ తాను ప్రధానమంత్రిని అనే విషయం మరచిపోయారనీ, ఆ పదవికి ఉన్న గౌరవ మర్యాదలు విస్మరించి విమర్శలు చేస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికపై బిజెపి తప్పుడు ప్రచారం చేస్తున్నదనీ ప్రియాంకాగాంధీ విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీ నియోజకవర్గంలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, బిజెపి ఎప్పుడూ మతం గురించి మాట్లాడటం తప్ప దేశాభివృద్ధి గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. ‘ఇండియా’ కూటమి అధికారంలోకి వస్తే పేదలకోసం పనిచేయడం తప్ప, కోటీశ్వరులకోసం పనిచేయబోమని అన్నారు. రైతు రుణాల రద్దుకు ఒక శాశ్వత కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సదుపాయం వల్ల రైతులకు ఎప్పుడు అసరం వచ్చినాగానీ ఈ కమిషన్ దగ్గరకు వెళ్ళి సమస్య చెప్పి రుణమాఫీ పొందవచ్చునన్నారు. జిఎస్‌టి నుండి అన్ని వ్యవసాయ వస్తువులను విముక్తి చేస్తామని, దేశవ్యాప్తంగా కార్మికులకు రోజు కూలీ రూ.400 చేస్తామని, ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని ప్రియాంకాగాంధీ ఓటర్లకు భరోసా ఇచ్చారు. సోదరుడు రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు చేసిన ‘‘న్యాయ సంకల్ప సభ’’లో ఆమె ప్రసంగించారు. ప్రజలకు సంబంధించిన నిజమైన సమస్యల నుండి వారి దృష్టిని ప్రధానమంత్రి మళ్ళిస్తున్నారని విమర్శించారు. ‘‘టీవీల్లో ఎప్పుడు చర్చలు జరిగినాగానీ ఈ ఎన్నికల సమయంలో బిజెపి కేవలం మతం గురించే మాట్లాడుతోంది, అసంబద్ధమైన విషయాలను తెరమీదకు తెస్తోంది, ఏదో ఒకరోజున కాంగ్రెస్‌పార్టీ మీ ఇంట్లో ఉన్న గేదెలను దొంగిలించి తీసుకుపోతుందని, మీ ఇంట్లోకి ఎక్స్‌రే యంత్రాలతో ప్రవేశించి మీ బంగారాన్ని దోచుకుపోతుందనీ పనికిరాని విషయాలు మాట్లాడుతోంది’’ అని ప్రియాంకాగాంధీ అన్నారు. ‘‘ప్రధానమంత్రి ఇలా మాట్లాడుతున్నారు, ఆయన అంత పెద్ద ప్రధామంత్రి పదవిలో ఉన్నారు, కానీ ఆయన మర్యాదస్తుడిలా కనిపించడంలేదు, ఆయన బుర్రలో ఏది అనుకుంటే అదే మాట్లాడేస్తున్నారు, ఈ విధంగా మాట్లాడి అసలైన మీ సమస్యల నుండి, ప్రజల సమస్యల నుండి మీ ఆలోచనలను దారి మళ్లిస్తున్నారు, ఎందుకంటే గడచిన పది సంవత్సరాల్లో ఆయన ప్రభుత్వం ప్రజలకోసం ఏమీ చేయలేదు, ఆయన దగ్గర ప్రజలకు చెప్పడానికి సమాధానాలు లేవు’’ అని ప్రియాంకాగాంధీ విమర్శించారు. మోదీ ప్రభుత్వం దేశంలో ప్రజలకోసం ఉద్యోగాలు సృష్టించలేదు, కనీసం ధరలు తగ్గించలేదు, ప్రతి ఏడాదీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధానమంత్రి అనేక వాగ్దానాలు చేశారు, వాటిల్లో ఏ ఒక్కటీ ఆయన నెరవేర్చలేదు, విదేశాల నుండి నల్లధనాన్ని దేశానికి తెస్తారన్నారు, ప్రతి మనిషికీ రూ.15 లక్షల చొప్పున పంచిపెడతానన్నారు, ఆ డబ్బు వాళ బ్యాంకు అకౌంట్లో వేస్తానన్నారు, అవన్నీ ఒట్టి అబద్ధాలే అని ప్రియాంకాగాంధీ విమర్శించారు. ఈ రోజున దేశంలో దేదల జీవన పోరాటాన్ని అర్థం చేసుకుని అమలు చేసే ఒక్క విధానం అంటూ కూడా ఏదీ లేదని విమర్శించారు.

# మరో 4 రోజుల పాటు వర్షాలే ...

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా మరో 4రోజులు పాటు వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గత 15 రోజులుగా ఎండలతో అట్టుడికిపోయిన రాష్ట్రం మూడు రోజులుగా వరసగా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం కాస్త చల్లబడింది. దీంతో ఇంత కాలం ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు ఊరట లభించినట్లైంది. ఇదేక్రమంలో మరో నాలుగు రోజుల సైతం వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ అధికారులు రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పారు. ఈనెల 13వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. అయితే కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. గురువారం సైతం పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురగాలులతో కూడిన వర్షం కురిసింది. ఆదిలాబాద్ , కొమురంబీమ్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట,రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్– మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసింది.

**నేడు వర్షం కురిసే అవకాశం ఉన్న జిల్లాలు :** నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి , మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులు, గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలుల వర్షం కురిసే అవకాశం ఉంది.

**శనివారం వర్షం పడనున్న జిల్లాలు :** వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, 30 నుంచి 40 కి.మివేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**ఆదివారం ఈ జిల్లాలో వర్షం:** ఆదిలాబాద్, కొమురంభీమ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు,మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి,వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురగాలులతో కూడిన వర్షం కురిసే అకాశం ఉంది.

**సోమవారం వర్షం పడే అవకాశ ఉన్న జిల్లా లు:** సోమవారం పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో కూడిన ఈదురగాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## గాంధీ కుటుంబ సంపద నా గెలుపు వారి గెలుపే

### అమేథీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ

**అమేథి :** అమేథీ నియోజకవర్గం గాంధీ కుటుంబ సంపద అని, అక్కడ తన గెలుపు వారి గెలుపు అవుతుందని అమేథి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిషోరీ లాల్ శర్మ అన్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ తన ఓటమిని అంగీకరించిందని బిజెపి చేసిన వ్యాఖలు, ఆ పార్టీ దురహంకారానికి నిదర్శమని పేర్కొన్నారు. గతంలో 1990లలో కాంగ్రెస్ నేత సతీశ్ శర్మ ఈ స్థానం నుండి విజయం సాధించి, తరువాత సోనియాగాంధీ పోటీ చేసేందుకు బాటలు వేసినట్లుగా, తాను కూడా భవిష్యత్తులో గాంధీ కుటుంబ సభ్యుల కోసం ఆ పని చేసేందుకు సిద్ధమని ‘పిటిఐ’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అమేథి నియోజకవర్గం నుండి వరుసుగా 1991,1996 సంవత్సరాలలో గెలుపొందిన సతీశ్ శర్మ, 1998లో అక్కడ ఓడిపోయి, 1999లో రాయ్‌బరేలీ నుండి పోటీ చేశారు. తరువాత సోనియగాంధీ అమేథి నుండి పోటీ చేసి విజయం సాధించారు. గాంధీ కుటుంబసభ్యుల కంచుకోటలైన అమేథి, రాయ్‌బరేలీ నియోజకవర్గాలకు ఇద్దరు ఎంపిల ప్రతినిధిగా గతంలో కిశోరీ లాల్ శర్మ వ్యవహరించేవారు. అమేథిలో గాంధీ కుటుంబసభ్యులు కాకుండా తనను పోటీకి నిలపడడం ద్వారా ఓటమిని అంగీకరించారని బిజెపి చేసిన విమర్శపై స్పందిస్తూ , అది వారి అహంకారానికి నిదర్శనమని, వారికి మే 20న ప్రజలు జవాబు చెబుతారని, ఫలితం జూన్ 4న కనపడుతుందని కిశోరీ లాల్ శర్మ అన్నారు.

## అభ్యర్థులను కరుణించిన వరుణుడు చల్లబడిన వాతావరణం

### చివరి రెండు రోజుల ఉధృత ప్రచారానికి ప్లాన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజకీయ పార్టీలు నేతలు, అభ్యర్థులను ప్రకృతి కరుణించింది. అయ్యో పాపం అభ్యర్థులు ఎండల్లో కష్టపడుతున్నారని ఆకాల వర్షాల రూపంలో ఆదుకుంటున్నది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అలుపెరగకుండా మండుటెండల్లో ప్రచారం నిర్వహిస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులతో పాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు, స్టార్ క్యాంపెయినర్స్‌కు ఎండల నుంచి వాన దేవుడు కాస్త ఊరట కల్పించారు. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు పలు జిల్లాల్లో 47 డిగ్రీలకు చేరడంతో ఆ ఎండ దెబ్బకు ఇప్పటికే అభ్యర్థులు, నాయకులు కంగు తిన్నారు. మరో 4 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారుల ప్రకటనతో రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇంత కాలం ఎండలతో వేడెక్కిన రాష్ట్రం గత మూడు రోజులుగా కురుస్తున్న వరస వర్షాలతో కాస్తా చల్లబడగా, ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకోవడంతో రాజకీయ వేడి రాజుకొంటోంది. అన్ని పార్టీల నేతలు ఇప్పటికే రాష్ట్రంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తుండడం, పరస్పర విమర్శలు ఎక్కుపెట్టుకుంటుండడంతో గడిచిన రెండు రోజులుగా రాజకీయంగా ఒక్కసారిగా మరింత వేడెక్కింది. ఇదే క్రమంలో ఈ నెల 11వ తేదీ (శనివారం) సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ప్రచారానికి ముగింపు పడనుండడం, వర్షాల కారణంగా వాతావరణం సైతం పూర్తిగా చల్లబడడంతో అభ్యర్థుల్లో ఒక్కసారిగా ఉత్సాహం పెరిగిపోయింది. ఇంత కాలం ఎండల కారణంగా ఉదయం 7నుంచి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాతే అన్ని పార్టీలు తమ ప్రచారాన్ని కొనసాగించడంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రజలను నేరుగా కలుసుకోలేక పోయారు. అయితే చివరి రెండు రోజులు వాతావరణం పూర్తిగా అనుకూలించనుండడంతో కలిసి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు వ్యూహ రచనలో నిమగ్నమయ్యారు. తమ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. ఎండ దెబ్బకు కొంత మూగబోయిన ప్రచారం నేటి నుంచి మారుమోగనుంది. ఇంటింటి ప్రచారంతో పాటు ద్విచక్ర వాహన ర్యాలీలు, రోడ్ షోలకు అంతా సిద్ధం చేసుకున్నారు. అయితే ఇందుకు అవసరమైన మంది మర్బలాన్ని గురువారం రాత్రే సమకూర్చుకున్నారు. దీంతో రోజువారి కూలీలతో పాటు బస్తీవాసులకు మరింత డిమాండ్ పెరిగింది.